

ఎర్రగొండపాలెం స్పందనలో కలెక్టరుకు ఫిర్యాదు చేస్తున్న కాంట్రాక్టర్లు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు(ఫైల్)



# ఇసుక దొంగలను వదిలేశారా?


- 20వేల టన్నులు అమ్ముకున్న వైసీపీ నేతలు
- సచివాలయాలు, ఆర్బీకే భవనాల నిర్మాణాలకు కేటాయించిన గత ప్రభుత్వం
- పనుల ప్రారంభానికి ముందే దోపిడీ
- రూ.2కోట్లకుపైగా సొమ్ము చేసుకున్న వైనం
- మధ్యలో పనులు నిలిపేసిన కాంట్రాక్టర్లు
- రెండేళ్ల క్రితమే అధికారులకు ఫిర్యాదు
- నేటికీ పట్టించుకోని వైనం

ఎర్రగొండపాలెం మండలం అమానిగుడిపాడులో సచివాలయం, రైతు భరోసా కేంద్రం నిర్మాణానికి ప్రభుత్వం 1,500 టన్నుల ఇసుకను కేటాయించింది. ఈ మొత్తాన్ని వైసీపీ నేతలు అమ్ముకున్నారు. దీంతో పనులు నిలిచిపోయాయి. త్రిపురాంతకం, దోర్నాల, పెద్దారవీడు మండలాల్లో సైతం ఇలాగే ఇసుకను మెక్కేశారు.

పుల్లలచెరువు మండలంలోని కొమరోలు పంచాయతీకి సచివాలయం, రైతు భరోసా కేంద్రం భవనాలు మంజూరయ్యాయి. వీటి కోసం ప్రభుత్వం 546 టన్నుల ఇసుకను కేటాయించగా 300 టన్నులను వైసీపీ నేతలు పనుల ప్రారంభానికి ముందే 2020లోనే రీచ్‌ల నుంచి తీసుకొని పక్కదారి పట్టించారు. మండలంలోని 20 సచివాలయాలు, ఆర్బీకేల నిర్మాణాల్లోనూ ఇదే విధంగా జరిగింది.

వైసీపీ ఐదేళ్ల పాలనలో ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో ఆ పార్టీ నేతల దోపిడీ యథేచ్ఛగా కొనసాగింది. అందివచ్చిన ప్రతి అవకాశాన్నీ వారు ఆదాయమార్గంగా మార్చుకున్నారు. ఇష్టారాజ్యంగా దండుకున్నారు. చివరికి సచివాలయాల నిర్మాణాలకు అవసరమైన ఇసుకకు సంబంధించి ప్రభుత్వం కాంట్రాక్టర్లకు ఇచ్చిన వెసులుబాటును వినియోగించుకొని కాసులు కూడబెట్టుకున్నారు. వారి ప్రమేయం లేకుండానే పనుల ప్రారంభానికి ముందే ఇసుకను రీచ్‌ల నుంచి తీసుకొచ్చి పక్కదారి పట్టించారు. 20 వేల టన్నుల మేర అమ్ముకొని రూ.2కోట్ల వరకూ లబ్ధిపొందారు. నిబంధనల మేరకు ఆమొత్తం ఇసుకకు సంబంధించిన సొమ్మును ప్రభుత్వం బిల్లుల్లో తగ్గించుకోవడంతో కాంట్రాక్టర్లు చేతులెత్తేశారు. దీంతో అత్యధిక గ్రామాల్లో సచివాలయ కాంప్లెక్స్‌ల నిర్మాణాలు అర్ధంతరంగా నిలిచిపోయాయి. వైసీపీ నేతల ఇసుక మేతపై కొందరు కాంట్రాక్టర్లు రెండేళ్ల క్రితమే ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసినా చర్యలు కరువయ్యాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా అధికారులు వైసీపీ నాయకుల అడుగులకు మడుగులొత్తుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

పుల్లలచెరువు, ఆగస్టు 25 : ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో కోట్ల రూపాయల విలువైన ఇసుకను గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నాటి మంత్రి ఆదిమూలపు సురేష్ అనుచరులు దర్జాగా మెక్కేశారు. ఓ ప్రభుత్వ అధికారి, ఎర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం మండలాలకు చెందిన ముగ్గురు నేతలు కుమ్మక్కై ఈ బాగోతాన్ని నడిపారు. సచివాలయాల నిర్మాణానికి అవసరమైన ఇసుకకు ఇండెంట్‌ల ద్వారా అక్రమంగా అనుమతి పొంది కోట్ల రూపాయలు దోచేశారు. ఈవిషయం అధికారులకు తెలిసినప్పటికీ అప్పట్లో రాజకీయ ఒత్తిళ్లతో మిన్నకున్నారు.





పుల్లలచెరువు మండలం కొమరోలులో కాంట్రాక్టర్లకు ఇసుక ఇవ్వకుండానే తీసుకున్నట్లు వెబ్‌సైట్‌లో ఉన్న వివరాలు

## కాంట్రాక్టర్లకు ఇచ్చిన వెసులుబాటు వైసీపీ నేతలకు వరం

గత వైసీపీ ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టింది. గ్రామాల్లో సచివాలయ కాంప్లెక్స్‌ల నిర్మాణాన్ని చేపట్టింది. అప్పట్లో ఇసుక కొరత ఉండటంతో దాన్ని అధిగమించేందుకు సచివాలయం,ఆర్బీకే, ఆరోగ్యకేంద్ర భవనాల నిర్మాణాలు పొందిన కాంట్రాక్టర్లు ఇండెంట్ ద్వారా రీచ్‌ల నుంచి ఎటువంటి సొమ్ము చెల్లించకుండా తెచ్చుకునే వెసులుబాటు కల్పించింది. అందుకు ప్రభుత్వమే టన్నుకు రూ.375 చొప్పున చెల్లించి కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లించే సమయంలో ఇసుక వినియోగాన్ని బట్టి ఆ మొత్తాన్ని తగ్గించి ఇవ్వాలని నిర్ణయించింది. ఇక్కడే తిరకాసు వచ్చి పడింది. కాంట్రాక్టర్లకు సంబంధం లేకుండా వైసీపీ నేతలు ఇండెంట్లు తీసుకొని ఇసుకను అమ్ముకొన్నారు.

## పంచాయతీ రాజ్ అధికారుల సంపూర్ణ సహకారం

పంచాయతీ రాజ్‌లో పనిచేసే అధికారులు కూడా వైసీపీ నేతలతో కుమ్మక్కవడంతో ఆ శాఖ నుంచి ఇండెంట్‌లు తీసుకొని వెళ్లి రీచ్‌లలో నుంచి ఇసుకను తెచ్చి అమ్ముకున్నారు. పంచాయతీరాజ్ విభాగంలో పనిచేసే ఓ అధికారి, ఎర్రగొండపాలెంనకు చెందిన మాజీ ప్రజాప్రతినిధి కుమారుడు, పుల్లలచెరువు మండల నాయకుడు, త్రిపురాంతకం మండలానికి చెందిన ఓ నాయకుడు ఈ ఇండెంట్లు పొందారు. వీటి ద్వారా ఇష్టానుసారం ఇసుక విక్రయాలు చేపట్టారు. దాదాపు రూ.80 లక్షల విలువైన 20 వేల టన్నుల ఇసుకను ఈ ఇండెంట్‌ల ద్వారా పొంది పక్కదారి పట్టించారు. ఈ మొత్తం ఇసుక మార్కెట్ విలువ రూ.2 కోట్లు ఉంటుందని అంచనా. రూపాయి కూడా ఖర్చు చేయకుండానే అప్పనంగా ఇసుకను అమ్ముకొని సొమ్ము చేసుకున్నారు. రికార్డులో సచివాలయ భవనాల కోసం ఇసుక వినియోగించినట్లు చూపారు.

## 45వేల టన్నులు కేటాయింపు.. 20వేల టన్నులు పక్కదారి


ఎర్రగొండపాలెం నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో సచివాలయ కాంప్లెక్స్‌ల కోసం ప్రభుత్వం సుమారు 45 వేల టన్నులకు పైగా ఇసుకను కేటాయించింది. పుల్లలచెరువుకు 9,578 టన్నులు, త్రిపురాంతకంకు 13,010, ఎర్రగొండపాలెంకు 14,464, పెద్దారవీడుకు 7,203, దోర్నాలకు 8,906 టన్నుల చొప్పున ఇండెంట్‌ను పంచాయతీరాజ్ అధికారులు జనరేట్ చేశారు. ఆ మేరకు 2020లోనే ఇసుక ఇండెంట్‌లను ఇవ్వగా ఎక్కువ శాతం సచివాలయాల పనులు 2021లో ప్రారంభమయ్యాయి. అప్పటికే ఇసుక ఖర్చు చేసినట్లు ప్రభుత్వ లెక్కలో చూపడంతో ఆమేరకు సచివాలయాలు నిర్మిస్తున్న కాంట్రాక్టర్లకు ప్రభుత్వం బిల్లులో కోత విధించింది. మొత్తంమీద రూ.80 లక్షలు కోత పెట్టింది. ఆమేరకు బిల్లులు తగ్గడంతో సచివాలయ భవనాలు నిర్మిస్తున్న కాంట్రాక్టర్లు కూడా కాడి కిందేశారు. మొత్తం 20వేల టన్నుల ఇసుకను వైసీపీ నేతలు మెక్కేశారు.

## పట్టించుకోని అధికారులు

ఇసుక అక్రమ తరలింపు, విక్రయాలపై 2022 నవంబరు 21న జరిగిన స్పందనలో ఐదు మండలాల్లోని 15 మందికిపైగా కాంట్రాక్టర్లు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు అప్పటి కలెక్టర్‌ను కలిసి అర్జీలు అందజేశారు. దీంతో ఆయన పీఆర్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పటి పీఆర్ ఎస్ఈ కొండయ్య మాట్లాడుతూ ఇప్పటికే ఎర్రగొండపాలెంలో జరిగిన ఇసుక అక్రమాలు విజిలెన్స్ అధికారుల దృష్టికి వెళ్లిందని తెలిపారు. కేసు పెట్టేందుకు అధికారులు సిఫార్సు చేసినా, క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదని తెలిపారు. పది రోజుల్లో అక్రమార్కులపై చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. అలా చెప్పి రెండేళ్ల గడిచినా నేటికీ కేసు నమోదు చేయకపోవడం విమర్శలకు తావిస్తోంది.

## కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన టీడీపీ ఇన్‌చార్జి

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. దీంతో తక్షణమే అక్రమార్కులపై కేసు నమోదు చేయాలని ఉన్నతాధికారులకు ఆదేశాలు అందాయి. అయితే పంచాయతీరాజ్ అధికారులు మాత్రం ఇవేమీ తమకు పట్టవన్నట్లు మిన్నకుండిపోయారు. ఇప్పటికీ అధికారులు వైసీపీ నాయకుల అడుగులకు మడుగులొత్తుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయంపై ఎర్రగొండపాలెం పీఆర్ డీఈ సుబ్బారెడ్డిని వివరణ కోరగా ఈ ఘటనపై ప్రైవేటు వ్యక్తులపై కేసులు పెట్టమని తనకు ఎలాంటి ఆదేశాలు రాలేదన్నారు. ఉన్నతాధికారులే దీనిపై ఫిర్యాదు చేస్తారన్నారు.





ఇసుక ఇవ్వకుండానే తమ బిల్లులో రూ.1.75 లక్షలు కట్ చేశారని స్పందనలో ఇచ్చిన అర్జీ(ఫైల్)

# నిబద్ధతతో ఎదిగిన డేవిడ్‌రాజు

- దళితనేతగా టీడీపీలో మంచి గుర్తింపు
- అనారోగ్యంతో కన్నుమూత
- పలువురు ప్రముఖుల సంతాపం
- నేడు మట్టిగుంటలో అంత్యక్రియలు



డేవిడ్‌రాజు (ఫైల్)

ఆంధ్రజ్యోతి, ఒంగోలు

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో దళితవర్గం నుంచి రాజకీయాల్లోకి వచ్చిన మాజీ ఎమ్మెల్యే డేవిడ్‌రాజు నిబద్ధతతో అంచెలంచెలుగా ఎదిగారు. వివిధ పదవుల్లో పనిచేసిన ఆయన ప్రజానేతగా గుర్తింపు పొందారు. ఆయన మృతి రాజకీయవర్గాలతోపాటు వివిధ రంగాల వారిని కలిచివేసింది. కొద్ది సంవత్సరాల నుంచి దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్న డేవిడ్‌రాజు హైదరాబాద్‌లోని ఒక వైద్యశాలలో చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందారు. ఉమ్మడి జిల్లాలో దళితవర్గం నుంచి వచ్చి మండలం నుంచి జిల్లాస్థాయి వరకూ పలు ముఖ్య పదవులు పోషించిన నేతగా డేవిడ్‌రాజు గుర్తింపు పొందారు. నాగులుప్పలపాడు మండలం మట్టిగుంటకు చెందిన ఆయన యూనివర్సిటీలో విద్యాభ్యాసం పూర్తయిన వెంటనే అప్పుడే ఏర్పడిన తెలుగుదేశం పార్టీలో చేరారు. టీడీపీలో ఉన్నంతకాలం పార్టీ పట్ల నిబద్ధత, ముఖ్య నాయకులతో సమన్వయంగా నడుస్తూ కార్యకర్తలతో బలమైన సంబంధాలు ఏర్పరచుకున్నారు. ఉన్నత విద్యనభ్యసించడం కూడా ఆయనకు కలిసొచ్చింది. మండల వ్యవస్థ ఏర్పడిన తొలి దశలోనే ఆయన టీడీపీ నుంచి నాగులుప్పలపాడు మండల అధ్యక్షుడు అయ్యారు. 1994లో ఎమ్మెల్యే టికెట్ ఆశించి అది దక్కక నిరాశపడిన డేవిడ్‌రాజు పార్టీని వీడకపోవడం కలిసొచ్చింది. ఆతర్వాత నాగులుప్పలపాడు మండలం నుంచి జడ్పీటీసీ సభ్యుడిగా గెలుపొంది జడ్పీచైర్మన్ అయ్యారు. జిల్లా పరిషత్ దళితులకు రిజర్వు కావడంతో టీడీపీ మరో ఆలోచన చేయకుండా డేవిడ్‌రాజుకు అవకాశం ఇచ్చింది. అప్పట్లో పార్టీ బాధ్యతలు మోస్తున్న డాక్టర్ దగ్గుబాటి నిర్ణయం ఆయనకు కలిసొచ్చింది. ఆతర్వాత సంతనూతలపాడు ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1984 నుంచి 2012 వరకూ టీడీపీలో ఉండి వివిధ పదవులతోపాటు పార్టీ జిల్లా అధ్యక్షుడిగా పనిచేసి నాయకుల మన్ననలు పొందారు. ఆ పార్టీ కార్యకర్తలకు బాగా చేరువయ్యారు. 2014 ఎన్నికలకు ముందు వైసీపీలో చేరి ఎర్రగొండపాలెం ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత ఆపార్టీలో ఇమడలేకపోయారు. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే టీడీపీలో చేరినా పూర్వకాలపు శ్రేణుల మద్దతు పొందలేకపోయారు. ఆతర్వాత ఆయన పెద్దగా పదవులను ఆశించకపోయినా తన కుమారుడిని వారసుడిగా నిలబెట్టేందుకు విశ్వప్రయత్నం చేశారు. టీడీపీలో అవకాశం రాకపోవడంతో కాంగ్రెస్‌లో చేరి కుమారుడిని గత ఎన్నికల్లో పోటీ చేయించి ప్రస్తుతం అదేపార్టీలో కొనసాగుతున్నారు. చివరిరోజుల్లో రాజకీయ మార్పులు ఎలా ఉన్నా జిల్లాలో దళితవర్గం నుంచి రాజకీయాల్లోకి వచ్చి మండలం నుంచి జిల్లాస్థాయికి ఎదిగి ఆయా స్థాయిల్లో పదవులు నిర్వహించిన ప్రజానేతగా డేవిడ్‌రాజుకు ప్రత్యేక గుర్తింపు లభించింది. ప్రజా సంబంధాలు అధికం కావడంతో ఆయన మృతికి రాజకీయాలకతీతంగా పలువురు నాయకులు, ఆయా ప్రాంతాల్లోని కిందిస్థాయి ప్రజలు నివాళులర్పించారు. డేవిడ్‌రాజు భౌతికకాయాన్ని సోమవారం ఉదయం ఒంగోలులోని క్లోపేటలోని ఆయన నివాసానికి తీసుకురానున్నారు. అక్కడ వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అభిమానులు సందర్శనార్థం ఉంచుతారు. మధ్యాహ్నం 2 తర్వాత నాగులుప్పలపాడు మండలం మట్టిగుంట తీసుకెళ్లి అంత్యక్రియలు నిర్వహిస్తామని కుటుంబ సభ్యులు తెలిపారు.



డేవిడ్‌రాజు భౌతికకాయం





స్వయంసహాయక సంఘాల సభ్యులకు చెక్కును అందజేస్తున్న కలెక్టర్

# మహిళల ఆర్థికాభివృద్ధికి సహకారం

- ప్రతి ఒక్కరినీ లక్షాధికారిగా చేయడమే లక్ష్యం
- కలెక్టర్ తమీమ్ అన్సారియా

ఒంగోలు (కలెక్టరేట్), ఆగస్టు 25 : స్వయం సహాయక సంఘాల్లోని మహిళలను లక్షాధికారులను చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని కలెక్టర్ తమీమ్ అన్సారియా తెలిపారు. అందుకోసం లఖ్‌పతీ దీదీ పథకం ద్వారా వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తుందని చెప్పారు. మహారాష్ట్రలోని జల్‌గావ్‌లో ఆదివారం లఖ్‌పతీ దీదీ పథకాన్ని ప్రధాని మోదీ ప్రారంభించారు. అనంతరం ఆయన అక్కడ మహిళలతో ముఖాముఖి నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఒంగోలులోని ప్రకాశం భవన్‌లో కలెక్టర్, స్వయం సహాయక సంఘాల మహిళలతో కలిసి వీక్షించారు. అనంతరం లబ్ధిదారులతో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో అన్సారియా మాట్లాడారు. జిల్లాలో 45,421 స్వయం సహాయక సంఘాల్లో 4,57,453 మంది సభ్యులు ఉన్నారని తెలిపారు. వీరిలో 7,109 మందిని వంద రోజుల్లోనే లక్షాధికారులుగా మార్చేలా యూనిట్ల స్థాపనకు కేంద్రం ఆర్థిక సహాయం చేస్తున్నదని చెప్పారు. వచ్చే ఏడాది మార్చి చివరినాటికి లక్షాధికారులుగా మారే అవకాశం ఉన్న మరో 1,19,058 మందికి కూడా రుణాలు ఇస్తామని తెలిపారు. ఈ సందర్భంగా తొలివిడత లబ్ధిదారులుగా ఎంపిక చేసిన వారికి రూ.88.80 కోట్ల మేర రుణాలకు సంబంధించిన చెక్కులతోపాటు ప్రశంసాపత్రాలను కలెక్టర్ అందజేశారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ వసుంధర, డీపీఎంలు డేవిడ్, సుబ్బారావు, కృపారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నపత్రం లీకైతే క్రిమినల్ చర్యలు



## రేపటి నుంచి ఎస్‌ఏ-1 పరీక్షలు ప్రారంభం

ఒంగోలు (విద్య), ఆగస్టు 25 : పాఠశాలల్లో 1నుంచి10వ తరగతి వరకూ చదువుతున్న విద్యార్థులకు మంగళవారం నుంచి సెల్ఫ్ అసెస్‌మెంట్ (ఎస్‌ఏ) మోడల్ పేపర్-1 పరీక్షలు ప్రారంభమవుతున్నాయి. ప్రశ్నపత్రాలు లీకైతే సంబంధిత అధికారులపై క్రిమినల్ చర్యలు తప్పవని ప్రభుత్వం హెచ్చరించింది. పరీక్షలు కట్టుదిట్టంగా నిర్వహించాలని ఆదేశించింది. ప్రశ్నపత్రాలను ప్రభుత్వ యాజమాన్యాల్లోని పాఠశాలలకు డీసీఈబీ ద్వారా సరఫరా చేస్తారు. ప్రైవేటు స్కూళ్లకు అక్కడి టీచర్లు తయారుచేసి పరీక్షలు నిర్వహించాల్సి ఉంటుంది. పర్యవేక్షణ, ఎమ్మార్సీల నుంచి పాఠశాలలకు ప్రశ్నపత్రాల పంపిణీకి మండల స్థాయిలో త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేశారు. అందులో ఎంఈవో-1, ఎంఈవో-2, ఒక సీనియర్ హెచ్‌ఎం ఉన్నారు. ఉదయం, మధ్యాహ్నం పరీక్ష ప్రారంభానికి గంట ముందు మాత్రమే పాఠశాలలకు ప్రశ్నపత్రాలు ఇవ్వనున్నారు.

# మార్కాపురం సబ్‌కలెక్టర్‌గా వెంకట త్రివినాగ్

## ఆయనకు ఇదే తొలిపోస్టింగ్



మార్కాపురం, ఆగస్టు 25 : మార్కాపురం సబ్ కలెక్టర్‌గా సెహదిత్ వెంకట త్రివినాగ్ నియమితులయ్యారు. ఆమేరకు ప్రభుత్వం ఆదివారం ఉత్తర్వులు ఇచ్చింది. 2022 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన ఆయనకు ఇదే తొలిపోస్టింగ్. త్రివినాగ్ హైదరాబాద్ ఐఐటీలో 2020లో బీటెక్ పూర్తి చేశారు. అనంతరం సివిల్ సర్వీసెస్‌కు ఎంపికయ్యారు. విజయనగరంలో ట్రైనీ కలెక్టర్‌గా సేవలందించారు. ఉమ్మడి జిల్లాలోని కందుకూరు సబ్‌కలెక్టర్‌గా తిరుమణి శ్రీపూజ నియమితులయ్యారు. రాష్ట్రంలో మొత్తం ఎనిమిది మంది సబ్‌కలెక్టర్ల నియామకంలో భాగంగా వీరికి పోస్టింగ్‌లు ఇచ్చారు.




## ప్రతి ఒక్కరూ భక్తిభావం కలిగి జీవించాలి



మాట్లాడుతున్న వీహెచ్‌పీ నేత భైరవానంద స్వామి

టంగుటూరు, ఆగస్టు 25 : ప్రతి ఒక్కరూ భక్తిభావం కలిగి జీవించాలని పలువురు విశ్వహిందూపరిషత్ ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. టంగుటూరులోని ఆర్యవైశ్య పెద్దబజారులోని వాసవీమాత దేవాలయ స్థలంలో ఆదివారం విశ్వహిందూపరిషత్ ఉత్సవాల వేడుక నిర్వహించారు. టంగుటూరు, జరుగుమల్లి మండలాల ఖండ సమావేశంలో భైరవానంద స్వామి, కొత్తూరు రవి, జలదంకి సురేష్, ఈమని బలరామ్, బాలకోటయ్య, పెరుమాళ్, బోయపాటి రవి, దశరథరామిరెడ్డి, బెల్లం ప్రసాద్‌లు పాల్గొన్నారు.

## డీఎస్పీకి టీడీపీ నేతల అభినందనలు



డీఎస్పీ శ్రీనివాసరావుకు అభినందనలు తెలుపుతున్న టీడీపీ నేతలు

టంగుటూరు, ఆగస్టు 25 : కొత్తగా ఒంగోలు డీఎస్పీగా నియమితులైన రాయపాటి శ్రీనివాసరావును ఒంగోలులోని ఆయన కార్యాలయంలో టంగుటూరుకు చెందిన టీడీపీ నాయకులు ఆదివారం కలిశారు. వీరంతా డీఎస్పీని అభినందించారు. డీఎస్పీని కలసిన వారిలో మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, మాజీ పంచాయతీ సర్పంచ్ బెల్లం జయంత్‌బాబు, టీడీపీ మండల అధ్యక్షుడు కామని విజయకుమార్, టీడీపీ సీనియర్ నాయకుడు బెజవాడ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయ నాయకుడు దామచర్ల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మాగుంట శ్రీకృష్ణాష్టమి శుభాకాంక్షలు

ఒంగోలు(కలెక్టరేట్), ఆగస్టు 25: ఒంగోలు లోక్‌సభ సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి జిల్లా ప్రజలకు శ్రీకృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీకృష్ణభగవానుని భక్తిశ్రద్ధలతో పూజించి ఉట్టి తదితర సాంప్రదాయ కార్యక్రమాల్లో ఆనందంగా పాల్గొనాలని ఆయన ఆకాంక్షించారు.

## రజకులకు రక్షణ చట్టం రూపొందించాలి



మాట్లాడుతున్న భాస్కరయ్య

ఒంగోలు(కలెక్టరేట్), ఆగస్టు 25: రజకవృత్తిదారులపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలు, అక్రమ కేసుల నివారణకు సామాజిక రక్షణ చట్టం వెంటనే రూపొందించాలని ఏపీ రజక వృత్తిదారుల సంఘం కార్యదర్శి మన్నారు భాస్కరయ్య డిమాండ్ చేశారు. ఒంగోలులోని ప్రజాసంఘాల కార్యాలయంలో ఆదివారం వృత్తిదారులు, అపార్ట్‌మెంట్ వాచ్‌మెన్‌ల శిక్షణ కార్యక్రమం టంగుటూరి రాము అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా భాస్కరయ్య మాట్లాడుతూ సామాజిక సేవే వృత్తిగా జీవిస్తున్న రజకులపై ప్రతినిత్యం రాష్ట్రంలో ఏదో ఒక చోట దాడులు, అత్యాచారాలు, హత్యలు, అక్రమ కేసులు, బహిష్కరణలకు గురవుతునూ ఉన్నారన్నారు. అందువల్ల రజకుల రక్షణ కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. గత ప్రభుత్వంలో 56 కార్పొరేషన్లు పెట్టినా అభివృద్ధికి నోచుకోలేదన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కింద ఉపాధి కల్పన, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటివి అమలు చేసే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాయల మాలకొండయ్య, సీహెచ్.కోటేశ్వరరావు, ఆవులమంద రమణయ్య, డాక్టర్ కృష్ణయ్య, చిట్యాల కొండయ్య, సీహెచ్.శ్రీనివాసులు, పోలయ్య, మల్లికార్జున, కసునూరు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

- ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు రవీంద్రనాథ్



మాట్లాడుతున్న రవీంద్రనాథ్

ఒంగోలు(కలెక్టరేట్), ఆగస్టు 25 : విశాఖపట్నంలో సెప్టెంబరు 1 నుంచి మూడు రోజుల పాటు జరిగే ఏఐటీయూసీ జాతీయ సమ్మేళనాల సమావేశాలను విజయవంతం చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు రావుపల్లి రవీంద్రనాథ్ పిలుపునిచ్చారు. మూడోతేదీన జరిగే ర్యాలీకి రాష్ట్రవ్యాప్తంగా కార్మికులు భారీగా తరలిరావాలని కోరారు. ఆదివారం ఒంగోలులోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతీయ సమ్మేళనాలకు దేశవ్యాప్తంగా 29రాష్ట్రాల నుంచి 450 మంది ప్రతినిధులు పాల్గొంటారన్నారు. కాగా జాతీయసమ్మేళానికి ప్రకాశం జిల్లా సమితి రూ.60వేల విరాళాన్ని జిల్లా కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, పీవీఆర్.చౌదరి, సీహెచ్.వెంకటేశ్వర్లు అందజేశారు. ఒంగోలు ముఠావర్కర్స్ యూనియన్ రూ. 20వేలు, బేవరేజెస్ హమాలీ యూనియన్ రూ.10వేలను ఆయా రాష్ట్ర సంఘాలకు అందజేశారని కొత్తకోట వెంకటేశ్వర్లు తెలిపారు.

## వైద్యశాలలో ఆర్వోప్లాంటు ఏర్పాటు



వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించిన దాతలు, అతిథులు

ఒంగోలు(కల్చరల్), ఆగస్టు 25: ఒంగోలులోని మాతాశిశు వైద్యశాలలో సురక్షితమైన తాగునీరును అందించేందుకే ఆర్వో ప్లాంటును ఏర్పాటు చేసినట్లు ప్రవాసభారతీయుడు గుత్తా వెంకటకృష్ణ తెలిపారు. సూర్యశ్రీ దివ్యాంగుల చారిటబుల్‌ట్రస్టు ఆధ్వర్యంలో వెంకటకృష్ణ ఆర్థికసహకారంతో వారి తల్లిదండ్రులు గుత్తా మోతిలాల్ నెహ్రూ, అండాళమ్మ వైద్యశాలలో వాటర్‌ప్లాం టు నిర్మించారు. దీనిని గుత్తా వెంకటకృష్ణ, ట్రస్టు వ్యవస్థాపకులు మండవ మురళీకృష్ణ ఆదివారం ప్రారంభించారు. ట్రస్టుగౌరవ సభ్యుడు మండవ సుబ్బారావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో తమ్మిశెట్టి రమాదేవి, మాతాశిశు వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సంధ్య, సర్దార్‌బాషా, వైద్యాధికారులు రమేష్, ప్రియాంక, జ్యోత్స్న, దివ్య సుజాత, శ్రీదేవి, జనసేవ శ్రీనివాసరావు, కొమ్మి రమణయ్య గొల్లపూడి శ్రీహరి, బొమ్మరిల్లు రాజ్యలక్ష్మి, దుగ్గుదేని వెంకట్రావు, కాట్రగడ్డ రఘుపతిరావు, బొడ్డపాటి వెంకట్, మేడికొండ సుబ్బారావు, నేరెళ్ళ శ్రీ నివాసరావు, రాయపాటి రవి, చిక్కాల కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

## జూనియర్ బాల్‌బ్యాడ్మింటన్ జట్ల ఎంపిక



ఎంపికైన క్రీడాకారులతో నిర్వాహకులు

సంతనూతలపాడు, జూన్ 25: మైనంపాడు జడ్పీహైస్కూల్లో జిల్లా సబ్ జూనియర్ బాల్‌బ్యాడ్మింటన్ బాల, బాలికల జట్ల ఎంపికలు ఆదివారం జరిగాయి. ఎంపికైన జట్లు తూర్పుగోదావరి జిల్లా అన్నవరంలో సెప్టెంబరు 13, 14, 15వ తేదీల్లో జరగబోయే అంతర్‌జిల్లా బాల్ బ్యాడ్మింటన్ షిప్ పోటీల్లో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. జిల్లా బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి ఎస్.సురేష్, నిర్వహణ కార్యదర్శి ఆళ్ల వెంకటేశ్వర్లు, సీనియర్ క్రీడాకారులు శ్రీకాంత్, మురళీ, బసవయ్య పరవేక్షించారు. కాగా బాలుర జట్టులో పి.శివశంకర్, డి.యశ్వంత్, డి.మహేష్‌బాబు, ఎస్.గౌతమ్, వై.వెంకటనివాస్, వై.రామాంజనేయులు, పి.శ్రీనివాస్, ఎస్.రఘువర్ధన్, పి.ధనరాజ్, పి.ప్రేమ్‌కుమార్‌లను ఎంపిక చేయకగా, బాలికల జట్టులో బి.అంజలి, ఎం.జ్యోతి, ఎం.లిఖిత, యు.హర్షిత, ఎం.శివమణి, ఎం.దేవి, ఎం.స్నేహ, సీహెచ్.అమృత, ఎస్‌కే.ఖాదర్ హసీన్, గతికలను ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

# పృథులగిరి రోడ్డు నిర్మాణం వేగవంతం

**మంత్రి స్వామి చొరవతో తుదిదశకు చేరుకున్న పనులు**



కొనసాగుతున్న తారురోడ్డు నిర్మాణం

మర్రిపూడి, ఆగస్టు 25 : మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పృథులగిరి లక్ష్మీనరసింహస్వామి కొండకు వెళ్లే ప్రధాన రహదారి తారురోడ్డు నిర్మాణ పనులు రాష్ట్ర మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి చొరవతో చురుగ్గా సాగుతున్నాయి. మర్రిపూడి బస్టాండ్ నుంచి జాప్లాపురం యానాదికాలనీ వరకు 10.9 కిలోమీటర్ల మేర తారురోడ్డు నిర్మాణ పనులకు గత ప్రభుత్వ హయాంలో ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి రూ.8.5 కోట్లు నిధులు మంజూరు చేయించారు. ఎన్నికలకు ముందు రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అయితే ఇంకా రోడ్డు నిర్మాణానికి అవసరమైన 1280 మీటర్ల స్థలం అటవీ శాఖలో ఉండడంతో అనుమతులు రావాల్సి ఉంది. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన గజిట్‌లో రైట్ ఆఫ్ పార్ట్‌వే అని స్పష్టంగా పొందుపరిచినప్పటికీ అటవీ అధికారులు అనుమతులు ఇచ్చేందుకు మీనమేషాలు లెక్కిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్థానిక శాసనసభ్యులు స్వామి రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత స్వామిని దర్శించుకునేందుకు కొండకు వచ్చారు. ఆ సమయంలో స్థానిక నాయకులు రోడ్డునిర్మాణ పనులు నిలిచిపోయిన వైనాన్ని, అటవీ అధికారుల నుంచి ఎదురవుతున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన మంత్రి డీఈ శ్రీధర్‌రెడ్డితో మాట్లాడారు. తారురోడ్డు నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా ఫారెస్ట్ అధికారితో మాట్లాడారు. రైట్‌ఆఫ్ పార్ట్‌వే ఉన్నందున వెంటనే అనుమతులు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని డీఎఫ్‌వోను ఆదేశించారు. ఈక్రమంలో మంత్రి స్వామి ఆదేశాలతో అటవీ అధికారులు ఉన్నతాధికారులకు అనుమతుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. అటవీఅనుమతులు రాగానే పృథులగిరి కొండ మెట్ల వరకు రోడ్డు పూర్తి చేస్తామని వారు పేర్కొన్నారు.

# అన్యాక్రాంత భూములను యజమానులకు అప్పగించాలి

- సీపీఐ నేత ఈశ్వరయ్య డిమాండ్
- 28న విజయవాడలో భూ బాధితుల సదస్సు



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఈశ్వరయ్య, నాయకులు

ఒంగోలు(కలెక్టరేట్), ఆగస్టు 25: గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా అన్యాక్రాంతమైన భూములను తిరిగి నిజమైన యజమానులకు స్వాధీనం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు గుజ్జుల ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. అందుకోసం ఈనెల 28వ తేదీన విజయవాడలో భూ బాధితుల సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆదివారం ఒంగోలులోని సీపీఐ కార్యాలయంలో ఆదివారం సదస్సు పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఈశ్వరయ్య మాట్లాడుతూ దాయాదులు, కుటుంబ సభ్యుల మధ్యతగాదాలను అడ్డుగా పెట్టుకొని రాష్ట్రంలో కబ్జాదారులు భూములను కాజేశారని ఆరోపించారు. రాజకీయనాయకుల భూ దాహానికి ఎంతో మంది పేదలు బలయ్యారన్నారు. 22ఏను అడ్డుగా పెట్టుకొని ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి భూములు, చుక్కలభూములు, అసైన్డ్‌భూములను అన్యాక్రాంతం చేశారని విమర్శించారు. నకిలీ స్టాంపులతో దూర ప్రాంతాల్లో ఉన్నవారి భూములను తమ పేర్లతో రాయించుకున్నారన్నారు. గత ప్రభుత్వ పాలనలో అనేక సార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకున్న పరిస్థితి లేకుండా పోయిందని ఆరోపించారు. భూ బాధితులు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక మనోవేదన పడుతున్నారని, ఈనెల 28న విజయవాడలో జరిగే సదస్సుకు హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు. అధిక ధరలకు వ్యతిరేకంగా సీపీఐ ఆధ్వర్యంలో వచ్చేనెల 1నుంచి7వతేదీ వరకు నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఈశ్వరయ్య తెలిపారు. జిల్లాలోని ఒంగోలు, కనిగిరి, మార్కాపురం, గిద్దలూరు ప్రాంతాల్లో భూములు అన్యాక్రాంతమయ్యాయని, కానీ ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎంఎల్.నారాయణ, ఆర్.వెంకట్రావు, పీవీఆర్.చౌదరి, డి.శ్రీనివాస్, నాసరయ్య, కె.వీరారెడ్డి, మౌలాలి, వై.రవీంద్రబాబు, రామకృష్ణ, ఎం.విజయ, వి.హనుమారెడ్డి, ఎస్.మురళీ పాల్గొన్నారు.

# వ్యవసాయరంగ పరిరక్షణకు ఐక్య ఉద్యమాలు

- కార్మిక సంఘం నాయకుడు అంజయ్య



సమావేశంలో మాట్లాడుతున్న అంజయ్య

ఒంగోలు(కలెక్టరేట్), ఆగస్టు 25: పాలకుల అస్తవ్యస్త విధానాలతో వ్యవసాయరంగం సంక్షోభంలోకి కూరకుపోతోందని, దాని పరిరక్షణకు ఐక్య ఉద్యమాలు చేపట్టాల్సి అవసరం ఉందని వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు జాలా అంజయ్య పేర్కొన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం మహాసభల సన్నాహక సమావేశం ఆదివారం ఒంగోలులోని ప్రజాసంఘాల కార్యాలయంలో కంకణాల ఆంజనేయులు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ దేశంలో నేటికి 65శాతం పైగా ప్రజలు వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. ఈ రంగానికి పాలకులు బడ్జెట్‌లో తగిన ప్రాధాన్యత ఇవ్వనందనే సంక్షోభంలోకి కూరకపోతుందని ఆరోపించారు. ఈనేపథ్యంలో ఒంగోలులో ఈనెల 29న జరిగే వ్యవసాయ కార్మిక సంఘం మహాసభను జాతీయ అధ్యక్షుడు, మాజీ ఎంపీ విజయరాఘవన్ ప్రారంభిస్తారన్నారు. కార్యక్రమలో పలు సంఘాల నాయకులు సయ్యద్ హనీఫ్, జీవీ.కొండారెడ్డి, జి.శ్రీనివాసులు, బి.రఘురాం, రమేష్, తిరుపతిరావు, జయప్రకాష్, జి.ఉమామహేశ్వరి, ఎస్‌డీ.హుస్సేన్, వినోద్, మహేష్, వీరాస్వామి, బి.పేతురు, ఎస్‌కే.అమీర్, డాక్టర్ వి.మాలకొండయ్య, నెరుసుల వెంకటేశ్వర్లు, కంకణాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# సోషలిస్టు సమాజం కోసం మహిళలు పోరాడాలి

- ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమాదేవి



సమావేశంలో మాట్లాడుతున్న రమాదేవి

ఒంగోలు(కలెక్టరేట్), ఆగస్టు 25: సోషలిస్టు సమాజంలోనే మహిళలకు భద్రత, సంపూర్ణ హక్కులు, సమానత్వం ఉంటాయని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.రమాదేవి పేర్కొన్నారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) జిల్లా స్థాయిశిక్షణ తరగతులు ఆదివారం ఒంగోలులోని ప్రజాసంఘాల కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు ఎస్‌డీ.షమ్మి అధ్యక్షతన కొనసాగాయి. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ మహిళలకు, పిల్లలకు భద్రతలేని సమాజాన్ని నేటి పాలకులు నడిపిస్తున్నారని ఆరోపించారు. సొంత లాభాల కోసం విచ్చలవిడిగా డ్రగ్స్, లిక్కర్‌ను అమ్మి సొమ్ము చేసుకుంటున్నారని, లైంగిక వ్యాపారాన్ని ప్రోత్సహిస్తూ మహిళలకు భద్రత లేని సమాజాన్ని సృష్టించారని విమర్శించారు. అత్యాచారాలు, హత్యలు, దౌర్జనాలు, అకృత్యాల నుంచి కాపాడుకునేందుకు సమాజాన్ని మార్చుకోవడమే మహిళల ముందున్న కర్తవ్యమని పేర్కొన్నారు. యూటీఎఫ్ జిల్లా సహాధ్యక్షురాలు జి.ఉమామహేశ్వరి మాట్లాడుతూ ప్రపంచీకరణ విధానాలతో మహిళలు, చిన్నారులు ఇంటినుంచి బయటకు రాలేని పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. విష సంస్కృతికి వ్యతిరేకంగా మహిళలు పోరాటాలు సాగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.శ్రీనివాసులు, ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి, జి.ఆదిలక్ష్మి, ఎన్.మాలతి, యు.రాజ్యలక్ష్మి, ఎస్‌కే.నాగూర్‌బి, కె.ప్రసన్నలక్ష్మి, కె.రాజేశ్వరి, బి.పెద్ద గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.

# హౌసింగ్ బోర్డు కాలనీలో దొంగలు హల్‌చల్

**వరుసగా మూడు ఇళ్లలో చోరీలు**

**సుమారు రూ.10లక్షల సొత్తు అపహరణ**



ఆధారాలను సేకరిస్తున్న క్లూస్‌టీం, ఇళ్లలోని వస్తువులను చిందరవందరగా పడేసిన దుండగులు

ఒంగోలు(క్రైం), ఆగస్టు 25: ఒంగోలు నగరం హౌసింగ్‌బోర్డు కాలనీలో దొంగలు శనివారం రాత్రి హల్‌చల్ చేశారు. స్థానిక పాలిటెక్నిక్ కళాశాల సమీపంలో ఏకంగా మూడిళ్లలో చొరబడి తాళాలు పగులగొట్టి సుమారు రూ.10 లక్షలు సొత్తును దోచుకెళ్లారు. వివరాల్లోకి వెళితే.. ఓ ప్రైవేటు కంపెనీలో వాచ్‌మెన్‌గా పనిచేసే ఆత్మకూరి శ్రీను ఇంట్లో తాళం పగుల కొట్టి సుమారు రూ.6లక్షల విలువైన సొత్తును దోచుకెళ్లారు. శ్రీను కుటుంబసభ్యులతో కలిసి శనివారం సాయంత్రం తన కుమారుడు ఉంటున్న విజయవాడకు వెళ్ళారు. తిరిగి ఆదివారం సాయత్రం వచ్చే సరికి ఇంటి తలుపులు పగులకొట్టి దుండగులు చోరీకి పాల్పడినట్లు గుర్తించారు. అదే విధంగా క్విస్ కళాశాలలో పనిచేస్తున్న సోమేపల్లి హర్షవర్ధన్ ఇంట్లో దొంగలు పడ్డారు. అయితే అక్కడ రోల్డుగోల్డు ఆభరణాలు అపహరిచుకువెళ్ళారు. ఇక మహ్మద్ షరీఫ్ అనే వ్యక్తి 20 రోజుల క్రితం మృతి చెందారు. దీంతో కుటుంబసభ్యులు ఆ ఇంటికి తాళం వేసి వేరే చోట ఉంటున్నారు. అయితే దుండగులు ఆ ఇంటి తాళం పగులగొట్టి బ్రాస్‌లెట్, బంగారపు చైన్, అర కిలో వెండి చోరీ చేశారు. దీంతో తమ ఇళ్లకు వచ్చిన బాధితులు జరిగిన చోరీలు చూసి వాపోయారు. వెంటనే స్థానిక తాలుకా పోలీసులకు వారు ఫిర్యాదు చేశారు. దీంతో సీఐ అజయ్‌కుమార్ సంఘటనా స్థలాలను పరిశీలించి కేసులు నమోదు చేశారు. అలాగే చోరీ జరిగిన ఇళ్లలో కీలకమైన ఆధారాలను సేకరించే పనిలో వేలిముద్రల నిపుణులు ఉన్నారు.



గాలంతో చేపలు పడుతున్న ఔత్సాహికులు



బోటు షికారుకు వెళుతున్న పర్యాటకులు



గుర్రపు స్వారీ చేస్తూ..



సూర్యాస్తమయం వేళ..

# గుండ్లకమ్మకు సందర్శకుల తాకిడి!

మద్దిపాడు, ఆగస్టు 25: మద్దిపాడు మండలంలోని గుండ్లకమ్మ ప్రాజెక్టు వద్దకు ఆదివారం సందర్శకుల తాకిడి పెరిగింది. జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి తరలివచ్చి ప్రాజెక్టు వద్ద గల పార్కులో కాసేపు సేదతీరారు. అలాగే డ్యాం నీటిలో బోటు షికారు చేశారు. ఇక కొంతమంది గాలాలతో చేపలు పడుతూ సందడి చేశారు. గుర్రపు స్వారీ చేస్తూ సంతోషంగా గడిపారు. అలాగే సమీపంలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామి వారిని దర్శించుకున్నారు.

## అవీ..ఇవీ..

### డేవిడ్‌రాజు మృతికి ఎమ్మెల్యే దామచర్ల సంతాపం

ఒంగోలు(కార్పొరేషన్), ఆగస్టు 25: జిల్లా సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే పాలపర్తి డేవిడ్‌రాజు మృతికి ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ఆదివారం ఒక ప్రకటనలో సంతాపం తెలియజేశారు. ప్రగతిపూర్వక రాజకీయాలతో, ఎంతో సౌమ్యుడుగా పేరొందిన డేవిడ్‌రాజు మృతి రాజకీయాలకు తీరని లోటన్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు తన సానుభూతిని ప్రకటించారు.

### ప్రహరీ నిర్మాణం కోసం అధికారులకు విన్నవించాం

- ఎస్ఎన్‌పాడు హైస్కూలు హెచ్ఎం

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

సంతనూతలపాడు, ఆగస్టు 25: సంతనూతలపాడులోని జడ్పీహైస్కూల్ ప్రహరీ విషయమై అధికారులకు తెలియజేశామని హెచ్ఎం ఉమామహేశ్వరి తెలిపారు. ఆదివారం ఆంధ్రజ్యోతిలో వచ్చిన 'ఆకతాయిలకు అడ్డాగా ఎస్ఎన్‌పాడు హైస్కూలు' కథనానినిక ఆమె స్పందించారు. తాము హైస్కూల్లో ఉన్నతంసేపు ఎటువంటి ఇబ్బంది లేకుండా పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. రాత్రిసమయంలో వాచ్‌మెన్ కాపలా ఉంటున్నార తెలిపారు. పోలీసులకు కూడా గస్తీ నిర్వహించాలని గతంలోనే కోరినట్లు పేర్కొన్నారు. హైస్కూలు ప్రహరీ, గేటు నిర్మాణం పూర్తయితే ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరిగే అవకాశం ఉండదని, ఈ విషయం స్థానిక ప్రజాప్రతినిధులకు సైతం వివరించామన్నారు.

### నేడు సంతనూతలపాడులో కృష్ణాష్టమి వేడుకలు

సంతనూతలపాడు, ఆగస్టు 25 : సంతనూతలపాడులోని అంకాళమ్మ గుడివద్ద సోమవారం సాయంత్రం 6 గంటలకు శ్రీకృష్ణాష్టమి పండుగలో భాగంగా రుక్మిణీ, సత్యభామ సమేత కృష్ణుడికి కల్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు యాదవసంఘం కమిటీ నాయకులు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. వేదపండితుల ఆధ్వర్యంలో స్వామివార్లకు ప్రత్యేక పూజ, అనంతరం ఉట్టికొట్టే కార్యక్రమం, అనంతరం అన్నదానం జరుగుతుందన్నారు. భక్తులు అధికసంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరు కావాలని వారు కోరారు.

### మోటార్‌సైక్లిస్టుకు గాయాలు

మద్దిపాడు, ఆగస్టు 25: మోటార్‌సైకిల్ అదుపుతప్పి ఒకరికి గాయాలైన సంఘటన ఆదివారం దొడ్డవరప్పాడు వద్ద జరిగింది. ఆర్.రామాక్రిష్ణారెడ్డి మోటార్‌సైకిల్‌పై ఒంగోలు నుంచి మేదరమెట్ల వైపు వెళ్తూ ముందున్న వాహనాన్ని అధిగమించబోయి అదుపుతప్పి కిందపడ్డారు. దీంతో ఆయనకు తీవ్రగాయాలుకు కావడంతో చికిత్స నిమిత్తం ఒంగోలులోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.

### మందకృష్ణకు అభినందనలు



మందకృష్ణకు బొకే అందజేస్తున్న శ్రీనివాసులు

ఒంగోలు(కలెక్టరేట్), ఆగస్టు 25 : ఎస్సీ వర్గీకరణ కోసం 30 ఏళ్ల పాటు సుదీర్ఘ ఉద్యమం చేసిన ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగను యాదవ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు మిరియం శ్రీనివాసులు అభినందించారు. ఆదివారం హైదరాబాద్‌లో మందకృష్ణమాదిగను కలిసి బొకే అందజేసి సత్కరించారు. ఎస్సీ వర్గీకరణకోసం చేసిన ఉద్యమం ద్వారా అనుకున్న లక్ష్యాన్ని సాధించారని కొనియాడారు. రానున్న రోజుల్లో ఇదే స్ఫూర్తితో సమస్యల పరిష్కారం పనిచేయాలని కోరారు.

### ఏకేయూ డీన్‌గా సోమశేఖర్

ఒంగోలు(విద్య), ఆగస్టు 25: ఆంధ్రకేసరి యూనివర్శిటీ కాలేజీ డెవలప్‌మెంట్ కౌన్సిల్(సీడీసీ)గా యూనివర్శిటీ డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్‌గా పనిచేస్తున్న డాక్టర్ జి.సోమశేఖర్‌ను నియమిస్తూ వైస్‌చాన్స్‌లర్ డీవీఆర్.మూర్తి ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు డీన్‌గా వ్యవహరించిన డాక్టర్ డి.వెంకటేశ్వరరెడ్డిని వెంటనే బాధ్యతలు అప్పగించాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

### స్కూలు ఫెడరేషన్ గేమ్స్ కమిటీ ఏర్పాటు

ఒంగోలు(విద్య), ఆగస్టు 25: స్కూలు ఫెడరేషన్ గేమ్స్ అండర్-19 క్రీడాపోటీల్లో పాల్గొనేందుకు జిల్లా స్థాయిలో సెలక్షన్ నిర్వహించేందుకు కమిటీని ఏర్పాటు చేసినట్లు ఆర్ఐవో ఎ.సైమన్‌విక్టర్ ఆదివారం తెలిపారు. కమిటీ అధ్యక్షులుగా ఐ.శ్రీనివాసరావు, సెక్రటరీగా ఇ.చింపారెడ్డి, అసిస్టెంట్ సెక్రటరీగా పి.శంకర్, కమిటీ ఉపాధ్యక్షులుగా ఆర్ఐవో సైమన్‌విక్టర్, గౌరవ సలదారులుగా టి.సుబ్బారావు, ఎంవీ.మురళీకృష్ణ వ్యవహరిస్తారు.

### నేటి నుంచి క్రీడా వారోత్సవాలు

ఒంగోలు(కార్పొరేషన్), ఆగస్టు 25: జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 26 నుంచి 31వ తేదీ వరకు ఒంగోలులో క్రీడాదినోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆ శాఖ అధికారులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక డాక్టర్ పి.ఆనంద్ మినీస్టేడియం, నవోదయ కాలేజీ ప్రాంగణాలలో ఫిట్ ఇండియా ప్రతిజ్ఞ, పవర్‌లిఫ్టింగ్, బాక్సింగ్, సెపక్‌తక్రా, వాలీబాల్, బాస్కెట్‌బాల్, బ్యాడ్మింటన్, చెస్, క్యారమ్స్, ఆర్చరీ, క్రీడాపోటీలు జరుగుతాయన్నారు. 29న మినీస్టేడియంలో జరిగే క్రీడా దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ తమీమ్ అన్సారీయాచేతులమీదుగా విజేతలకు బహుమతి ప్రదానోత్సవం జరుగుతుందని వారు వెల్లడించారు.

### మందుబాబులకు ఎస్సై కౌన్సెలింగ్

టంగుటూరు, ఆగస్టు 25: టంగుటూరు నుంచి వివిధ గ్రామాలకు వెళ్లే మార్గాల్లో మద్యం సేవిస్తున్న మందుబాబులకు ఎస్సై నాగమల్లేశ్వరరావు ఆదివారం కౌన్సెలింగ్ ఇచ్చారు. టోల్‌గేట్ సమీపంలోని రాగాయకుంట మార్గంలో పగలు, రాత్రులు విచ్చలవిడిగా మద్యం సేవిస్తుంటారు. మందుపార్టీలే కాదు, అసాంఘిక కార్యకలాపాలు ఇక్కడ జోరుగా కొనసాగుతుంటాయి. కొత్తగా ఎస్సై విధుల్లో చేరిన నాగమల్లేశ్వరరావు ఈ మార్గాలపై నిఘా పెట్టారు. ఆదివారం రాగాయకుంట దారిలో మద్యం సేవిస్తున్న వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు.

### మతోన్మాదం, అత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాడాలి




మాట్లాడుతున్న కుమార్

ఒంగోలు(కల్చరల్), ఆగస్టు 25: దేశంలో మతోన్మాదం, అత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాడాలని జనసాహితి అధ్యక్షుడు దివి కుమార్ పిలుపునిచ్చారు. ఒంగోలులోని మల్లయ్యలింగం భవన్‌లో ఆదివారం జనసాహితి జిల్లా మహాసభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జంతుప్రవృత్తి నుంచి మానవీయ చైతన్యం ప్రదర్శించే స్థాయికి సమాజం ఎదగాలన్నారు. దేశంలో అరాచకాలు జరిగే అంతం కావాలంటే బలమైన సాంస్కృతిక ఉద్యమం అవమరమని, అందుకోసం జనసాహితితో కలిసి నడవాలని ఆయన కోరారు. నవ్యాంధ్ర రచయిత్రుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు టి.అరుణ మాట్లాడుతూ సాంస్కృతిక పతకానికి మహిళలు ప్రథమ బాధితులుగా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం, డ్రగ్స్ లాంటివాటిపై నిషేదం కఠినంగా అమలు చేయాలన్నారు. జిల్లా అధ్యక్షుడు జీవీ.కృష్ణయ్య, బి.అరుణ, శాంతికుమార్, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

### టిప్పర్ ఢీకొని మోటార్‌సైక్లిస్టుకు తీవ్రగాయాలు



గాయపడిన కలండిరౌత్

సంతనూతలపాడు, ఆగస్టు 25: టిప్పర్ ఢీకొనడంతో మోటార్‌సైక్లిస్టుకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన సంతనూతలపాడులో జరిగింది. ఎస్సై దేవకుమార్ తెలిపిన వివరాల మేరకు.. ఒరిస్సా రాష్ట్రం కేంద్రపరా జిల్లా మార్సాగాయ్ గ్రామానికి చెందిన కలండిరౌత్(27) సంతనూతలపాడులోని పశువుల సంత సమీపంలోని క్లాత్ ఫ్యాక్టరీలో పని చేస్తున్నాడు. ఆదివారం ఆయన మోటార్‌సైకిల్‌పై ఒంగోలు వైపు వెళ్తుండగా ఎదురుగా వచ్చిన టిప్పర్ ఢీకొంది. ఈ ప్రమాదంలో కలండిరౌత్ ఎడమకాలు పూర్తిగా తెగిపోయింది, తలకు గాయాలయ్యాయి. వెంటనే క్షతగ్రాతుడిని ఒంగోలులోని కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

### జీవశాస్త్ర ఉపాధ్యాయులకు వర్క్‌షాప్

ఒంగోలు(విద్య), ఆగస్టు 25: జీవశాస్త్ర ఉపాధ్యాయుల ఫోరమ్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా స్థాయి జీవశాస్త్ర ఉపాధ్యాయుల వర్క్‌షాప్ స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన హాలులో నిర్వహించారు. పదో తరగతికి మారిన పాఠ్యపుస్తకాలపై సమీక్ష చేశారు. కార్యక్రమంలో ఎస్సీఈఆర్టీ ఆర్పీలు, డి.డేవిడ్, వీరప్పయ్య, గౌస్‌బాషా, జాకీర్ హుస్సేన్, ఫోరమ్ సభ్యులు నివేదిత, మురళీ తదితరులు పాల్గొన్నారు.

### బాలల హక్కులను కాపాడాలి

ఒంగోలు(విద్య), ఆగస్టు 25: బాలల హక్కులను కాపాడేలా చర్యలు తీసుకోవాలని బాలలహక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి పిలుపునిచ్చారు. ఒంగోలులోని సమగ్రశిక్ష జిల్లా కార్యాలయంలో ఆదివారం కేజీబీవీ, మోడల్ స్కూళ్ళ ప్రిన్సిపాల్స్, ఏఎన్ఎంలతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. బాలల హక్కుల భద్రతకు భరోసా కల్పించాలన్నారు. అందుకోసం ప్రతి ఒక్కరు బాధ్యతగా పనిచేయాలని సూచించారు. బాలికలపై ఎటువంటి లైంగిక వేధింపులు జరగకుండా చూడాలన్నారు. డీఈవో సుబద్ర అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డైట్ అధ్యాపకులు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ లేఅవుట్లపై చర్యలేవీ!

- ఉదాసీన వైఖరి అవలంబిస్తున్న అధికారులు
- కూటమి ప్రభుత్వం రాకతో కదలిక
- దర్శిలో అనుమతిలేనివి గుర్తింపు

దర్శి ఆగస్టు 25: దర్శి ప్రాంతంలో అక్రమ లేఅవుట్లు విచ్చలవిడిగా వెలిశాయి. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో వేసిన వీటిపై ఎప్పుడు చర్యలు తీసకుంటారోనని ప్రజలు ఎదురుచూస్తున్నారు. కొంతమంది అప్పటి అధికార పార్టీ అండతో నామమాత్రపు అనుమతులు కూడా లేకుండా లేఅవుట్లు వేసి విక్రయించారు. కనీసం కన్వర్షన్ కూడా తీసుకోకుండా విక్రయించి రిజిస్ట్రేషన్లు చేశారు. దర్శి పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో కూడా అక్రమ వెంచర్లు పుట్టగొడుగుల్లా వేశారు. పట్టణంలో సుమారు 30 వెంచర్లు అనుమతులు లేకుండా వేసినట్లు అధికారులు గుర్తించారు. దర్శి-పొదిలి రోడ్డులో ఒక లేఅవుట్‌ను హైపవర్ విద్యుత్ లైన్ కింద వేశారు. దర్శి పట్టణంలో ప్రభుత్వ భూములను కలుపుకొని లేఅవుట్లు వేసి ప్లాట్లు విక్రయించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎవరు ఎలా వెంచర్లు వేసుకున్నప్పటికీ పట్టించుకున్న నాథుడు లేడు. ఆపార్టీ నాయకుల అండదండలతో అక్రమార్కులు లేఅవుట్లు వేసినందున ఆసమయంలో అధికారులు కూడా సహకరించారు.

టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావటంతో అక్రమ లేఅవుట్లపై చర్యలకు ఉపక్రమిస్తున్నారు. దీంతో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెత్తుతున్నాయి. దర్శి పట్టణంతో పాటు రాజంపల్లి, లంకోజనపల్లి గ్రామాల్లో అక్రమ లేఅవుట్లు వేసి విక్రయించారు. కనీస అనుమతులు లేకపోయినప్పటికీ యథేచ్ఛగా నిర్మాణాలు కూడా చేశారు. నూతన ప్రభుత్వం ఆదేశాలతో అధికారులు అక్రమ లేఅవుట్ల వివరాలను సేకరిస్తున్నారు. దర్శి పట్టణంలో వేసిన అక్రమ వెంచర్ల జాబితాను ఇప్పటికే సిద్ధం చేశారు. గ్రామీణ ప్రాంతాల వెంచర్లపై దృష్టి సారిస్తున్నారు. అక్రమ వెంచర్లల్లో కలుపుకున్న ప్రభుత్వ భూములను వెలికితీస్తే కోట్లాది రూపాయల విలువైన స్థలాలు బయటపడే అవకాశం ఉంది. రెవెన్యూ అధికారులు ప్రభుత్వ స్థలాల ఆక్రమణలను గుర్తిస్తున్నారు. నగర పంచాయతీ అధికారులు అక్రమ లేఅవుట్లను గుర్తించి జాబితాను సిద్ధం చేశారు. ఇరుశాఖల అధికారులు అక్రమ లేఅవుట్లపై దృష్టి సారించటంతో అక్రమార్కులు ఆందోళన చెందు తున్నారు.



అనుమతి లేకుండా వేసిన వెంచర్‌లో నిర్మాణాలు



విద్యుత్ హైపవర్ లైన్ కింద వేసిన లేఅవుట్

**అక్రమ లేఅవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేయొద్దు!**

అక్రమ లేఅవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని దర్శి నగర పంచాయతీ కమిషనర్ మహేశ్వరరావు హెచ్చరించారు. దర్శి పట్టణంలో 1017/4బి, 755/2ఏ, 762/1, 762/2, 762/2ఏ, 762/3, 813/2, 813/5, 245, 265/2, 265/1, 749/3, 754, 756/3, 753/2,4, 754/2,3, 3ఏ, 4,4ఏ, 746/1,2,3,4, 744/1, 2, 516/1, 442/4, 407/2, 347/2, 372, 375/1, 374/4,6, 346/1, ఏ1, 507/2బి, 2సి, 4సి, 506/2బి, 514/1, 327/4, 2సి, 466/1, 341/1,3,4,5, 342/4, 5, 345, 456/1, 2, 475/1సి2, 189 సర్వే నెంబర్లల్లో అక్రమ లేఅవుట్లు వేసినట్లు గుర్తించినట్లు ఆయన వివరించారు. ఈ లేఅవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేయటం చట్ట విరుద్ధమని చెప్పారు. ఈ స్థలాలపై రిజిస్ట్రేషన్లు కూడా నిలుపుదల చేసినట్లు కమిషనర్ తెలిపారు.

## ఆగి ఉన్న బైక్ నుంచి రూ.34 లక్షల చోరీ

- పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితుడు

మార్టూరు, ఆగస్టు 25 : మోటారు సైకిల్ పెట్రోలు ట్యాంకు కవర్లో ఉంచిన రూ.34లక్షల సొమ్మును ముగ్గురు ఆగంతుకులు అపహరించుకెళ్లారు. ఈ ఘటన ఆదివారం మధ్యాహ్నం మండల పరిధిలోని కోనంకి-ద్రోణాదుల మధ్య చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. జె.పంగులూరు మండలం రామకూరు గ్రామానికి చెందిన తలారి ధనచక్రవర్తి వ్యవసాయం చేస్తూ మేకలను, గొర్రెలను మేపుతుంటారు. ఇటీవల ఆయన మిరప కాయలు అమ్మగా రూ.26లక్షలు వచ్చాయి. గేదెలను విక్రయించగా రూ.2లక్షలు, ఇతరత్రా మరో రూ.6లక్షల నగదు, కొంత బంగారం ఆయన వద్ద ఉంది. భార్య పుట్టిల్లు అయిన ద్రోణాదులలో ఉండటం, ఇంట్లో ఎవ్వరూ లేకపోవడంతో నగదు, బంగారాన్ని అత్తవారింట్లో ఉంచాలని ధనచక్రవర్తి భావించారు. ఆదివారం రూ.34లక్షల నగదును బైక్ పెట్రోలు ట్యాంకుపైన కవర్లో పెట్టి, బంగారాన్ని జేబులో ఉంచుకొని ద్రోణాదులకు బయల్దేరారు. కోనంకి-ద్రోణాదుల మధ్య సాగర్ కాలువ వద్ద మోటార్ బైక్‌ను నిలిపి యూరినల్స్ కోసం కొద్ది దూరం వెళ్లారు. అంతలోనే బైక్‌పై అటుగా ముగ్గురు యువకులు వచ్చారు. అందులో ఒకరు దిగి ధనచక్రవర్తి బైక్‌కు ఉన్న తాళం చెవిని దూరంగా విసిరేశాడు. పెట్రోల్ ట్యాంకు కవర్‌లో ఉన్న రూ.34లక్షల డబ్బును తీసుకొని ముగ్గురూ పరారయ్యారు. ఈమేరకు బాధితుడు ధనచక్రవర్తి మార్టూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ శేషగిరిరావు తెలిపారు.



సాగర్ కాలువలో నీటిలో తేలుతున్న మణికంఠారెడ్డి మృతదేహం

# దేవస్థాన భూమిలో అక్రమంగా ఫెన్సింగ్ రాళ్లు

- పోలీసు స్టేషన్‌లో ఈవో ఫిర్యాదు

పామూరు, ఆగస్టు 25: పామూరు శ్రీమదనవేణుగోపాలస్వామి దేవస్థానానికి చెందిన భూమిలో ఆదివారం కొందరు అక్రమంగా ఫెన్సింగ్ వేశారు. పామూరుకు చెందినవీరు యంత్రాలతో హెచ్చరిక బోర్డును తొలగించి భూమిని చదునుచేసి చుట్టూ ఫెన్సింగ్ రాళ్లతో హద్దులు ఏర్పాటుచేశారు. ఈవిషయంపై దేవదాయ శాఖ ఈవో శ్రీగిరిరాజు నరసింహబాబు వరికుంటపాడు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదుచేశారు. పామూరు దేవస్థానానికి చెందిన సర్వే నెంబర్ 76/1లో గల 6.06 సెంట్ల భూమి నెల్లూరు జిల్లా వరికుంటపాడు మండలం వేంపాడు రెవెన్యూ పరిదిలో ఉంది. ఈభూమికి సంబంధించి ఆక్రమణదారులకు, దేవస్థానం మధ్య వివాదం ఉంది. ఇటీవల నెల్లూరు జిల్లా జేసీ రెవెన్యూ కోర్టులో ఇరువర్గాల వాదనలు అనంతరం ఈ భూమి దేవస్థానానికి సంబందిం చినదిగా వెల్లడించారు. దాంతో ప్రయివేట్ వ్యక్తులు హైకోర్టును ఆశ్రయిచ్చి స్టే తీసుకొచ్చారు. తీర్పు వచ్చేవరకు ఇరువర్గాల వారు భూ మిల్లోకి వెళ్లవద్దని స్టేలో పేర్కొన్నారు. కోర్టు ఆదేశాలను ధిక్కరిస్తూ ప్రయివేట్ వ్యక్తులు ఆదివారం భూమిలోకి ప్రవేశించి యంత్రాలతో భూమిలో ఉన్న చెట్లను తొలగించి చదును చేసి ఫెన్సింగ్ వేశారంటూ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఈవో తెలిపారు.



దేవస్థాన భూమిని చదునుచేసి ఏర్పాటుచేసిన ఫెన్సింగ్ రాళ్లు

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

పంగులూరు, ఆగస్టు 25 : మండలంలోని రేణంగివరం, అద్దంకి రహదారిలో కశ్యాపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో అలవలపాడు గ్రామానికి చెందిన యువకుడు షేక్ బడే సాహెబ్ (28) మృతి చెందాడు. ఈ ఘటన శనివారం రాత్రి 12 గంటల సమయంలో జరిగింది. అలవలపాడు గ్రామానికి చెందిన షేక్ బడే సాహెబ్ ఆదివారం తెల్లవారుజామున పత్తికొనుగోలుకు ఫోర్ వీలర్‌పై అద్దంకి నుంచి దర్శి ప్రాంతానికి వెళ్లేందుకు ద్విచక్ర వాహనంపై అలవలపాడు నుంచి బయలుదేరాడు. కశ్యాపురంలోని అన్నదాత కోల్డ్ స్టోరేజీ సమీపంలో కట్టెల లోడ్‌తో ముందు వెళుతున్న లారీని క్రాస్ చేసే ప్రయత్నంలో ఎదురుగా వచ్చిన ట్రాక్టర్‌ను ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. విషయం తెలుసుకున్న ఎస్ఐ బి. వినోద్‌బాబు పరిశీలించారు. బడే సాహెబ్ మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ

## మరో ఇద్దరి మృతదేహాలు లభ్యం

దర్శి ఆగస్టు 25: సాగర్ కాలువలో ఆదివారం మరో ఇద్దరు విద్యార్థుల మృతదేహాలు లభ్యమయ్యాయి. ముగ్గురు విద్యార్థులు శనివారం ఈతకు వెళ్లి కాలువలో గల్లంతైన విషయం తెలిసిందే. అందులో కొత్తపల్లికి చెందిన పోతిరెడ్డి లోకేష్‌రెడ్డి మృతదేహం శనివారమే లభ్యమైంది. మరో ఇద్దరు బత్తుల మణి కంఠారెడ్డి, కిరణ్‌కుమార్ రెడ్డి మృతదేహాలు ఆదివారం లభ్యమయ్యాయి. గజ ఈతగాళ్లు, అధికారులు పడవల ద్వారా సాగర్ కాలువలో వెతుకుతుండగా మధ్యాహ్నం మణికంఠారెడ్డి మృతదేహం నీటిలో తేలుతూ కనిపించింది. సాయంత్రం కుందూరు కిరణ్‌కుమార్‌రెడ్డి మృతదేహం లభ్యమైంది. సాగర్ కాలువలో ఈతకు వెళ్లి మృతిచెందిన విద్యార్థుల మృతదేహాలకు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆదివారం నివాళులర్పించారు. దురదృష్టకర సంఘటన పట్ల ఆమె దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు తల్లిదండ్రులు, కుటుంబసభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని కోరారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం నుంచి సహాయం అందించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. అలాగే, సీపీఎం నాయకులు టి.రంగారావు, ఎస్.వెంకటేశ్వర్లు తదితరులు మృతదేహాలను సందర్శించి నివాళులర్పించారు.



మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

## మద్యం అతిగా తాగి వ్యక్తి మృతి

చినగంజాం, ఆగస్టు 25 : మద్యం అతిగా సేవించి వ్యక్తి మృతి చెందిన సంఘటన చినగంజాం గ్రామ పంచాయతీ పరిధిలోని చుండిబజారులో ఆదివారం చోటుచేసుకుంది. చుండిబజారుకు చెందిన నిడుప్రోలు సుబ్బారావు (43) 15 ఏళ్ల కిందట కుటుంబసభ్యులతో కలిసి నెల్లూరు జిల్లాలోని సూళ్లూరుపేటకు వెళ్లారు. అక్కడ టైలరింగ్ చేసుకుంటూ జీవిస్తున్నారు. అప్పులు కావడంతో మనస్తాపం చెంది 15 రోజుల కిందట సుబ్బారావు ఒక్కడే చినగంజాం గ్రామానికి వచ్చారు. రోజూ మద్యం సేవించి తిరుగుతూ ఆదివారం ఉదయం మృతి చెందినట్లు సుబ్బారావు అన్న కుమారుడు గుర్తించారు. అతని భార్య లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎస్.రమేష్ తెలిపారు.

# మంచంపట్టిన పల్లెలు!

- టైఫాయిడ్, వైరల్ ఫీవర్‌తో ప్రజల బెంబేలు
- జ్వరపీడితులతో కిక్కిరిస్తున్న ఆసుపత్రులు
- కలుషిత నీరు, అపరిశుభ్రతే కారణమంటున్న వైద్యులు

పర్చూరు, అగస్టు 25 : పల్లెలు మంచం పట్టాయి. వైరల్, టైఫాయిడ్, విష జ్వరాలతో ప్రజలు అల్లాడుతున్నారు. ఏ గ్రామంలో చూసినా ఇంటికి ఒకరిద్దరు చొప్పున జ్వర బాధితులు ఉండడం తీవ్రతను తెలియజేస్తోంది. జ్వరాలు విజృంభిస్తుండడంతో ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు రోగులతో నిండిపోతున్నాయి. సీజనల్‌గా వస్తున్న జ్వరాల ప్రభావ తీవ్రత ఒకింత ప్రజలను కలవరానికి గురిచేస్తుంది. జ్వరపీడితుల్లో అధికభాగం వైరల్ ఫీవర్, టైఫాయిడ్ వారే ఉన్నారు. గతంలో ఆయా కాలనీల్లో డెంగ్యూ కేసులు కూడా నమోదు అయ్యాయి. ఆ సమయంలో పలువురు మృతి చెందిన సంఘటనలు ఉన్నాయి. దీంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. రోజుల తరబడి జ్వరాలు తగ్గకపోవడం అది సాధారణ జ్వరమా వైరల్ ఫీవర్ అని రోగులు భయపడుతున్నారు. వారపది రోజులుగా జ్వర పీడితుల సంఖ్య పెరుగుతున్నట్లు వైద్యులు చెప్తున్నారు. పర్చూరు ప్రభుత్వ ఆసుపత్రిలో (సీహెచ్‌సీ) రోజుకు వంద నుంచి 130 ఓపీలు నమోదు అవుతుండగా వారిలో సగం మంది జ్వరాలతో వచ్చిన వారే ఉంటున్నారు.

### పారిశుధ్యం అధ్వానం

గ్రామాల్లో ఎక్కడ చూసినా పారిశుధ్యం అధ్వానంగా మారింది. అనేక చోట్ల మురుగునీరు ముందుకు కదలడం లేదు. దీంతో దోమలకు ఆవాస కేంద్రాలుగా మారి కంటిమీద కునుకు లేకుండా పోతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దోమ కాటు వల్ల జ్వరాల బారిన పడుతున్నామని ఆందోళన చెందుతున్నారు. కనీసం మురుగు కాలువల్లో ఎబేట్ ద్రావణం కానీ, బ్లీచింగ్ చల్లిన దాఖలాలు లేవని ప్రజలు అంటున్నారు. మరోపక్క గ్రామాల్లో జ్వరాలు విజృంభిస్తున్నా వైద్యాధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నేటికీ కాలనీల సందర్శనంకకు కూడా రాలేదని అంటున్నారు.



ఇందిరా కాలనీలో పారిశుధ్య చర్యలు లేక ఇలా



పర్చూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు

### కలుషిత నీరు

కలుషిత తాగునీటి సమస్య ప్రజలను వేధిస్తోంది. ఏ గ్రామంలో చూసినా మంచినీటి చెరువులు కలుషిత నీటితో దర్శనమిస్తున్నాయి. దీనికి తోడు ఫిల్టర్ బెడ్‌లు పనిచేయక పోవడం కనీసం నీటిలో బ్లీచింగ్ కోసం వినియోగించకుండా అపరిశుభ్రంగా ఉన్న నీటిని నేరుగా పంచాయతీ కొళాయిల ద్వారా సరఫరా చేస్తున్నారు. చేసేది లేక ఆ నీటినే ఉపయోగిస్తున్నామని ప్రజలు చెప్తున్నారు. కలుషిత నీరు, అపారిశుద్యంవల్లే రోగాలు ప్రబలుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ, ఆర్థిక సంఘ నిధులతో పారిశుధ్య పనులు, క్లోరినేషన్ చేసిన నీటిని సరఫరా చేయాలని కోరుతున్నారు.

### రోగులతో కిక్కిరిస్తున్న ప్రయివేట్ వైద్యశాలలు

విష జ్వరాలు విస్తరిస్తుండడంతో ఎక్కడ చూసినా ప్రైవేటు ఆసుపత్రులు రోగులతో నిండిపోతున్నాయి. సాధారణ జ్వరమో, విష జ్వరమో అర్థంకాని పరిస్థితి నెలకుంది. రోజుల తరబడి ఆసుపత్రుల చుట్టూ తిరుగాల్సిన పరిస్థితి ఉంది. కొందరు టెస్టుల పేరుతో రోగులను పీల్చిపిప్పి చేస్తున్నారు.

### పారిశుధ్యం, కలుషిత నీరే కారణం

పారిశుధ్యం లోపం, కలుషిత నీటిని తాగటం వల్లే ప్రజలు ఇలా రోగాలబారిన పడుతున్నారు. ప్రస్తుతం జ్వర బాధితులు అధికంగా ఉన్నారు. ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలి. ఇంటి చుట్టూ, పరిసరాల్లో మురుగు నీరు నిల్వ లేకుండా, చెత్తచెదారాలు లేకుండా శుభ్రం చేసుకోవాలి.

\- డాక్టర్ సిద్ధార్థ

# వైట్‌బర్లీ నారుమడుల పెంపకంపై ఆసక్తి

- పలు గ్రామాలలో సాగు చేస్తున్న రైతులు

బల్లికురవ, ఆగస్టు 25 : గత ఏడాది వైట్ బర్లీ పొగాకు నారుకు మంచి డిమాండ్ వచ్చి అధిక ధరలు పలికి లాభాలు వచ్చాయి. దీంతో ఈ ఏడాది మరింత మంది రైతులు పొగాకు నారు పెంపకంపై ఆసక్తి చూపుతున్నారు. పలు గ్రామాల్లో రైతులు నాలుగు నెలల వ్యవధిలోనే పలు విడతలుగా పొగాకు నారు మడులు పెంపకాన్ని చేపట్టేందుకు ప్రణాళికతో ముందుకెళ్తున్నారు. కొందరు రైతులు అయితే నీటి వసతి ఉన్న భూములను కౌలుకు తీసుకొని వైట్ బర్లీ నారు పెంపకం చేపడుతున్నారు. పొగాకు సాగు కూడా ఈ ఏడాది అధికం అవుతుందని పలువురు రైతులు అంటున్నారు.

మండలంలోని వేమవరం, గంగపాలెం, కొనిదెన, మల్లాయపాలెం, కొప్పెరపాలెం, నక్కబొక్కలపాడు, బల్లికురవ గ్రామాలలో రైతులు గత పది హేను రోజుల నుంచి సుమారు 20 ఎకరాల్లో పొగ నారుమడులు పెంపకం చేపట్టారు. ఎకరం పొగాకు మొక్కలు మూడు వందల ఎకరాలకు సరిపడతాయని రైతులు చెప్తున్నారు. ఎకరాకు 9 వేల మొక్కలు వరకు నాటుతారని గత ఏడాది కూడా ఆరు వేల పొగాకు మొక్కల మూట 12 వేల వరకు అమ్మకాలు జరిగాయని, పెట్టుబడి పోను ఎకరాకు రూ.లక్ష వరకు ఆదాయం వచ్చిందని రైతులు తెలిపారు. ఈ ఏడాది కూడా అలానే అమ్మకాలు ఉంటాయనే ఆశతో పొగ నారు మడులు సాగు చేస్తున్నామని రైతులు తెలిపారు. కొందరు రైతులు నీటి వసతి తక్కువగా ఉన్న డ్రిప్ పద్ధతిన పొగ నారు మడుల పెంపకం చేస్తున్నారు. వైట్ బర్లీ పొగాకు మొక్కలను పలు ప్రాంతాల నుంచి రైతులు వచ్చి కొనుగోలు చేశారని అందుకే ఎక్కువ మంది రైతులు ఇప్పుడు నారు మడులు సాగు చేస్తున్నారని రైతులు తెలిపారు. జనవరి వరకు పలు విడతలుగా నారు అందుబాటులో ఉండేలా పెంపకం చేస్తున్నట్లు చెప్పారు. వైట్ బర్లీ పంట సాగు కూడా ఈఏడాది పెరుగుతుందని గత ఏడాది క్వింటా పొగాకు రూ.15వేల దర పలికిందన్నారు. వరి సాగు అయ్యే భూములలో కూడా రైతులు పొగాకు సాగు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారని పలువురు తెలిపారు. మెత్తంమీద ఈ ఏడాది వైట్ బర్లీ పొగాకుపైనే రైతులు ఎంతో ఆశలతో ఉన్నారు.



మల్లాయపాలెంలో పొగాకు మడులలో కలుపు తీస్తున్న కూలీలు (ఇన్‌సెట్లో) వైట్ బర్లీ నారు మడులు

## తెలుగు సారస్వతానికి వైభవం అందించిన కొప్పరపు కవులు



అవధానులను సన్మానిస్తున్న ట్రస్ట్ సభ్యులు

అద్దంకిటౌన్, ఆగస్టు 25 : తెలుగువారికే చెందిన అవధాన కళకు, పద్య విద్యకు దిట్టమైన పట్టుకొమ్మలుగా నిలిచి, తెలుగు సారస్వతానికి వైభవం అందించారని కొప్పరపు కవుల ఘనతను ప్రముఖ కవి డీవీఎం సత్యనారాయణ కీర్తించారు. ఆదివారం అద్దంకిలోని చిన్ని శాంతయ్య, పిచ్చమ్మ సేవా సదన్‌లో సాహితీ మిత్రమండలి ఆధ్వర్యంలో పుట్టంరాజు బుల్లెయ్య, రామలక్ష్మమ్మ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో శతావధాని నారాయణం బాలసుబ్రహ్మణ్యంచే రెండవరోజు శతావధానం జరిగింది. పృచ్ఛకులు అడిగిన శతావధానానికి సంబంధించిన సమస్య, దత్తపది, వర్ణన, ఆశువులకు, చమత్కార భరితంగా, మంచి ధారణతో రసవత్తరంగా శతావధాని నారాయణం బాలసుబ్రహ్మణ్యం పూరించారు. అనంతరం పృచ్ఛకవులను ట్రస్టు తరుపున పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, సభ్యులు ఘనంగా సన్మానించారు.


శ్రీ కృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు
ఒంగోలు నగర పరిసర ప్రాంతముల వారికి
బాంబేటెక్స్ వారి శుభవార్త
SHOP NO. 134 & 135, శ్రీ బాపూజి మార్కెట్ కాంప్లెక్స్, ONGOLE.
Raymond Phant Rs.500/-
BSL Phant Rs.500/-
Cotton Shirt 1.60Cut Rs.300/-
Phant+Shirt Rs.800/-
పైన తెలిపిన ఆఫర్లను వినియోగించుకొని ఎప్పటివలె మా వ్యాపారాభివృద్ధికి తోడ్పడగలరు
BOMBAYTEX
GENTS CLOTH & CUT PIECES SHOW ROOM
SHOP NO. 134 & 135, S.B.M.C. ONGOLE.
PROP:- K.V. SUBBA RAO, CELL:- 9966003542

ఓం నమో భగవతే వాసుదేవాయ నమః
గోకుల గోపాల శ్రీ కృష్ణ జన్మాష్టమి మహోత్సవ ఆహ్వానము
తేది. 26-08-2024 సోమవారం నుండి
తేది.27-08-2024 మంగళవారం వరకు
తేది. 26-08-2024 సోమవారం ఉదయం గం॥ 5.30 ని॥లకు మంగళవాయిద్యాలతో శ్రీ కృష్ణ భగవానునికి మేలుకొలుపు.
సుప్రభాతం ఉదయం గం॥6.00 ల నుండి గం॥ 9.00లవరకు పంచామృతాభిషేకం భక్తులు స్వయంగా తమ అమృత హస్తాలతో గర్భగుడిలోని మూలవిరాట్ శ్రీ కృష్ణభగవానుడికి స్వయంగా అభిషేకం చేసుకునే అవకాశం వేదపండితులు కల్పించారు.
కావున భక్తులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరు.
తేది. 26-08-24 రాత్రి గం॥8.00లకు "ఉట్టి మహోత్సవం" కన్నుల పండుగగా జరుగును.
తేది. 27-08-2024 మంగళవారం ఉదయం గం॥ 6.00 లకు లోకకళ్యాణార్థం రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ గోపాలకృష్ణ భగవానుని నగరోత్సవం జరుగును
కావున అన్ని వర్గాల భక్తులు 26వ తేది "ఉట్టి మహోత్సవం" 27వ తేది "నగరోత్సవం"లలో పాల్గొని తమ శక్తి కొలది సహాయ సహకారాలు అందించి దేవాది దేవుడైన శ్రీ కృష్ణ భగవంతుని తీర్థప్రసాదం స్వీకరించి ఆశీస్సులు పొంది స్వామి వారి కృపాకటాక్షములకు పాత్రులు కావలసిందిగా కోరుకుంటూ...
శ్రీవారి దివ్య పాదసేవకులు
నిమ్మకాయల శ్రీనివాసులు
గోపాలనగర్, శ్రీ కృష్ణ భగవాన్ భక్తులు, అన్నివర్గాల ప్రజలు మరియు యువజన సంఘం
9397838796, 6281855066

ఆంధ్రజ్యోతి దినపత్రిక ద్వారా ఇప్పుడు మీ ఆత్మీయులకు ప్రకటనలతో మరింత చేరువకండి.
జన్మదిన శుభాకాంక్షలు
వివాహ/షష్టిపూర్తి శుభాకాంక్షలు
విదేశీయాన / స్వదేశాగమన శుభాకాంక్షలు
లీగల్ నోటీసులు బ్యాంకు ప్రకటనలు
ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు
మెదలగు అన్ని రకముల పత్రికా ప్రకటనలకు మీ ఏరియాలోని మా ప్రతినిధిని సంప్రదించండి.
ప్రతి ప్రకటనపై GST 5% అదనం.
ఒంగోలు: 99854 11071, 97036 18694, 99854 11483
చీమకుర్తి: 96525 55752
చీరాల: 99859 21376
మార్కాపురం: 99859 21358
కందుకూరు: 97036 18697
కనిగిరి: 99854 11483
గిద్దలూరు: 99859 21358
ఆంధ్రజ్యోతి దినపత్రిక కొరకు సంప్రదించండి: 9985411484

ఆంధ్రజ్యోతి ప్రతిరోజు క్లాసిఫైడ్స్ - ప్రతి అవసరానికి వేగవంతమైన ఫలితం

WANTED
రాధాకృష్ణ మందిరం, పాపరాజుతోట, చీరాల గుడిలో అర్చకులు కావలయును. ఆచార్యులుగాని, బ్రాహ్మణులు గాని కావలయును, గృహవసతి కలదు. సంప్రదించవలసిన నెంబర్: 944126990, 8008434383.
AJO-190410

WANTED
RBL బ్యాంక్, ఒంగోలు నందు పని చేయుటకు (DRA సర్టిఫికేట్ గల) కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతము. సంప్ర॥ సెల్: 9248592495
AJO-200059

WANTED
నెలవారి జీతము పద్ధతిలో ఉద్యోగ అవకాశములు కలవు. ఆసక్తిగలవారు పూర్తి వివరములకు మధురశ్రీ మార్ట్ ప్రైవేట్ లిమిటెడ్ ఒంగోలు. సెల్: 9490469703
AJO-200060

WANTED
6 నుండి 9వ తరగతి వరకు బయాలజి బోధించుటకు ఆడ / మగ టీచర్ కావలెను. హాస్టల్ వసతి కలదు. హాస్టల్‌లో వంట మనిషి, హెల్పర్ కావలెను. సెల్: 9000845433.
AJO-190359

WANTED
త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను / పేషంట్స్ చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 18k.
Ph: 9160900024, 9640400073
AJH-16370

DISTANCE EDUCATION
గీతం డిగ్రీ కాలేజి, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అథరైజ్డ్ స్టడీ సెంటర్ నందు B.A, BBA, B.Com, B.Lisc, MA(ALL), M.Com, MHRM, MSW కోర్సులకు అడ్మిషన్లు జరుగుచున్నవి. ఒంగోలు. సెల్: 98491 24970.
AJO-200101

REAL ESTATE
ఒంగోలు ఈస్ట్ బైపాస్ అనుకొని మంచి సౌకర్యాలతో కూడిన మంచి వెంచర్‌లో ప్లాట్‌లు కలవు. సెల్: 8499816663
AJO-190360

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు.
పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

# నీరున్నా, నిరుపయోగమే!

• కక్ష పూరితంగా వ్యవహరిస్తున్న వైసీపీ కాంట్రాక్టర్ • చోద్యం చూస్తున్న మున్సిపల్ పాలకవర్గం • నోరెళ్లబెడుతున్న ప్రజలు



దూపాడు వద్ద సగం మేర నిండిన ఎస్ఎస్.ట్యాంక్

మార్కాపురం, ఆగస్టు 25: సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌లో నీరున్నా, మార్కాపురం వాసులకు మాత్రం తాగునీటి కష్టాలు తప్పడం లేదు. నాటి వైసీపీ పాలకుల చేతకాని తనం, నేటి మున్సిపాలిటీ కుట్రపూరిత చర్యలతో పురప్రజలకు తాగునీటి తిప్పలు మరికొంత కాలం కొనసాగే పరిస్థితి ఉంది.

మార్కాపురం పట్టణానికి దూపాడులోని సమ్మర్ స్టోరేజీ ట్యాంకు ప్రధాన తాగునీటి వనరుగా ఉంది. అది ఇప్పుడు 50 శాతం మేర నిండింది. ఇంకా సాగర్ కాలువ పారుతోంది. ఈ క్రమంలో ఎస్ఎస్ ట్యాంకు పూర్తిస్థాయిలో నిండనుంది. కానీ ఇప్పటి వరకు అధికారం చెలాయించిన వైసీపీ నేతల నిర్లక్ష్యంతో పట్టణ ప్రజలకు ఇంకా నీటి కష్టాలు తప్పడంలేదు. ముఖ్యంగా దూపాడులోని సమ్మర్ స్టోరేజీ ట్యాంకు నుంచి పట్టణానికి 28 కిలోమీటర్ల మేర పైప్‌లైన్ ద్వారా నీరు రావాల్సి ఉంది. దీంతో తరచూ పగిలిపోతున్న కీలకమైన పైప్‌లైన్ నిర్మాణ పనులను వైసీపీకి చెందిన ఓ ముఖ్యనేత చేపట్టారు. ప్రజలకు ఎంతో అవసరమైన ఈ పైపులైన్ పనులు శరవేగంగా చేయాల్సి ఉండగా, సదరు కాంట్రాక్టర్ నత్తకు నడకలు నేర్పించారు. ఆ నిర్లక్ష్యం ఇప్పుడు ప్రజలకు శాపంగా మారింది. దీనికి తోడు ప్రస్తుత వైసీపీ మున్సిపాలిటీ పాలకవర్గం కూడా ప్రజలపై కక్షపూరితంగా వ్యవహరిస్తోంది. సార్వత్రిక ఎన్నికల్లో పట్టణ ప్రజలు వైసీపీని ఛీకొట్టారు. దీంతో అక్కసుతో ఉన్న వైసీపీ పాలకవర్గం తాగునీటి సరఫరాను గాలికొదిలేసింది. ఎస్ఎస్ ట్యాంకులో సమృద్ధిగా నీరున్నా ప్రస్తుతం పది రోజులకొకసారి మాత్రమే సాగర్ నీరు సరఫరా అయ్యే దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడింది.

**పనులు చేసేందుకు మొగ్గుచూపని వైనం**

మార్కాపురం పట్టణానికి ప్రధాన తాగునీటి వనరైన దూపాడు ఎస్ఎస్ ట్యాంకు నుంచి పట్టణానికి నీరు చేరేందుకు 28 కిలోమీటర్ల మేర పైప్‌లైన్ నిర్మాణం 2008లోనే పూర్తైంది. అప్పట్లో పనులు దక్కించుకున్న ఏవీ రాంబాబు ఇన్‌ఫ్రా కంపెనీ 3.5 కిలోమీటర్ల మేర ప్రయోగాత్మకంగా జీఆర్‌పీ పైప్‌లైన్ వేసింది. మిగిలిన 24.5 కిలోమీటర్లు డీఐ పైప్‌లైన్ వేశారు. దూపాడు ఎస్ఎస్ ట్యాంకు నుంచి బోడిరెడ్డిపల్లి జంక్షన్ వరకు నాసిరకంగా ఉన్న జీఆర్‌పీ పైప్‌లైన్ వేయడంతో నీటి సరఫరా ప్రారంభించనప్పటి నుంచి ఇప్పటి వరకు మరమ్మతులకు గురవుతూనే ఉంది. దీంతో నీటిని ఎక్కువగా పంపింగ్ చేస్తే పైప్‌లైన్ పగిలిపోతోంది. దీంతో మూడు మోటార్లు ఉన్నా కేవలం ఒక్క మోటారు ద్వారా మాత్రమే నీటిని మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు పంపింగ్ చేయగలుగుతున్నారు. ఈ క్రమంలో తరచూ పగిలిపోతున్న 3.5 కిలోమీటరు పైప్‌లైన్‌ను తీసేసి నూతన పైప్‌లైన్ ఏర్పాటు చేసేందుకు 2022లో రూ.4.8 కోట్లతో టెండర్లు పిలిచారు. ఈ పనిని మళ్లీ దక్కించు కున్న ఏవీ రాంబాబు ఇన్‌ఫ్రా కంపెనీ దక్కించుకొంది. అయితే పనులు మాత్రం సబ్ కాంట్రాక్టర్‌కు అప్పజె ప్పింది. సబ్‌కాంట్రాక్టర్ కూడా ఈ సంవత్సరం ప్రారంభానికి సుమారు 2.5 కిలోమీటర్ల మేర పని పూర్తి చేశాడు. ఈ క్రమంలోనే సార్వత్రిక ఎన్నికలకు ముందు రూ.2 కోట్ల మేర బిల్లులు కూడా డ్రా అయ్యాయి. అయితే ఆ బిల్లులు సబ్‌కాంట్రాక్టర్‌కు చెల్లించలేదని తెలిసింది. కానీ సార్వత్రిక ఎన్నికల్లో పోటీచేసిన కాంట్రాక్ట్ సంస్థకు చెందిన వైసీపీ నాయకుడు ఓటమిపాలవ్వడంతో ఈ బిల్లు సబ్‌కాంట్రాక్టర్‌కు చెల్లించలేదని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. దీంతో పనుల్లో పురోగతి నిలిచిపో యింది. పట్టణ ప్రజలు టీడీపీ వైపు మొగ్గు చూపడాన్ని సహించలేని కాంట్రాక్ట్ సంస్థ ప్రస్తుతం ఆ పనిని పూర్తి చేసేందుకు ఆసక్తి చూపడంలేదు. సబ్ కాంట్రాక్టర్‌ను ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఒత్తిడి చేసినా తమకు బిల్లులు అందితే వెంటనే పనులు ప్రారంభిస్తామని చెబుతున్నారు. నిలిచిపోయిన ఆ ఒక కిలోమీటరు పనిని ప్రస్తుతం మొదలుపెట్టినా కేవలం నెల రోజుల్లోనే పూర్తిచేసే అవకాశం ఉంది. కానీ ఓటమి పాలైన వైసీపీ నేతలు ప్రజలకు కడగండ్లు మిగిల్చాలని చూస్తుండడం శోచనీయం.

**కుర్చీలాటలో పాలకవర్గం తలమునకలు**

కాంట్రాక్టర్ సబ్ కాంట్రాక్టర్ మధ్య వివాదం ఒకరకంగా ఉండడగా, పట్టించుకోవాల్సిన మున్సిపాలిటీ పాలక వర్గంలో సమస్య మరోలా ఉంది. చైర్మన్ పీఠంపై వైసీపీలో పీఠముడి ఇంకా వీడకపోవడంతో ఆధిపత్యం కోసం ఎవరికి వారు పోరాడుతున్నారు. ముఖ్యంగా నెలకొకసారి జరిగే సాధారణ మున్సిపల్ సమావేశాన్ని కౌన్సిలర్లు మూకుమ్మడిగా బహిష్కరింస్తున్నారు. ప్రజల ఇబ్బందులతో మాకేం పని అన్నట్లు వ్యవహరిస్తున్నారు. ఎస్ఎస్‌ట్యాంకుకు సాగర్ జలాల పంపింగ్‌ను ఇప్పటి వరకు కౌన్సిలర్లు కానీ, చైర్మన్‌గాని అసలు పరిశీలించక పోవడమే వారి నిర్లక్ష్యానికి దర్పణం పడుతోంది.

2014 నుంచి 2019 వరకు టీడీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి పాలకవర్గం రాత్రింబవళ్లు కాలువ పైనే తిరిగిన రోజులున్నాయి. అంతేకాక గత నెలలో సాగర్ ప్రధాన కాలువ ద్వారా నీటిని వదిలిన తర్వాత నుంచి ఇప్పటివరకు టీడీపీ నాయకులు పంపింగ్ ప్రక్రియను పరిశీలిస్తున్నారు. అధికారులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ సమస్యలు తలెత్తకుండా పర్యవేక్షిస్తున్నారు.

**మోటార్లకు మరమ్మతులు కరువు**

దూపాడులోని సమ్మర్ స్టోరేజీ ట్యాంకు నుంచి పట్టణానికి పైప్‌లైన్ ద్వారా నీటిని సరఫరా చేయాలంటే మోటార్ల ద్వారా పంపింగ్ చేయాల్సి ఉంది. అన్ని మోటార్ల ద్వారా పంపింగ్ చేస్తే పైప్‌లైన్ పగులుతున్న నేపథ్యంలో ఒక్కదాంతోనే పంపింగ్ చేస్తున్నారు. మొత్తం మూడు మోటార్లు ఉండగా ప్రస్తుతం ఒక్కటి మాత్రమే పని చేస్తోంది. మిగిలిన రెండు మరమ్మతులకు గుర య్యాయి. సుమారు మూడు నెలల క్రితం మరమ్మతులకు గురైనా నేటికీ వాటిని పట్టించుకున్న పాపానపోలేదు. ప్రస్తుతం ఉన్న ఒక్క మోటారు కూడా మరమ్మతులకు గురైతే అసలు ఒక్క చుక్క నీటిని కూడా పట్టణ ప్రజలకు అందించలేరు. ఇంతటి కీలకమైన మరమ్మతులను కూడా పాలకవర్గం పట్టించుకోలేదు. ఇంజనీరింగ్ అధికారులు ఎన్నిసార్లు పాలకవర్గానికి చెప్పినా ముందుగా ఖర్చుపెట్టి మరమ్మతులు చేయించేందుకు ముందుకురాలేదు. ఈ విషయం తెలుసుకున్న టీడీపీ నాయకులు వారం క్రితం ఒక మున్సిపల్ కాంట్రాక్టర్‌ను ఒప్పించి ప్రస్తుతం మిగిలిన రెండు మోటార్లకు మరమ్మతుల పనులు చేయిస్తున్నారు.



అసంపూర్తిగా ఉన్న పైపులైన్

**తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు**

ఎగువన వర్షాలు సమృద్ధిగా కురిసి నీళ్లు ఉన్నా మున్సిపాలిటీ ద్వారా సాగర్ జలాలను అదించక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మార్కాపురం పట్టణంలో ప్రస్తుతం డీప్‌బోర్లు ఇంకా రీచార్జ్ కాలేదు. మిగిలిన ప్రాంతాలతో పోల్చితే మార్కాపురం డివిజన్‌లోనే వర్షపాతం తక్కువగా నమోదైంది. దీంతో ఇప్పటికీ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తప్పడం లేదు. మున్సిపాలిటీ పరిధిలో ప్రస్తుతం పది రోజులకు ఒకసారి సాగర్ నీటిని అందిస్తున్నారు. దూపాడు నుంచి పైప్‌లైన్ ద్వారా అనుకున్న మేరకు రోజుకు 10 ఎంఎల్‌డీ నీటిని పంపింగ్ చేయగలిగితే మూడు నుంచి నాలుగు రోజులకు ఒకసారి సరఫరా చేసేందుకు వీలవుతుంది. కానీ ప్రస్తుతం రోజుకు 4 నుంచి 5 ఎమ్ఎల్‌డీ సాగర్ నీరు మాత్రమే పట్టణానికి చేరుతోంది. సమస్య తీవ్రంగా ఉన్న ప్రాంతాలకు ప్రస్తుతం అధికారులు ట్యాంకర్ల ద్వారా నీటిని అందిస్తున్నారు. ఏదిఏమైనా సాగర్ నీరు సమృద్ధిగా అందుబాటులో వున్నా రాజకీయ కారణాలతో వైసీపీ నాయకులు ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం దుర్మార్గమని ప్రజలు విమర్శిస్తున్నారు.

## అవీ..ఇవీ..

### బలిజ సంఘ నూతన కార్యవర్గం ఎన్నిక



నూతనంగా ఎన్నికైన బలిజ సేవాసంఘం నాయకులు

కంభం, ఆగస్టు 25 : శ్రీకృష్ణ దేవ రాయ బలిజ ఉద్యోగుల సేవా సంఘం కంభం, అర్ధవీడు, బేస్త వారపేట మండలాల నూతన కమిటీ ప్రమాణ స్వీకారం ఆదివారం కంభంలో జరిగింది. సంఘం మొదటి సంవత్సర అధ్యక్షులుగా తోట కోటేశ్వరరావు, ద్వితీయ సంవత్సర అధ్యక్షులుగా సూరె ప్రసాద్, కార్యదర్శిగా పి.ఆర్.ఎల్.రఘువీర్, కోశాధికారిగా రాజశేఖర్ ప్రమాణ స్వీకారం చేశారు. 500 రూపాయల శాశ్విత సభ్యత్వంతో 3 మండలాల్లోని ప్రభుత్వ, రిటైర్డ్ ఉద్యోగులను సభ్యులుగా చేర్చుకుని ఉద్యోగేతరుల సహాయ సహకారాలతో సేవా కార్యక్రమాలు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు కాసుల పాండు, ఆకుల చక్రపాణి, తోట కోటేశ్వరరావు, ఒసిహెచ్ నరసింహులు, సుబ్బయ్య, గోవిందయ్య, తురిమెళ్ళ మాజీ సర్పంచ్ నారిశెట్టి వీరమ్మ, జెబిక్రిష్టాపురం మాజీ సర్పంచ్ శెట్లం రామకోటయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

గిద్దలూరు, ఆగస్టు 25 : కృష్ణాష్టమి వేడుకలు పలు దేవాలయాలలో వైభవంగా ప్రారంభమయ్యాయి. రాచర్ల గేటు సమీపంలోని శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానంలో మూడు రోజులపాటు జరుగనున్న కృష్ణాష్టమి వేడుకలు ఆదివారం ప్రారంభమయ్యాయి. గోపూజ, అంకురార్పణ, ధ్వజారోహణ కార్యక్రమాలు నిర్వహించారు. సామూహికంగా విష్ణుసహస్ర నామాన్ని పఠించారు. శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానం ఆవరణలో హిందూ ఆత్మీయ సమ్మేళనం ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. కృష్ణాష్టమి ప్రాముఖ్యత గురించి, కృష్ణుని చరిత్ర గురించి పలువురు వక్తలు వివరించారు. అలాగే ఓంశాంతి కార్యాలయంలో సైతం కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. మహిళలు కృష్ణునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### వాసవి వనితక్లబ్ ఆధ్వర్యంలో ప్రతిభ పరీక్ష

గిద్దలూరు, ఆగస్టు 25 : రాచర్ల మండలం చినగానిపల్లెలో వాసవి వనితా క్లబ్ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్టు నిర్వహించారు. కొప్పుల ప్రణతి, పాశం తనోజ్, నేరెళ్ల అజయ్ మొదటి మూడు స్థానాలు సాధించగా వీరికి వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ కో-ఆర్డినేటర్ మాగులూరి శ్రీకాంత్, హెచ్ఎం శివారెడ్డి బహుమతులు అందచేశారు.

### మన్‌కీబాత్ కార్యక్రమ వీక్షణ




మన్‌కీబాత్ కార్యక్రమాన్ని వీక్షిస్తున్న బీజేపీ నాయకులు

గిద్దలూరు, ఆగస్టు 25 : ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాల్గొన్న 113వ ఎపిసోడ్ మన్‌కీ బాత్ కార్య క్రమాన్ని బీజేపీ నాయకులు వీక్షించారు. దేశంలోని ప్రధాన ఘట్నాలు, ప్రధానమైన వ్యక్తుల గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ ఖాదర్‌వలిషఫి, బీజేపీ పట్టణశాఖ అధ్యక్షులు ఎ.ఉదయ్‌శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు బి.వి.రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి ఎం.రామకృష్ణ, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

### ఘనంగా బిందేశ్వరి ప్రసాద్ జయంతి

మార్కాపురం, ఆగస్టు 25: బీహార్ మాజీ ముఖ్యమంత్రి బిందేశ్వరి ప్రసాద్ 106వ జయంతి కార్యక్రమం ఆదివారం స్థానిక బీసీ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పీఎల్‌పీ యాదవ్ మాట్లాడుతూ బీసీల అభ్యున్నతికి బిందేశ్వరి ప్రసాద్ చేసిన సేవలు మరువలేనివన్నారు. ముఖ్యంగా బీసీల రిజర్వేషన్‌ల కోసం ఆయన తుది శ్వాస వరకు పోరాడారన్నారు. నేటి తరానికి ఆయన స్ఫూర్తిదాయకమన్నారు. ఈ సందర్భంగా మార్కాపురం బీసీసంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా ఎస్.అచ్చయ్య, అధ్యక్షులుగా గోసు సుబ్బారావు, కార్యదర్శిగా పురుషోత్తం, కోశాధికారిగా టీపీ వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా అబ్రహం రాజ్ కుమార్, సహాయ కార్యదర్శిగా జింకా నరసింహరావు, మరికొందరిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో బీసీ సంఘం పెద్దలు పాల్గొన్నారు.

### డేవిడ్ రాజు మృతి తీరని లోటు

• జడ్పీ మాజీ ఉపాధ్యక్షులు డాక్టరు మన్నె రవీంద్ర

ఎర్రగొండపాలెం, ఆగస్టు 25 : నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పాలపర్తి డేవిడ్‌రాజు మృతి సమాజానికి, జిల్లా ప్రజలకు తీరని లోటని జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు డాక్టరు మన్నె రవీంద్ర పేర్కొన్నారు.. డేవిడ్‌రాజు మృతిపట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. క్రియాశీలక రాజకీయాలలో ఆయన సుదీర్ఘకాలంలో టీడీపీకే సేవచేశారన్నారు. జిల్లాపరిషత్ చైర్మన్‌గా, సంతనూతలపాడు, ఎర్రగొండపాలెం ఎమ్మెల్యేగా పనిచేశారన్నారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడిగానూ కొనసాగారన్నారు. మంచి ప్రజాదరణ ఉన్న నాయకుడని, ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో 2014 నుంచి 2019 వరకుఎమ్మెల్యేగా అనేక అభివృద్ధి పనులు చేశారని రవీంద్ర కొనియాడారు. పేదప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించిన నిగర్వి అని కొనియాడారు.

### అపుస్మా నూతన కమిటీ ఎన్నిక

మార్కాపురం వన్‌టౌన్, ఆగస్టు 25: మార్కాపురం పట్టణంలోని వాసవి విద్యానికేతన్‌లో ఆదివారం మార్కాపురం నియోజకవర్గ ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (అపుస్మా) నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా కె.రంగయ్య, అధ్యక్షులుగా జి.మల్లికార్జునరెడ్డి, ఉపాధ్యాక్షులుగా పి.నారాయణ, కార్యదర్శిగా పి.ప్రకాష్‌రావు, కోశాధికారిగా పి.వి.శ్రీనివాసరావు, న్యాయసలహాదారులుగా పి.పవన్‌కుమార్, వి.నాగార్జునరెడ్డి, ఈసీ మెంబర్లుగా డి.సురేష్‌బాబు, ఎన్.శివశంకర్‌రెడ్డి, షేక్ కరిముల్లా, ఎస్.మహేష్‌లు ఎన్నికయ్యారు. వీరందరూ రెండున్నర సంవత్సరాలపాటు తమ పదవులలో కొనసాగుతారు. అనంతరం సభ్యులు మాట్లాడుతూ.. ప్రైవేట్ పాఠశాలల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

### బేస్తవారపేట తహసీల్దార్‌గా జితేంద్ర

బేస్తవారపేట, ఆగస్టు 25: బేస్తవారపేట తహసీల్దార్‌గా ఎ.జితేంద్ర కుమార్ శనివారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ ఇన్‌చార్జ్ తహసీల్దార్‌గా పనిచేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సమస్యలు, విద్యార్థుల ధ్రువీకరణ పత్రాల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామన్నారు.

## శ్మశానస్థలంలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు



అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డు

ఎర్రగొండపాలెం, ఆగస్టు 25 : ఎర్రగొండపాలెం గ్రామం పడమర వైపున సర్వే నెంబరు 600లో 2.14 ఎకరాల( రుద్రభూమి,) శ్మశాన భూమిని గ్రామానికి చెందిన ప్రవేటు వ్యక్తులు ఆక్రమించారు. అక్ర మంగా వెంచర్ వేయడంతో ఆ భూమిలో తహసీల్దారు ఆదేశాల మేరకు వీఆర్వో, సర్వేయరులు శనివారం హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ భూముల్లో ఎలాంటి అనుమతులు లేకుండా ఎవరు ఆక్రమించిన నేరం అవుతుం దని తహసీల్దారు ఎం.హరిబాబు తెలిపారు. మండలంలో ఎక్కడ ఎవరు ప్రభుత్వ భూములు ఆక్రమించిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## మోక్షగుండం వద్ద కారు బోల్తా

బేస్తవారపేట, ఆగస్టు25 : అనంతపురం -అమరావతి జాతీయ రహదారిపై బేస్త వారపేట మండలం మోక్షగుండం వద్ద కారు అదుపు తప్ప బోల్తా పడింది. బేస్తవారపేట నుంచి గిద్దలూరు వైపు కారు వెళుతుండగా, మోటార్ సైకిల్ అడ్డు వచ్చింది. దాన్ని తప్పించే క్రమంలో కారు అదుపు తప్పి పంట భూముల్లోకి దూసు కెళ్లి బోల్తాపడింది. కారు ముందు భాగం దెబ్బతింది. కారులో ప్రయాణిస్తున్న వారికి ఎటువంటి ప్రమాదం జరగలేదు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## బేస్తవారపేట ఎస్సైగా రవీంద్రరెడ్డి

బేస్తవారపేట, ఆగస్టు 25 : బేస్తవారపేట ఏస్సైగా రవీంద్ర రెడ్డి శనివారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఈయన బాపట్ల జిల్లా నుంచి ఇక్కడికి బదిలిపై వచ్చారు. గతంలో బేస్తవారపేటలో ఏస్సైగా ఈయన పనిచేశారు. ప్రజలు ఏదైన సమస్యలు ఉంటే నేరుగా తనకు ఫోన్‌ద్వారా కాని పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయవచ్చునని వెంటనే స్పందిస్తామని అన్నారు.

## ఎస్సైని కలిసిన మైనార్టీ సెల్ నాయకులు

పెద్ద దోర్నాల, ఆగస్టు 25: దోర్నాలలో నూతనంగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన ఎస్సై వి.మహేష్‌ను పలువురు రాజకీయ నాయకులు ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ క్రమంలో టీడీపీ ఒంగోలు పార్లమెంటు మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు షేక్ సమ్మద్‌బాష, పట్టణఅధ్యక్షుడు నాగెళ్ల సత్యనారాయణ, గంటవానిపల్లె టీడీపీ నాయకులు తోట కిట్టయ్య, సింగా పోల్‌రాజు, ఏజేగేల్, జనసేన నాయకులు కోటేశ్వరరావు తదితరులు కలిసి శాలువాతో సత్కరించారు.

## మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

• ఎంపీడీవో నరసింహులు




ర్యాలీ నిర్వహిస్తున్న మహిళలు

తర్లుపాడు, ఆగస్టు 25: మహిళలు జీవనోపాధుల ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఎంపీడీవో ఎస్.నరసింహులు పిలుపునిచ్చారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గ్రామసంఘాల వీవోఏలు, మండల సమాఖ్య ఆకృతి వీడీలకు జీవనోపాధులపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ప్రధానమంత్రి లైవ్ ప్రోగ్రామ్‌ను వీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో నరసింహులు మాట్లాడుతూ జీవనోపాధి ఏర్పాటు చేసుకొని వారి జీవన విధానంలో మార్పు తీసుకు వచ్చే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. పేదరికంలో ఉన్న ప్రతివారిని సంఘ సభ్యులుగా చేర్చి బ్యాంకుల ద్వారా రుణాలను అందించి జీవనోపాధిని పెంపొందించనున్నట్లు తెలిపారు. గ్రామస్థాయిలో సీఆర్‌పీలు ఇదే లక్ష్యంతో పనిచేయాలని సూచించారు. ఈ నెలలో బ్యాంకు ద్వారా రుణాలు పొందిన 14 సంఘాలకు రూ.1.65కోట్ల విలువైన చెక్కులను ఎంపీడీవో నరసింహులు సీఆర్‌పీలకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఏపీఎం డి.పిచ్చయ్య, మండల సమాఖ్య కార్యదర్శి రత్నమ్మ, సీసీలు సాయిలు, శ్రీదేవి, బీవోఏలు, మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నలుగురు జూదరుల అరెస్టు

కొమరోలు, ఆగస్టు 25: మండలంలోని ఇడమకల్లు గ్రామసమీపంలో పేకాట ఆడుతున్న నలుగురిని అరెస్టుచేసి వారి నుంచి రూ.9500లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై మధుసుధన్‌రావు తెలిపారు. ఇడమకల్లు గ్రామ సమీపంలోని వ్యవసాయ పొలాల్లో పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో ఎస్సై, వారి సిబ్బందితో కలసి సోదాలు నిర్వహించి జూదరులను పట్టుకున్నట్లు తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసుకుని నిందితులను గిద్దలూరు కోర్టులో హాజరు పర్చనున్నట్లు ఎస్సై తెలిపారు.

## మురుగుకూపాలుగా మారిన రహదారులు

• పట్టించుకోని పంచాయతీ అధికారులు • రోగాలబారిన పడుతున్న ప్రజలు

కంభం, ఆగస్టు 25 : మండల కేంద్రంతో పాటు మేజర్ పంచాయతీలైన కందులాపురం, రావిపాడు, జంగంగుంట్లతోపాటు ప్రధాన రహదారులు డంపింగ్ యార్డులుగా మారాయి. రహదారుల పక్కనే చెత్తాచెదారాలతో పాటు ఇతర వ్యర్థ పదార్థాలు పడవేస్తుండడంతో కుళ్లిన వ్యర్థాల నుంచి వచ్చే దుర్వాసనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనికితోడు ప్రధాన రహదారులకు ఇరువైపులా డ్రైనేజీ కాలువలు లేకపోవడంతో ఇళ్లలోని నీరంతా రోడ్లపైనే నిలుస్తోంది. దీంతో చిన్నపాటి వర్షం కురిసినా వర్షం నీరు వెళ్లే దారి లేక రహదారులపైనే నిలువడంతో నడిచి వెళ్లాల్సి వస్తోంది. దీంతో వృద్ధులు, విద్యార్థులు, మహిళలు పట్టు తప్పి పడిపోతున్నారు. ఇంత జరుగుతున్నా పారిశుధ్యంపై దృష్టి సారించాల్సిన పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు పట్టించు కోకపోవడంపై ప్రజల నుంచి తీవ్ర విమర్శలు వస్తున్నాయి. దీంతో దోమలు వ్యాప్తి చెంది ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడుతున్నారు. జ్వరాలు ఎక్కువై ప్రభుత్వ, ప్రైవేటు వైద్యశాలల్లో చికిత్స పొందుతున్నారు. మండలంలోని కొన్ని గ్రామాలలో డంపింగ్‌యార్డులు ఉన్నా అలంకార ప్రాయంగా మారాయి. చెత్తను రోడ్ల పక్కనే పడవేస్తున్నారు. దీంతో ఆయా ప్రాంతాల్లో తిరిగే వారు ముక్కులు మూసుకుని నడవాల్సి వస్తోంది. కంభం నుంచి వెళ్లే ప్రధాన రహదారుల వెంట వ్యర్థాలను పడవేస్తున్నారు. వైసీపీ పాలన పోయిన కూటమి ప్రభుత్వం వచ్చినా పాలకులలో గాని, అధికారులలో గాని మార్పు రాకపోవడంపై ప్రజలు విమర్శిస్తున్నారు.



రోడ్డుపైనే ప్రవహిస్తున్న మురుగు



జ్వరాలబారిన పడి చికిత్స పొందుతున్న ప్రజలు

## నాగరాజుకు పరామర్శ

పుల్లలచెరువు, ఆగస్టు 25: పల్నాడు జిల్లా వినుకొండ మండలం నీలగంగవరం సమీపంలో మోటరు సైకిల్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న పుల్లలచెరువుకు చెందిన తెలుగునాడు స్టూడెంట్‌రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వేముల నాగరాజును వైపాలెం టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు పరామర్శించారు. నర్సారావుపేటలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్న నాగరాజును ఆదివారం టీడీపీ నాయకులతో కలిసి పరామర్శించారు. నాగరాజు కుటుంబ సభ్యులను పరామర్శించారు. వైద్యానికి అయ్యే ఖర్చును, పార్టీ, ప్రభుత్వం ద్వారా భరిస్తుంద న్నారు. ఈ విషయాన్ని, సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి పార్టీ తరఫున సాయం అందజేస్తామ న్నారు. ఆయన వెంట టీడీపీ మండల అధ్యక్షుడు పయ్యావుల ప్రసాద్, మండల నాయకులు కాకర్ల కోటయ్య, తదితరులు వున్నారు.



నాగరాజును పరామర్శిస్తున్న ఎరిక్షన్‌బాబు

## కరాటేతో ఆత్మవిశ్వాసం



సాధించిన బెల్ట్, పత్రాలతో విద్యార్థులు

మార్కాపురం వన్‌టౌన్, ఆగస్టు 25: కరాటేతో ఆత్మరక్షణతో పాటు ఆత్మవిశ్వాసం పెరుగుతోందని జూనియర్ సివిల్ న్యాయాధికారి జె.కిషోర్ కుమార్ అన్నారు. స్థానిక పూలసుబ్బయ్య భవన్‌లో ఆదివారం ఎంఎస్.స్పోర్ట్స్ కరాటే స్కూల్ విద్యార్థులకు చీఫ్ ఎగ్జామినర్ మారంరెడ్డి శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన కరాటే బెల్ట్ టెస్ట్ నిర్వహించారు. కార్యక్రమంలో బ్రౌన్‌బెల్టు నుంచి బ్లాక్ బెల్ట్‌కు ఎస్‌కే జ్యయసిద్దికి(మహిళ), ఎస్‌కే యాసిన్ బాషా, ఎస్‌కే షాకీర్ బాషా, జేకేఎసీ భార్గవ్, ఎమ్.తేజవర్ధన్, ఎస్.చరణ్‌కుమార్, జె.వెంకట హరిలు ప్రమోట్ అయ్యారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు జూనియర్ సివిల్ న్యాయాధికారి కిషోర్‌కుమార్ చేతుల మీదుగా బ్లాక్ బెల్ట్‌లు, సర్టిఫికెట్‌లు ప్రదానం చేశారు. కార్యక్రమంలో కరాటే స్కూల్ సీనియర్ ఇన్‌స్పెక్టర్ తోట ప్రసాద్ పాల్గొన్నారు.

## వైభవంగా సైదుమియా స్వామివార్ల జాతర

• ఎడ్లబలప్రదర్శన పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తుముల



పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

గిద్దలూరు టౌన్, ఆగస్టు 25 : మండలంలోని ముండ్లపాడు గ్రామంలో సైదుమియా స్వామి వార్ల 40 రోజుల జాతర వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి పాల్గొని దర్గాలో ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన ఎడ్ల బలప్రదర్శన పోటీలను ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా వివిధ గ్రామాల నుంచి భక్తులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు బుడత మధుసూదన్, స్థానిక టీడీపీ నాయకులు కడడియం శేషగిరి, తదితరులు పాల్గొన్నారు.

## పోలేరమ్మకు ఆదివారం పూజలు

మార్కాపురం వన్‌టౌన్, ఆగస్టు 25: పట్టణ శివారులలో వెలసిన అల్లూరి పోలేరమ్మ ఆలయంలో ఆదివారం అమ్మవారికి జాతర వైభవంగా నిర్వహించారు. అర్చకులు అమ్మవారిని నిమ్మకాయ దండలు, వివిధ పుష్పమాలలతో అలంకరించారు. మహిళలు పొంగళ్లు వండి నైవేద్యం సమర్పించి నాగుల పుట్టలో పాలు పోశారు. ఈవో ఈదుల చెన్నకేశవరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

## పొదిలిలో పారిశుధ్య నిర్వహణకు మహర్దశ

పొదిలి, ఆగస్టు 25 : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి సారథ్యంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం పారిశుధ్య నిర్వహణకు పెద్దపీట వేస్తోంది. రెండు దశాబ్దాల్లో ఎన్నడూ లేనివిధంగా పొదిలి పట్టణంలో పారిశుధ్య నిర్వహణకు రూ.28లక్షల ప్రత్యేక నిధులు మంజూరు చేసింది. గతంలో కేవలం పారిశుధ్య కార్మికులతో నిర్వహణా పనులు చేపడుతున్నప్పటికీ, పూర్తిస్థాయిలో డ్రైనేజ్ వ్యవస్థను ప్రక్షాళన చేయలేకపోయారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత పొదిలి పట్టణానికి వచ్చిన రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి దృష్టికి పట్టణంలో నెలకొన్న పారిశుధ్య పరిస్థితులపై స్థానిక నాయకులు వివరించారు. ఎక్కడ మురుగు అక్కడ తాండవిస్తూ దోమలు విలయ తాండవం చేయడంతోపాటు విషజ్వరాలు ప్రబలి ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని వారు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. దీంతో స్థానిక శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, మున్సిపల్‌శాఖ మంత్రి పి నారాయణల చొరవతో పొదిలి నగరపాలక సంస్థకు 28లక్షల నిధులు మంజూరు అయ్యాయి. తొలిదశలో రూ. 20 లక్షలతో దీర్ఘకాలంగా అపరిష్కృతంగా మట్టి, చెట్లతో నిండుకున్న మట్టిని తొలగించే పనులు సాగుతున్నాయి. ఉన్న పొదిలి పెద్దచెరువు అలుగువాగు, పెద్ద బస్టాండ్ లోని పీతులురు వాగు ప్రక్షాళనకు అధికారులు చర్యలు చేపట్టారు. పట్టణంలోని మురుగునీరు ప్రవహించే ఈ రెండు ప్రధాన వనరులను అభివృద్ధి చేస్తున్నారు. ముందుగా చిట్టడవులను తలపించే చిల్లచెట్లను తొలగిస్తూ కాలువలో పేరుకుపోయిన మురుగును ఎక్స్‌కవేటర్ ద్వారా శుభ్రపరిచారు. దీంతో తోళ్లమడుగు వరకు మురుగు నీరు సవ్యంగా పారేలా అవరోధాలను తొలగించారు. రెండవ దశలో పట్టణంలోని డ్రైనేజ్ వ్యవస్థను పూర్తిస్థాయిలో పేరుకుపోయిన మురుగును తొలగించేందుకు చర్యలు తీసుకోనున్నారు. సైడు కాలవలను ఆక్రమించి దుకాణదారులు వేసుకున్న రాళ్ల పైకప్పులను తొలగించి కాలవలను ప్రక్షాళన చేసేందుకు అధికారులు సమాయత్తమౌతున్నారు. కాలవలు, నాళాలను ఆక్రమించుకొని నిర్మించిన కట్టడాలను తొలగించపోతే మురుగునీటి పారుదల వ్యవస్థ మెరుగు పడదని పట్టణ ప్రజలు అంటున్నారు. పనులను నిరంతరం మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నారు. పూర్తిస్థాయిలో డ్రైనేజ్ వ్యవస్థ మెరుగుపడితే దోమల బెడద తగ్గడంతో విష జ్వరాలు, అంటురోగాలను నివారించవచ్చని స్థానికులు పేర్కొంటున్నారు. మొత్తంమీద పట్టణంలో పారిశుధ్య నిర్వహణకు పెద్దఎత్తున నిధులు మంజూరుకావడం ప్రణాళిక బద్ధంగా పనులు జరుగుతుండడంపై పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే మలిదశలో శివారుప్రాంతాల కాలనీలపై దృష్టిసారించాలని ప్రజలు కోరుతున్నారు.



పొదిలి పెద్దచెరువు అలుగువాగు పూడికతీయించిన అధికారులు

# అక్రమ లేఅవుట్లపై చర్యలేవీ!

» ఉదాసీన వైఖరి అవలంబిస్తున్న అధికారులు
» కూటమి ప్రభుత్వం రాకతో కదలిక
» దర్శిలో అనుమతిలేనివి గుర్తింపు

దర్శి, ఆగస్టు 25: దర్శి ప్రాంతంలో అక్రమ లేఅవుట్లు విచ్చలవిడిగా వెలిశాయి. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో వేసిన వీటిపై ఎప్పుడు చర్యలు తీసుకుంటారోనని ప్రజలు ఎదురుచూస్తున్నారు. కొంతమంది అప్పటి అధికార పార్టీ అండతో నామమాత్రపు అనుమతులు కూడా లేకుండా లేఅవుట్లు వేసి విక్రయించారు. కనీసం కన్వర్షన్ కూడా తీసుకోకుండా విక్రయించి రిజిస్ట్రేషన్లు చేశారు. దర్శి పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో కూడా అక్రమ వెంచర్లు పుట్టగొడుగుల్లా వేశారు. పట్టణంలో సుమారు 30 వెంచర్లు అనుమతులు లేకుండా వేసినట్లు అధికారులు గుర్తించారు. దర్శి-పొదిలి రోడ్డులో ఒక లేఅవుట్‌ను హైపవర్ విద్యుత్ లైన్ కింద వేశారు. దర్శి పట్టణంలో ప్రభుత్వ భూములను కలుపుకొని లేఅవుట్లు వేసి ప్లాట్లు విక్రయించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎవరు ఎలా వెంచర్లు వేసుకున్నప్పటికీ పట్టించుకున్న నాథుడు లేడు. ఆపార్టీ నాయకుల అండదండలతో అక్రమార్కులు లేఅవుట్లు వేసినందున ఆ సమయంలో అధికారులు కూడా సహకరించారు.

టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావటంతో అక్రమ లేఅవుట్లపై చర్యలకు ఉపక్రమిస్తున్నారు. దీంతో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెత్తుతున్నాయి. దర్శి పట్టణంతో పాటు రాజంపల్లి, లంకోజనపల్లి గ్రామాల్లో అక్రమ లేఅవుట్లు వేసి విక్రయించారు. కనీస అనుమతులు లేకపోయినప్పటికీ యథేచ్ఛగా నిర్మాణాలు కూడా చేశారు. నూతన ప్రభుత్వం ఆదేశాలతో అధికారులు అక్రమ లేఅవుట్ల వివరాలను సేకరిస్తున్నారు. దర్శి పట్టణంలో వేసిన అక్రమ వెంచర్ల జాబితాను ఇప్పటికే సిద్ధం చేశారు. గ్రామీణ ప్రాంతాల వెంచర్లపైనా దృష్టి సారిస్తున్నారు. అక్రమ వెంచర్లల్లో కలుపుకున్న ప్రభుత్వ భూములను వెలికితీస్తే కోట్లాది రూపాయల విలువైన స్థలాలు బయటపడే అవకాశం ఉంది. రెవెన్యూ అధికారులు ప్రభుత్వ స్థలాల ఆక్రమణలను గుర్తిస్తున్నారు. నగర పంచాయతీ అధికారులు అక్రమ లేఅవుట్లను గుర్తించి జాబితాను సిద్ధం చేశారు. ఇరుశాఖల అధికారులు అక్రమ లేఅవుట్లపై దృష్టి సారించటంతో అక్రమార్కులు ఆందోళన చెందు తున్నారు.



విద్యుత్ హైపవర్ లైన్ కింద వేసిన లేఅవుట్



అనుమతి లేకుండా వేసిన వెంచర్‌లో నిర్మాణాలు

**అక్రమ లేఅవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేయొద్దు!**

అక్రమ లేఅవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని దర్శి నగర పంచాయతీ కమిషనర్ మహేశ్వరరావు హెచ్చరించారు. దర్శి పట్టణంలో 1017/4బి, 755/2ఏ, 762/1, 762/2, 762/2ఏ, 762/3, 813/2, 813/5, 245, 265/2, 265/1, 749/3, 754, 756/3, 753/2,4, 754/2,3, 3ఏ, 4,4ఏ, 746/1,2,3,4, 744/1, 2, 516/1, 442/4, 407/2, 347/2, 372, 375/1, 374/4,6, 346/1, ఏ1, 507/2బి, 2సి, 4సి, 506/2బి, 514/1, 327/4, 2సి, 466/1, 341/1,3,4,5, 342/4, 5, 345, 456/1, 2, 475/1సి2, 189 సర్వే నెంబర్లల్లో అక్రమ లేఅవుట్లు వేసినట్లు గుర్తించినట్లు ఆయన వివరించారు. ఈ లేఅవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేయటం చట్ట విరుద్ధమని చెప్పారు. ఈ స్థలాలపై రిజిస్ట్రేషన్లు కూడా నిలుపుదల చేసినట్లు కమిషనర్ తెలిపారు.

## గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



విశేష అలంకరణలో గంగమ్మ తల్లి

తాళ్లూరు, ఆగస్టు 25: అత్యంతపవిత్ర పుణ్యక్షేత్రంగా వెలుగొందుతూ భక్తుల కోర్కెలు తీరుస్తున్న సోమవరప్పాడు పరిధిలోని గుంటిగంగ సన్నిధిలో ఆదివారం గుంటి గంగాభవానీ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన దర్శి డీఎస్పీ బి.లక్ష్మీనారాయణ గంగమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. దేవదాయ శాఖ ఈవో కార్తీక్, ఆలయ సిబ్బంది డీఎస్పీని దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. జిల్లా నలుమూలల నుంచి భక్తులు అధికసంఖ్యలో వచ్చి గంగమ్మ తల్లికి పొంగళ్లు పెట్టి కరుణించమని వేడుకున్నారు. ఆలయబ్రాహ్మణ అర్చకులు ఎస్.కామేశ్వరశర్మ, పూజారులు ప్రకాశ్‌రావు, బాలరాజు అమ్మవారికి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఈవో కార్తీక్, ఆలయ కమిటీ ఛైర్మన్ కొసనా గురుబ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు.

### భక్తిశ్రద్ధలతో పోలేరమ్మకు పొంగళ్లు

పామూరు, ఆగస్టు 25: పట్టణంలో ఆదివారం పోలేరమ్మ తిరునాళ్ల వైభవంగా జరిగింది. ముందుగా గ్రామంలో గ్రామోత్సవం నిర్వహించి పసుపు, కుంకుమతో పూజలు చేసి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. అనంతరం గ్రామ పెదకాపు మోపూరి రఘునాథ రెడ్డి ఇంటి వద్ద నుంచి పొంగళ్లను దేవస్థానం వద్దకు తీసుకువచ్చారు. పోలేరమ్మ గుడి చుట్టూ ప్రదర్శనలు చేసి పొంగళ్లను నైవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించుకొన్నారు. తదనంతరం శాంతి పూజలు నిర్వహించారు.

ఈ వేడుకల్లో టీడీపీ మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, యారవ శ్రీనివాసులు, సయ్యద్ అమీర్‌బాబు, డీవీ మనోహర్, ఎస్.నారాయణ, ఇర్రి కోటిరెడ్డి, ఖాజారహంతుల్లా, పిడుగు శ్రీనివాసులు, ఓగూరి నరసింహారావు, వైవీ సాయికిరణ్, బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ కేవీ రమణయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమాల్లో దేవస్థాన కమిటీ ఛైర్మన్లు గుత్తి వెంకటరాజ, కె.బాలగుర్నాథం, గుర్రం వెంకటేశ్వర్లు, వరికూటి చిరంజీవి, రాగిపాటి సుధాకర్, పసుపులేటి రఘురామ్, ఇర్రి వెంకట్‌రెడ్డి, పిక్కిలి మస్తానయ్య, తదితరులు పాల్గొన్నారు.

### నారాయణస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో నారాయణస్వామి

సీఎస్‌పురం(పామూరు), ఆగస్టు 25: సీఎస్‌పురం మండలం మిట్టపాలెం శ్రీ నారాయణస్వామి దేవస్థానంలో ఆదివారం భక్తులు ప్రత్యేకపూజలు చేశారు. నారాయణస్వామి మూలవిరాట్‌కు అర్చకులు అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక అలంకరణ చేశారు. గుడిచుట్టూ ప్రదర్శనలు చేసి స్వామివార్లకు నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకొన్నారు. గోశాలలోని గోవులకు పూజలు నిర్వహించి నైవేద్యాన్ని భక్తులకు పంచిపెట్టారు. కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షుడు కొమ్మినేని పెదఆదినారాయణ, ఈవో శ్రీగిరిరాజు నరసింహబాబు, తదితరులు పాల్గొన్నారు.

### శాఖాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

పామూరు, ఆగస్టు 25: సంపూర్ణ ఆరోగ్యానికి శాఖాహారం మేలని విశాఖపట్నంకు చెందిన సీనియర్ పిరమిడ్ మాస్టర్లు నాగలక్ష్మి, విజయలక్ష్మి సూచించారు. స్థానిక పిరమిడ్ ధ్యాన కేంద్రంలో పత్రీజీ మహిళా మౌనధ్యాన జ్ఞానయాగం కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మనిషిలో ప్రశాంతత పెరిగేకొద్దీ విజయాలు, శక్తి సామర్థ్యాలు పెరుగుతాయన్నారు. మనశ్శాంతి పొందాలంటే మనస్సును సాత్వికగుణంతో ఉంచుకోనేందుకు ధ్యానంతోనే సాధ్యమవుతుందన్నారు. నిత్యం ధ్యానం చేయడంవల్ల మానసిక వికాశం కలుగుతుందని చెప్పారు. అనంతరం మాస్టర్లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పందిటి అల్లురయ్య, తిరుపతిరెడ్డి, సౌభాగ్యం, గుత్తి రమణయ్య, కె.ప్రభాకర్, వాణి, దుర్గ, రాజేశ్వరి, మస్తానమ్మ, అనసూయ, తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయ సమస్యలపై యూటీఎఫ్ నిరంతరపోరు





రన్నింగ్ పోటీలో పాల్గొన్న ఉపాధ్యాయులు

కనిగిరి ఆగస్టు 25: ఉపాధ్యాయుల సమస్యలపై యూటీఎఫ్ నిరంతరం పోరాటం చేస్తుందని ఆసంఘం సీనియర్ నాయకుడు మీగడ వెంకటేశ్వరరెడ్డి అన్నారు. యూటీఎఫ్ సర్వోత్సవ సంబరాల్లో భాగంగా స్థానిక ప్రభుత్వ హైస్కూల్‌లో ఆదివారం క్రీడా పోటీలు జరిగాయి. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్య పరిష్కారానికి యూటీఎఫ్ ఎనలేని కృషి చేస్తుందని చెప్పారు. ఉపాధ్యాయ వ్యవస్థను ప్రభుత్వాలు నిర్వీర్యం చేసేందుకు చేసిన ప్రయత్నాలను తిప్పికొట్టిన సందర్భాలు ఎన్నో ఉన్నాయన్నారు. ఎంతో సుదీర్ఘ చరిత్ర కలిగిన యూటీఎఫ్ సర్వోత్సవాలు జరుపుకోవటం వెనుక ఎంతోమంది కృషి ఉందన్నారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులు త్రోబాల్, రన్నింగ్ వంటి క్రీడాపోటీల్లో పాల్గొన్నారు. పోటీల్లో గెలుపొందిన ఉపాధ్యాయులకు బహుమతులు అందచేశారు.

ఈ కార్యక్రమాన్ని యూటీఎఫ్ జిల్లా క్రీడావిభాగం కన్వీనర్ షేక్ అబ్దుల్‌హై ప్రారంభించగా, రాష్ట్ర మహిళా కార్యదర్శి ఉమామహేశ్వరి, సీనియర్ నాయకులు కృష్ణమూర్తి, జిల్లా కార్యదర్శులు టి.రమణారెడ్డి, ఖాజారహంతుల్లా, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.రాము, తదితరులు పాల్గొన్నారు.

### కంది పైరును దున్నేశారంటూ ఫిర్యాదు



కంది పైరును ధ్వంసం చేసిన పొలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

పీసీపల్లి, ఆగస్టు 25: తమ పొలంలో సాగుచేసిన కందిపైరును ధ్వంసం చేశారంటూ గుదేవారిపాలెంకు చెందిన ఇద్దరు రైతులు పీసీపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గుదేవారిపాలెం పంచాయతీకి చెందిన గుదే సుబ్బారావు సర్వే నెంబరు 629, అదే గ్రామానికి చెందిన గుదే ఆదినారాయణ సర్వే నెంబరు 628/1లో గల తమ పొలాల్లో కంది పైరును సాగుచేశారు. అదే గ్రామానికి చెందిన గొర్లపాటి చినకోటేశ్వరరావు అనే వ్యక్తి తాము సాగుచేసిన పొలంలోకి అక్రమంగా ప్రవేశించి డోజర్‌తో కందిపైరును ధ్వంసం చేశాడంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పీసీపల్లి పోలీసులు ధ్వంసమైన పొలాన్ని ఆదివారం పరిశీలించారు. అనంతరం బాధిత రైతులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

### పగలే వెన్నెల

పీసీపల్లి, ఆగస్టు 25: మండలంలోని పలు గ్రామాల్లో శనివారం పగలు కూడా వీధిలైట్లు వెలుగుతూనే ఉన్నాయి. పీసీపల్లి పంచాయతీలోని పడమటిపల్లి, చవిటిపల్లి, కమ్మవారిపల్లి, మాచర్లవారిపల్లి గ్రామాల్లో వీధిలైట్లు పగలు కూడా వెలుగుతూనే ఉన్నాయి. సంబంధిత అధికారులు స్పందించి పగటిపూట వీధి దీపాలు వెలగకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# మరో ఇద్దరి మృతదేహాలు లభ్యం



మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



సాగర్ కాలువ నీటిలో తేలుతున్న మణికంఠారెడ్డి మృతదేహం

దర్శి, ఆగస్టు 25: సాగర్ కాలువలో ఆదివారం మరో ఇద్దరు విద్యార్థుల మృతదేహాలు లభ్యమయ్యాయి. ముగ్గురు విద్యార్థులు శనివారం ఈతకు వెళ్లి కాలువలో గల్లంతైన విషయం తెలిసిందే. అందులో కొత్తపల్లికి చెందిన పోతిరెడ్డి లోకేష్‌రెడ్డి మృతదేహం శనివారమే లభ్యమైంది. మరో ఇద్దరు బత్తుల మణికంఠారెడ్డి, కిరణ్‌కుమార్ రెడ్డి మృతదేహాలు ఆదివారం లభ్యమయ్యాయి. గజ ఈతగాళ్లు, అధికారులు పడవల ద్వారా సాగర్ కాలువలో వెతుకుతుండగా మధ్యాహ్నం మణికంఠారెడ్డి మృతదేహం నీటిలో తేలుతూ కనిపించింది. సాయంత్రం కుందూరు కిరణ్‌కుమార్‌రెడ్డి మృత దేహం లభ్యమైంది.

సాగర్ కాలువలో ఈతకు వెళ్లి మృతిచెందిన విద్యార్థుల మృతదేహాలకు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆదివారం నివాళులర్పించారు. దురదృష్టకర సంఘటన పట్ల ఆమె దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు తల్లిదండ్రులు, కుటుంబసభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని కోరారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం నుంచి సహాయం అందించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. అలాగే, సీపీఎం నాయకులు టి.రంగారావు, ఎస్.వెంకటేశ్వర్లు తదితరులు మృతదేహాలను సందర్శించి నివాళులర్పించారు.

# దేవస్థాన భూమిలో అక్రమంగా ఫెన్సింగ్ రాళ్లు

» పోలీసు స్టేషన్‌లో ఈవో ఫిర్యాదు

పామూరు, ఆగస్టు 25: పామూరు శ్రీమదనవేణుగోపాలస్వామి దేవస్థానానికి చెందిన భూమిలో ఆదివారం కొందరు అక్రమంగా ఫెన్సింగ్ వేశారు. పామూరుకు చెందినవీరు యంత్రాలతో హెచ్చరిక బోర్డును తొలగించి భూమిని చదునుచేసి చుట్టూ ఫెన్సింగ్ రాళ్లతో హద్దులు ఏర్పాటుచేశారు. ఈవిషయంపై దేవదాయ శాఖ ఈవో శ్రీగిరిరాజు నరసింహబాబు వరికుంటపాడు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదుచేశారు. పామూరు దేవస్థానానికి చెందిన సర్వే నెంబర్ 76/1లో గల 6.06 సెంట్ల భూమి నెల్లూరు జిల్లా వరికుంటపాడు మండలం వేంపాడు రెవెన్యూ పరిధిలో ఉంది. ఈభూమికి సంబంధించి ఆక్రమణదారులకు, దేవస్థానం మధ్య వివాదం ఉంది. ఇటీవల నెల్లూరు జిల్లా జేసీ రెవెన్యూ కోర్టులో ఇరువర్గాల వాదనలు అనంతరం ఈ భూమి దేవస్థానానికి సంబంధించినదిగా వెల్లడించారు. దాంతో ప్రయివేట్ వ్యక్తులు హైకోర్టును ఆశ్రయిచ్చి స్టే తీసుకొచ్చారు. తీర్పు వచ్చేవరకు ఇరువర్గాల వారు భూమిల్లోకి వెళ్లవద్దని స్టేలో పేర్కొన్నారు. కోర్టు ఆదేశాలను ధిక్కరిస్తూ ప్రయివేట్ వ్యక్తులు ఆదివారం భూమిలోకి ప్రవేశించి యంత్రాలతో భూమిలో ఉన్న చెట్లను తొలగించి చదును చేసి ఫెన్సింగ్ వేశారంటూ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఈవో తెలిపారు.



దేవస్థాన భూమిని చదునుచేసి ఏర్పాటుచేసిన ఫెన్సింగ్ రాళ్లు

# కనిగిరిలో ట్రాఫిక్ కష్టాలు

» భారీ వాహనాలతో ఇబ్బందులు

కనిగిరి ఆగస్టు 25: కనిగిరి పట్టణంలో ట్రాఫిక్ సమస్య వేధిస్తుంది. ఈ సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర ఆదేశాలతో పోలీసుశాఖ ఒన్‌వేతో పాటు పార్కింగ్ వంటి చర్యలు చేపట్టారు. రోడ్డుపక్క ఫుట్‌పాత్ ఆక్రమణల చర్యలు చేపట్టారు. అయినా ట్రాఫిక్ సమస్య వెంటాడుతూనే ఉంది. పట్టణంలో రోడ్డు ఆక్రమణల తొలగింపులో అధికారులు వెనుకంజ వేశారు. దీంతో ట్రాఫిక్ సమస్య పూర్తిగా పరిష్కారం కాలేదు. ఇంకోపక్క పట్టణంలోకి పగటి వేళల్లో కూడా భారీ వాహనాలు రావటంతో ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమౌతుంది. ఇరుకు రోడ్లలో భారీ వాహనాలు రావటంతో పాటు మలుపులు తిరిగే సమయంలో ఇబ్బందిగా మారుతుంది.



బసవయ్యసెంటర్ వద్ద భారీ వాహనం మలుపు తిప్పే క్రమంలో నిలిచిపోయిన ట్రాఫిక్



గార్లపేట రోడ్డు మలుపు వద్ద భారీ వాహనంతో నిలిచిపోయిన ట్రాఫిక్

భారీ వాహనాలకు పగటిపూట ప్రవేశం నిలిపివేస్తే కొంత ట్రాఫిక్ సమస్య తగ్గుతుంది. ఉదయం 7 నుంచి 8 గంటల వరకు పట్టణంలోని ప్రయివేటు స్కూల్స్ వాహనాల రాకపోకలు పెరిగాయి. కనిగిరి చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రయివేటు స్కూల్ బస్సులు విద్యార్థులను తీసుకువచ్చి సాయంత్రం తీసుకువెళ్ళేక్రమంలో ట్రాఫిక్ మరింత సమస్యగా మారింది. ఆ సమయాల్లో పోలీసులు నియంత్రణ చేయలేని పరిస్థితి ఏర్పడుతుంది. ఇప్పటికైనా సంబంధిత తగు చర్యలు తీసుకొని ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

# అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి

» డీఎస్పీ లక్ష్మీనారాయణ



పోలీస్ స్టేషన్ గదులను పరిశీలిస్తున్న డీఎస్పీ లక్ష్మీనారాయణ

తాళ్లూరు, ఆగస్టు 25: గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్టు దర్శి డీఎస్పీ బి.లక్ష్మీనారాయణ అన్నారు. ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి శాంతి భద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నట్టు చెప్పారు. జూదాలు, పేకాట నిర్వహించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవటంలో వెనుకాడబోమన్నారు. ప్రజలు కూడా పోలీస్ శాఖకు సహకరించి గ్రామాల్లో ప్రశాంతతకు భంగం కలగకుండా చూడాలన్నారు. పోలీస్ స్టేషన్‌లోని అన్ని గదులను పరిశీలించారు. కేసుల పురోగతిపై ఆరా తీశారు. రికార్డులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఎస్సై ఎస్.మల్లికార్జునరావు, ఏఎస్సై మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

### ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే కఠినచర్యలు

తాళ్లూరు, ఆగస్టు 25: రోడ్లపై వాహనాలను అడ్డదిడ్డంగా నిలబెట్టి ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ మల్లికార్జునరావు హెచ్చరించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆయన తూర్పుగంగవరం గ్రామంలో ట్రాఫిక్ నియంత్రణపై దృష్టి సారించారు. రోడ్డుపై వాహనాలు నిలిపిన వాహనదారులకు ఆదివారం కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు తమ వాహనాలను రోడ్లపై నిలపరాదన్నారు. గ్రామంలో దుకాణాల వద్దకు వచ్చే వాహనచోదకులు దుకాణాల ముందు రోడ్లపై వాహనాలు నిలిపటం వల్ల ట్రాఫిక్‌కు ఇబ్బందిగా ఉంటుందన్నారు. వ్యాపారస్తులు కూడా సైడ్ కాలువలు దాటి తమ బంకులను, తోపుడుబండ్లను నిలుపరాదన్నారు. సైడుకాలువలు దాటి ముందుకు వస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు. వ్యాపారస్తులు, వాహనదారులు పోలీస్‌శాఖకు సహకరించాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తూర్పుగంగవరంలోని దర్శి రోడ్డు నుంచి చీమకుర్తి రోడ్డు వరకు సిబ్బందితో కలిసి తిరిగి రోడ్లపై అడ్డదిడ్డంగా వాహనాలు నిలిపిన వాహనదారులకు ఎస్ఐ కౌన్సెలింగ్ ఇచ్చారు.



వాహనదారులకు కౌన్సెలింగ్ ఇస్తున్న ఎస్ఐ మల్లికార్జునరావు

### డేవిడ్‌రాజు మృతి బాధాకరం

కనిగిరి ఆగస్టు 25: మాజీ ఎమ్మెల్యే డేవిడ్‌రాజు మృతి బాధాకరమని మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి పేర్కొన్నారు. ఈసందర్భంగా డేవిడ్‌రాజుతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. సంతనూతలపాడు, ఎర్రగొండపాలెం ఎమ్మెల్యేగా ఆయన విశేష సేవలందించారన్నారు. మృదు స్వభావి, మంచి మనిషి మృతి చెందటం ఎంతో బాధగా ఉందన్నారు. ఆదివారం హైద్రాబాద్‌లో ఆయన మృతి చెందిన విషయం కలచివేసిందన్నారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. డేవిడ్‌రాజు కుటుంబసభ్యులు ధైర్యంగా ఉండాలని పేర్కొన్నారు.

### యోగా శిక్షకులకు దరఖాస్తుల ఆహ్వానం

తాళ్లూరు, ఆగస్టు 25: మన్నేపల్లి ప్రభుత్వ వైద్యశాల, ఆయుష్ ఆరోగ్య మందిరంలో యోగా శిక్షకులుగా పనిచేసేందుకు దరఖాస్తు చేసుకోవాలని మన్నేపల్లి హోమియో వైద్యురాలు కేవీ శిరీష్ ఆదివారం తెలిపారు. ఎంఎస్సీ యోగా, పీజీ డిప్లోమా ఇన్‌యోగా, డిప్లోమా ఇన్‌యోగా, యోగాలో అనుభవం ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

ఆసక్తి గల స్త్రీ, పురుషులు దరఖాస్తులను స్థానిక మన్నేపల్లి వైద్యశాలలో అందజేయాలన్నారు. ఈనెల 29న మన్నేపల్లి హోమియో వైద్యశాలలో ఇంటర్వ్యూలు నిర్వహించి శిక్షకులను ఎంపిక చేయనున్నట్టు తెలిపారు. వివరాలకు 7013940632 నెంబరును సంప్రదించాలని కోరారు.


**పబ్లిక్ నోటీసు**

నా క్లయింటు మార్కాపురం మండలం మరియు టౌన్ కాపురసుడు లేట్ రాచగొర్ల కోటయ్య కుమారుడు లక్ష్మీ నారాయణ వల్ల సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది.

ఈ క్రింది షెడ్యూలు ఆస్తి నా క్లయింటుకు 03-10-2012వ తేదిగల దస్తావేజు నెంబరు 4251/2012 సంపూర్ణ హక్కు స్వాధీన భాగపరిష్కారం దస్తావేజు ద్వారా సంక్రమించిన అనుభవము కలిగిన ఆస్తి అయి ఉన్నది. షెడ్యూలు ఆస్తిని తోంట్ల మస్తాన్ రెడ్డి, బంటు క్రిస్టఫర్ నా క్లయింటు వద్ద నుండి కొనుగోలు చేసుకొనుటకు ఖరారుపడి అడ్వాన్స్‌గా కొంత మొత్తమును ఇచ్చి మొత్తం క్రయధనం 30-01-2022లోపల చెల్లించి నా క్లయింటు వద్ద నుండి వారి ఖర్చులతో రిజిష్టరు దస్తావేజు పొందులాగు ఒప్పుకొని నా క్లయింటు వద్ద నుండి 19-07-2021వ తేదిన అడ్వాన్స్ అగ్రిమెంటు పొంది అగ్రిమెంటు షరతులను భంగపరచినందున నా క్లయింటు తను వ్రాయించి యిచ్చిన అగ్రిమెంటును రద్దు పరస్తూ 25-03-2024వ తేదీన మస్తాన్‌రెడ్డికి, క్రిష్టఫర్‌కి నోటీసులు పంపడమైనది. షెడ్యూలు ఆస్తి గురించి వారికి నా క్లయింటుకు మధ్య ఎలాంటి అగ్రిమెంట్లు లేవని, ఎవరైన అగ్రిమెంట్లు ఉన్నట్లుగా ప్రచారం చేసుకున్నయెడల వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొనుటకు నా క్లయింటు సిద్ధంగా ఉన్నాడని యావన్మందికి తెలియజేయడమైనది.

షెడ్యూల్

ప్రకాశం జిల్లా, త్రిపురాంతకం మండలం, దూపాటి రెవిన్యూ గ్రామం సర్వే నెంబర్ 186/2, విస్తీర్ణం ఎ.4-20సెంట్లుకు **హద్దులు: తూర్పు:-** రస్తా, **పడమర:-** రోడ్డు, **ఉత్తరం:-** పొన్నెబోయిన రాజయ్య భూమి, **దక్షిణం:-** తోకల పెద్దన్న భూమి.

ఇట్లు : **షేక్ మహమ్మద్ షరీఫ్,** న్యాయవాది
మార్కాపురం, సెల్: **9866495243**



ఆంధ్రజ్యోతి ప్రతిరోజు క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి వేగవంతమైన ఫలితం

**WANTED**

■ రాధాకృష్ణ మందిరం, పాపరాజుతోట, చీరాల గుడిలో అర్చకులు కావలయును. ఆచార్యులుగాని, బ్రాహ్మణులుగాని కావలయును, గృహవసతి కలదు. సంప్రదించవలసిన నెంబర్: 94126990, 8008434383.
AJO-190410

**WANTED**

■ RBL బ్యాంక్, ఒంగోలు నందు పని చేయుటకు (DRA సర్టిఫికేట్ గల) కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతము. సంప్ర॥ సెల్: 9248592495
AJO-200059

**WANTED**

■ నెలవారి జీతము పద్ధతిలో ఉద్యోగ అవకాశములు కలవు. ఆసక్తిగలవారు పూర్తి వివరములకు మధురశ్రీ మార్ట్ ప్రైవేట్ లిమిటెడ్ ఒంగోలు. సెల్: 9490469703
AJO-200060

**WANTED**

■ 6 నుండి 9వ తరగతి వరకు బయాలజీ బోధించుటకు ఆడ / మగ టీచర్ కావలెను. హాస్టల్ వసతి కలదు. హాస్టల్‌లో వంట మనిషి, హెల్పర్ కావలెను. సెల్: 9000845433.
AJO-190359

**WANTED**

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను / పేషంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 18k.
Ph: 9160900024, 9640400073
AJH-16370

**DISTANCE EDUCATION**

■ గీతం డిగ్రీ కాలేజి, ఆచార్య నాగార్జున యూనివర్శిటీ అథరైజ్డ్ స్టడీ సెంటర్ నందు B.A, BBA, B.Com, B.Lisc, MA(ALL), M.Com, MHRM, MSW కోర్సులకు అడ్మిషన్లు జరుగుచున్నవి. ఒంగోలు. సెల్: 98491 24970.
AJO-200101

**REAL ESTATE**

■ ఒంగోలు ఈస్ట్ బైపాస్ అనుకొని మంచి సౌకర్యాలతో కూడిన మంచి వెంచర్‌లో ప్లాట్‌లు కలవు. సెల్: 8499816663
AJO-190360

**పాఠకులకు ముఖ్య గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లైయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లైయిమ్స్‌కు,చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు.
పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి దినపత్రిక ద్వారా ఇప్పుడు మీ ఆత్మీయులకు ప్రకటనలతో మరింత చేరువకండి.
జన్మదిన శుభాకాంక్షలు | వివాహ/షష్టిపూర్తి శుభాకాంక్షలు
విదేశీయాన / స్వదేశాగమన శుభాకాంక్షలు | లీగల్ నోటీసులు బ్యాంకు ప్రకటనలు
ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు | మొదలగు అన్ని రకముల పత్రికా ప్రకటనలకు మీ ఏరియాలోని మా ప్రతినిధిని సంప్రదించండి. ప్రతి ప్రకటనపై GST 5% అదనం.
ఒంగోలు : 99854 11071, 97036 18694, 99854 11483
చీమకుర్తి : 96525 55752
చీరాల : 99859 21376
మార్కాపురం : 99859 21358
కందుకూరు : 97036 18697
కనిగిరి : 99854 11483
గిద్దలూరు : 99859 21358
ఆంధ్రజ్యోతి దినపత్రిక కొరకు సంప్ర॥ 9985411484





రేషన్ బియ్యం నిల్వలు (పాత చిత్రం)

# పేదల బియ్యం.. తమ్ముళ్లు తినేస్తున్నారు..

ఐదేళ్లు వైసీపీ నేతల కనుసన్నల్లో రేషన్ బియ్యం దందా సాగింది. అధికారం మారింది.. బియ్యం వ్యాపారులు మారారు. అంతే అక్రమాలు మాత్రం అప్పటిలాగానే కొనసాగుతుండటం గమనార్హం. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నేతలు బియ్యం చీకటి వ్యాపారం నిర్వహించడం కొన్ని ఏళ్లుగా ఆనవాయితీగా వస్తోంది. అధికార పార్టీ నేతలు కొందరు బియ్యం అక్రమ వ్యాపారాన్ని వారి అదాయ వనరులుగా మార్చుకుంటున్నారు. వైసీపీ పాలనలో పెద్ద ఎత్తున బియ్యం బ్లాక్ మార్కెట్ జరిగింది. అప్పట్లో బియ్యం అక్రమ నిల్వలను ప్రతిపక్ష నేతలు పట్టించారు. బియ్యం అక్రమ వ్యాపారంపై పెద్ద ఎత్తున విమర్శలు చేశారు. అధికారం మారగానే బియ్యం అక్రమ వ్యాపారం నిరోధిస్తారని ప్రజలు భావించారు. అప్పటి లాగానే బియ్యం నల్లబజారుకు తరలిపోతున్నా నాడు ప్రతిపక్షంలో విమర్శలు చేసిన నేతలు నోరు మెదపకపోవడంతో ప్రజలు ముక్కున వేలు వేసుకుంటున్నారు. మాటలే చేతల్లో ఉండదని నేతలను ప్రజలు విమర్శిస్తున్నారు.

## ఉమ్మడి జిల్లాలో రెచ్చిపోతున్న రేషన్ మాఫియా

- అక్రమార్కులకు అధికారం అండ
- అక్కడ నెలకు రూ. 28 లక్షలివ్వాలంట
- అధికారుల తీరుపైనా విమర్శలు
- సమాచారం ఇచ్చినా స్పందించని వైనం
- ఉమ్మడి జిల్లా బియ్యం డాన్ ప్రసాద్
- టోకుగా కేజీ రూ. 28కి కొనుగోలు

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

పౌరసరఫరాల శాఖ మంత్రి ఇలాకాలో రేషన్ మాఫియా రెచ్చిపోతోంది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో ప్రతి నెలా వేలాది క్వింటాళ్ళ రేషన్ బియ్యం నల్ల బజారుకు తరలిపోతున్నాయి. రేషన్ సరఫరా చేసే ఎం యూడీ వాహనం వద్దే బహిరంగంగా కొనుగోలు చేస్తున్నారు. ఇలా సేకరించిన బియ్యాన్ని ఒక పట్టు పాలిష్ వేసి,గోతాలు మార్చి జిల్లా సరిహద్దులు దాటిస్తున్నారు. నెలకు రూ కోట్లల్లో ముడుపులు చేతులు మారుతున్నాయి. అధికార పార్టీ నేతల అండదండలతోనే బియ్యం అక్రమ వ్యాపారం విరాజిల్లుతోంది. కార్డుదారులకు ప్రభుత్వం సరఫరా చేసే బియ్యం నిల్వల్లో సగం వరకు బ్లాక్ మార్కెట్‌కు తరలిపోతున్నట్లు అంచనా. ఇదంతా బహిరంగానే జరుగుతున్నా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోరు. కొందరు అధికారులకు.. కొందరు అధికార పార్టీ నేతలకు నెలవారీ మామూళ్లు ఇస్తున్నారనేది బహిరంగ రహస్యమే. రేషన్ పంపిణీపై అధికారుల పర్యవేక్షణ పూర్తిగా కొరవడింది. నెలవారీ తనిఖీలు నిర్వహించడాన్ని కూడా వారు విస్మరించారు.

### ★ గుజరాత్‌కు తరలిపోతున్న బియ్యం నిల్వలు

మండల, నియోజకవర్గ స్థాయి వ్యాపారుల నుంచి కొనుగోలు చేసిన బియ్యం నిల్వలను రాష్ట్ర సరిహద్దులు దాటిస్తున్నారు. గతంలో కాకినాడ పోర్టుకు బియ్యం నిల్వలు తరలించేవారు. ఇటీవల పౌరసరఫరాల శాఖ మంత్రి మనోహర్ కాకి నాడ పోర్టులో తనిఖీలు నిర్వహించి వేలాది క్విం టాళ్ల బియ్యం అక్రమ నిల్వలు స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. దీంతో బియ్యం బ్లాక్ మార్కెట్ రూటు మారింది. జిల్లాలో సేకరించిన బియ్యం నిల్వలను ప్రస్తుతం గుజరాత్‌కు తరలిస్తున్నట్లు అక్రమార్కులు బహిరంగానే చెబుతున్నారు.

### ★ ప్రతి నెలా రూ. 22 కోట్ల వ్యాపారం

ఉమ్మడి జిల్లాలో 14,91,277 తెల్ల కార్డులు ఉన్నాయి. ప్రతి నెలా 2,04,850 క్వింటాళ్ల బియ్యం సరఫరా చేస్తున్నారు. వీటిలో 40 నుంచి 50 శాతం బియ్యం నిల్వలు బ్లాక్ మార్కెట్‌కు ఒక అంచనాగా ఉంది. అంటే దాదాపు 90 వేల నుంచి లక్షల క్వింటాళ్ల వరకు బ్లాక్ మార్కెట్‌కు తరలిపోతున్నట్లు అక్రమార్కులు చెబుతున్న లెక్కలు తెలియజేస్తున్నాయి. పల్నాడు జిల్లాలోని ఒక నియోజకవర్గానికి నెలకు 13,971 క్వింటాళ్ల బియ్యం సరఫరా అవుతోంది. అయితే ఒక ముఠా 250 టన్నులు, మరో ముఠా సుమారు 150 టన్నులు బియ్యం డీలర్ల నుంచి సేకరించి బ్లాక్ మార్కెట్‌కు తరలించినట్లు ప్రచారం. ప్రభుత్వం కార్డు దారులకు సరఫరా చేసిన నిల్వల్లో దాదాపు 40 శాతం బ్లాక్ మార్కెట్‌కు తరలించినట్లు తెలిసింది. ఉమ్మడి జిల్లాలో దాదాపు 8 వేల టన్నుల వరకు బియ్యం నిల్వలు జిల్లా సరిహద్దు దాటిపోతున్నాయనేది ఒక అంచనాగా ఉంది. టోకు వ్యాపారి కిలో రూ. 28 బియ్యం కొనుగోలు చేస్తుండగా దీని ప్రకారం దాదాపు ప్రతి నెలా రూ 22 కోట్లకు బియ్యం అక్రమ వ్యాపారం జరుగుతున్నట్లు అంచనా.

### ★ బ్లాక్ మార్కెట్ కట్టడి చేసేనా?

ఉమ్మడి జిల్లాలో వైసీపీ హయాంలో పెద్దఎత్తున బియ్యం బ్లాక్ జరిగింది. అదే వరవడిని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కూడా అక్రమార్కులు కొనసాగిస్తుండటంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కూటమి ప్రభుత్వం పేదల బియ్యం బ్లాక్ మార్కెట్‌ను పూర్తిగా నిరోధిస్తుందని ప్రజలు భావించారు. రెండు నెలలు గడిచినా బియ్యం బ్లాక్ మార్కెట్‌ను కట్టడి చేయకపోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. జిల్లాకు చెందిన నాదెండ్ల మనోహర్ పౌరసరఫరాల శాఖ మంత్రిగా ఉన్నారు. ఆయన కాకినాడ పోర్టులో తనిఖీలు నిర్వహించి వేలాది టన్నుల బియ్యం నిల్వలను స్వాధీనం చేసుకున్నారు. ఇదే తరహాలో ఉమ్మడి జిల్లాలో రేషన్ మాఫియాకు అడ్డుకట్ట వేయాలని బ్లాక్ మార్కెట్‌ను కట్టడి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

### ★ నరసరావుపేటలో 50 బస్తాల రేషన్ బియ్యం స్వాధీనం

నరసరావుపేట లో 50 బస్తాల రేషన్ బియ్యం నిల్వలను రూరల్ పోలీసులు శుక్రవారం రాత్రి స్వాధీనం చేసుకున్నారు. రేషన్ బియ్యం ఇక్కడి వ్యాపారులకు కాకుండా ప్రకాశం జిల్లాకు తరలిస్తున్నారన్న సమాచారంతో ఇక్కడి కొందరు ఓపార్టీ కార్యకర్తలు వినుకొండ రోడ్డులో రాత్రి 10 గంటల సమయంలో కాపుకాసి బియ్యం తరలిస్తున్న ఆటోను అడ్డుకున్నారు. ఈ మేరకు సదరు వ్యక్తులు రూరల్ పోలీసులకు సమా చారం ఇచ్చారు. రూరల్ పోలీ సులు బియ్యం నిల్వ ఉన్న ఆటోను పోలీసు స్టేషన్‌కు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.



నరసరావుపేటలోని వినుకొండ రోడ్డులో బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తుండగా పోలీసులకు పట్టించిన బియ్యం ఉన్న వాహనం

### అధికారులపై అధికార పార్టీ ఒత్తిళ్లు

బియ్యం అక్రమ వ్యాపారం, బియ్యం రీసైక్లింగ్ జరిగే మిల్లులు వీటి చిరునామాలతో సహా సమాచారం ఉన్నా అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడరు. కొందరు అధికారులు అక్రమార్కులకు సహకరిస్తున్నా కొందరు అధికారులు బియ్యం బ్లాక్ మార్కెట్‌పై స్పందించి తనిఖీలు నిర్వహించినా చర్యలు తీసుకొనే పరిస్థితి లేదని వారు వాపోతున్నారు. వీరిపై అధికార పార్టీ ఒత్తిడి ఉండటం జగమెరిగిన సత్యమే. బ్లాక్ మార్కెట్ చేస్తోంది అధికార పార్టీకి చెందిన వ్యక్తులు కావడంతో చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మిన్నకుంటున్నారన్న ఆరోపణలున్నాయి. ఇటీవల పల్నాడు జిల్లాలోని ఒక నియోజకవర్గంలో రెండు ముఠాలుగా నేతలు విడిపోయి బియ్యం వ్యాపారం నిర్వహించారు. ఒక ముఠాకు సంబంధించి బియ్యం నిల్వ చేసిన మిల్లుపై మరో ముఠా విజిలెన్స్ అధికారుల చేత దాడులు చేయించింది. అయినా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. తనిఖీలకు వచ్చిన అధికారులు మిల్లులో బియ్యం నిల్వలు లేవని వెల్లడించడం గమనార్హం.

### పల్నాడులో రెండు ముఠాలు..

పల్నాడు జిల్లాలోని ఒక నియోజకవర్గంలో అధికార పార్టీ నేతలు రెండు వర్గాలుగా విడిపోయి బియ్యం డీలర్ల నుంచి కొనుగోలు చేశారు. ఒక ముఠా కిలో రూ 13, మరో ముఠా కిలో రూ 15 నుంచి 16కు కొనుగోలు చేశారని నియోజకవర్గం మొత్తం కోడైకూసింది. ఇక్కడ ఒక ముఠాలో దాదాపు 10 మంది సభ్యులు ఉండగా ఒక్కొక్క వ్యక్తి రూ 5 నుంచి 7 లక్షలు పెట్టుబడి వ్యయంగా ఒక నేత వద్ద ఉంచినట్టు తెలిసింది.

### బియ్యం బ్లాక్ మార్కెట్ ఇలా..

కార్డు దారుల నుంచి డీలర్లు కిలో రూ 8 నుంచి రూ 10 వరకు కొనుగోలు చేస్తున్నారు. వీరి వద్ద నుంచి మండల, నియోజకవర్గ స్థాయి అక్రమార్కులు డీలర్ల వద్ద కిలో రూ 13 నుంచి రూ 16 వరకు కొనుగోలు చేస్తేన్నారు. మండలాల వారీగా స్టాక్ పాయింట్‌లు ఏర్పాటు చేసుకొని రాత్రి వేళ్లలో అక్రమార్కులు ఆటోలు వంటి చిన్న వాహనాల్లో డీలర్లు నుంచి బియ్యం సేకరిస్తున్నారు. ఇలా నిల్వలను స్టాక్ పాయింట్‌కు తరలిస్తున్నారు. కొన్ని చోట్ల మిల్లులను లీజుకు తీసుకొని సేకరించిన బియ్యంకు ఒక పట్టు పాలిష్ వేసి గోతాలు మారుస్తున్నారు. 25, 50 కేజీల ప్యాకింగ్ చేస్తున్నారు. నియోజకవర్గ స్థాయి వ్యాపారుల నుంచి టోకు వ్యాపారి బియ్యం కొనుగోలు చేస్తున్నారు. టోకు వ్యాపారి కిలో బియ్యం రూ 28 కొనుగోలు చేస్తున్నాడు. డీలర్ నుంచి టోకు వ్యాపారి వరకు బియ్యం నెలవారీగా కొనుగోళ్లు జరగుతున్నాయి. అక్రమార్కులు పోటీ పడ్డ చోట డీలర్లకు రేటు ఎక్కువగా లభిస్తున్నట్లు తెలిసింది.

### ★ బియ్యం డాన్.. గుంటూరు ప్రసాద్ ?

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా టోకుగా బియ్యం కొనే వ్యక్తి గుంటూరుకు చెందిన ప్రసాద్‌గా తెలుస్తోంది. ఇతనికి అక్రమార్కులు బియ్యం డాన్.. గుంటూరు ప్రసాద్‌గా పిలుచుకుంటారు. ఈ వ్యక్తి నియోజకవర్గాల వారీగా అక్రమార్కుల వద్ద నుంచి బియ్యం కిలోకు రూ. 28 చెల్లించి కొనుగోలు చేస్తున్నట్టు చెబుతున్నారు. ఇతని కింద చాలా నియోజకవర్గాలు ఉన్నట్టు తెలిసింది. సత్తెనపల్లి మండలం కొమెరపూడి, పేరేచర్లలో సదరు వ్యాపారి స్టాక్ పాయింట్‌లు నిర్వహిస్తున్నారు. నియోజకవర్గాల వారీగా సేకరించిన బియ్యం నిల్వలను ఆయా స్టాక్ పాయిం ట్‌ల నుంచి గుజ రాత్‌కు తరలిస్తున్నట్లు ప్రచారం. వైసీపీ పాలనలోనూ ఈ ప్రసాద్ ఐదేళ్ల బ్లాక్ మార్కెట్ నిర్వహించాడని, అతనే ఇప్పడు కూడా కొనసాగుతున్నట్లు చెబుతున్నారు. వైసీపీ అధికారంలో ఉండగా బియ్యం బ్లాక్ మార్కెట్ చేసిన వ్యాపారులనే కొందరు నేతలు కొనసాగిస్తుండటాన్ని అధికార పార్టీలో కొందరు నేతలు జీర్ణించుకోలేక పోతున్నారు. మండలాలు.. నియోజకవర్గాల వారీగా బియ్యం బ్లాక్ మార్కెట్ చేసుకొనే అవకాశాన్ని కొందరు వ్యాపారులకు నాయకులు కట్టబెట్టినట్టు టీడీపీ వర్గాలే ప్రచారం చేస్తున్నాయి.

### అక్కడ నెలకు రూ. 28 లక్షలు

బియ్యం అక్రమ వ్యాపారంలో ఉమ్మడి జిల్లాలో కొన్ని నియోజకవర్గాలు మినహా చాలా చోట్ల అధికార పార్టీ నేతలు అక్రమార్కుల నుంచి ముడుపులు తీసుకుంటు న్నట్టు పార్టీ వర్గాలే ప్రచారం చేస్తున్నాయి. ఒక చోట బియ్యం అక్రమ వ్యాపారం నిర్వహణకు నెలకు రూ. 28 లక్షలు చెల్లిస్తు న్నట్టు ప్రచారం జరుగుతోంది. మరికొన్ని చోట్ల నెలకు రూ..20 లక్షల వరకు చేతులు మారుతున్నట్టు విశ్వసనీయ సమాచారం. కొన్ని శాఖల అధికారులకు ముడుపులు చెల్లిస్తున్నట్టు తెలిసింది. ఒక శాఖలోని కొందరు అధికారులకు ఒక్కొక్క చోట నెలకు రూ 2.50 లక్షల నుంచి రూ 4 లక్షల వరకు మామూళ్లు చెల్లిస్తున్నట్టు తెలుస్తోంది. మరో శాఖకు సంబంధించి నెలకు ఒక్కొక్క చోట నెలకు రూ 50 వేల వరకు ఇస్తున్నారని ప్రచారం. దీంతో అక్రమార్కులు నిర్వహించే బియ్యం బ్లాక్ మార్కెట్ నిరాటంకంగా సాగుతుందని చెబుతున్నారు.

# పరిశ్రమలలో ముందస్తు చర్యలు చేపట్టాలి

- కలెక్టర్ జె.వెంకటమురళి



బాపట్ల,ఆగస్టు 25 : పరిశ్రమల్లో ప్రమాదాల నివారణపై అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వెంకటమురళి ఆదేశించారు. పరిశ్రమల నిర్వహణ, ప్రమాదాల నియంత్రణపై అనుబంధ శాఖల అధికారులతో ఆదివారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి వీక్షణ సమావేశం నిర్వహించారు. పరిశ్రమలలో మానవ వనరుల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. విపత్తులు, ప్రమాదాలు జరిగిన తర్వాత సహాయ చర్యలు కంటే ముందస్తు సంరక్షణ చర్యలు ముఖ్యమన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రెడ్, ఆరంజ్ కేటగిరిలలో ఉన్న పరిశ్రమలను అధికారులు తనిఖీలు చేయాలన్నారు. కాలుష్య నియంత్రణ మండలి, పర్యావరణం చట్టప్రకారం ఆయా పరిశ్రమలు నిర్వహిస్తున్నారా అనే అంశంపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. సూచించిన 19 ప్రధాన పరిశ్రమలలో అధికారులు బృందాలుగా వెళ్ళి పరిశీలించాలని చెప్పారు. నిబంధనల వర్తింపుపై నిశిత పరిశీలన ఉండాలన్నారు. ఈబీసీబి నిబంధనల అమలు తీరుపై నివేదిక ఇవ్వాలన్నారు.

పరిశ్రమలలో పనిచేస్తున్న అసంఘటిత రంగ కార్మికుల గణన చేపట్టాలని ఆదేశించారు. పరిశ్రమలలో మానవ వనరుల సంరక్షణ, సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. కార్మికులకు వేతనాల చెల్లింపులు, బీమా, ఈఎస్ఐ, పీఎఫ్ వర్తింపుపై తనిఖీలు చేసి నివేదిక ఇవ్వాలన్నా రు. గ్రానైట్ పరిశ్రమలు, పాలిషింగ్ యూనిట్‌లలో కార్మిక శాఖాధికారులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలన్నారు. పరిశ్రమలు నుంచి ప్రమాదకర ఉద్గారాలు వెలువడకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. బాపట్ల జిల్లాలో పరిశ్రమల ద్వారా ఏ వ్యక్తికి ఎలాంటి హాని జరగరాదని, ప్రాణనష్టం ఉండరాదని చెప్పారు. ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచన లు చేశారు. సమావేశంలో జేసీ బి.సుబ్బారావు, జిల్లా పరిశ్రమలశాఖాధికారి వై.రామకృష్ణ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

అద్దంకి పట్టణంలోని బొమ్మనంపాడు రోడ్డులో జగనన్న కాలనీ వ్యూ



# అమ్మకానికి.. జగనన్న ఇళ్లు

- వైసీపీ పాలకుల బలవంతంతో నిర్మాణం
- రూ.10 నుంచి రూ.15 లక్షల ఖర్చు
- ప్రభుత్వం ఇచ్చింది రూ.1.80లక్షలు
- నిండా మునిగిపోయామని లబ్ధిదారుల ఆవేదన

అద్దంకి, ఆగస్టు 25 : వైసీపీ గొప్పగా చెప్పుకున్న నవరత్నాలలో ఒకటైన జగనన్న ఇళ్ల నిర్మాణం పేదలపాలిట శాపంగా మారింది. కాలనీలలో ఇళ్ల నిర్మాణం చేసుకున్న కొందరు లబ్ధిదారులు గత వైసీపీ ప్రభుత్వం తీరుతో అప్పుల ఊబిలో కూరుకుపోయారు. అందులో నుంచి బయట పడేందుకు కట్టుకున్న ఇంటిని అమ్ముకుంటున్నారు. ఇంటిని ప్రభుత్వమే నిర్మించి ఇస్తుందని చెప్పడంతో అందరూ సొంత గూడు కల నెరవేరుతుందని ఆశించారు. ఆతర్వాత వారి ఆశలపై నీళ్లు చల్లింది. లబ్ధిదారులే ఇళ్ల నిర్మించుకోవాలని సెలవిచ్చింది. కట్టుకోకపోతే పట్టాలు రద్దు చేస్తామని, పథకాలు కట్ చేస్తామంటూ లబ్ధిదారులను బెదిరించారు. చేసేది లేక కొందరు వడ్డీలకు అప్పులు తెచ్చి ఇళ్ల నిర్మించుకున్నారు. అధిక ధరలతో ఇంటి నిర్మాణానికి సుమారు రూ.10 లక్షల నుంచి రూ.15లక్షల వరకూ ఖర్చయింది. వైసీపీ ప్రభుత్వం విడతల వారీగా ఇచ్చింది కేవలం రూ.1.80లక్షలు మాత్రమే. అది కూడా సక్రమంగా అందలేదు. అప్పులు తెచ్చి ఏడాది నుంచి రెండేళ్ల కావడంతో వాటిని తీర్చేదారి లేక, వడ్డీలు కట్టలేక కట్టుకున్న ఇళ్లనే కొందరు అమ్ముకొంటున్నారు.

### అద్దంకిలో వెయ్యి ఇళ్ల నిర్మాణం

అద్దంకి పట్టణంలోని సుమారు 2 వేల మంది లబ్ధిదారులకు వేలమూరిపాడు రోడ్డు, నాగులపాడు రోడ్డు, బొమ్మనంపాడు రోడ్డులో జగనన్న కాలనీల పేరుతో లేఅవుట్లు వేసి నివేశన స్థల పట్టాలు ఇచ్చారు. సుమారు వెయ్యికి పైగా ఇళ్ల నిర్మాణం జరిగింది. మిగిలిన ఇళ్ల కూడా పూర్తి చేసినట్లు చూపించేందుకు కాంట్రాక్టర్‌ల ద్వారా పనులు ప్రారంభించారు. అయితే ఆ కాంట్రాక్టర్‌లు ఇళ్ల నిర్మాణం పేరుతో మొక్కుబడిగా పునాదులు వేసి పత్తాలేకుండా పోయారు. ఫౌండేషన్‌కు రూ.70వేల బిల్లులు రావడంతో అప్పటికి కాంట్రాక్టర్ ఒక్కో ఇంటికి ఖర్చు చేసింది రూ.40వేలులోపుగానే ఉండడంతో అడ్రస్ లేకుండా పోయినట్లు విమర్శలు వస్తున్నాయి. కాంట్రాక్టర్‌లకు లబ్ధి చేకూరగా, లబ్ధిదారులకు వేదన మిగిలింది.

### ఇల్లు అమ్మినా తీరని అప్పు

జగనన్న కాలనీలో లబ్ధిదారు ఇల్లు అమ్ముకున్నా అప్పు తీరని పరిస్థితి నెలకొంది. అదనంగా మరో రూ.2లక్షల వరకూ చెల్లించాల్సి వస్తున్నదని లబ్ధిదారులు వాపోతున్నా రు. వేలమూరిపాడు రోడ్డు, నాగులపాడు రోడ్డులో ఉన్న జగనన్న కాలనీలలో ఇళ్ల కొనేందుకు కొద్దిమంది ముందుకు వస్తున్నా అద్దంకి పట్టణానికి సుమారు 4 కి.మీ దూరంలో ఉన్న బొమ్మనంపాడు రోడ్డులోని ఆ ఇళ్లను కొనేందుకు ఎవరూ ముందుకు రావడం లేదని లబ్ధిదారులు చెప్తున్నారు. జగన్‌రెడ్డి హామీతో సొంతింటి కల నెరవేరుతుందన్న ఆశపడి అప్పులపాలయ్యామని లబోదిబోమంటున్నారు.



జగనన్న కాలనీలో కాంట్రాక్టర్ పౌండేషన్ లెవల్‌తో నిలిపి వేసిన ఇల్లు



# బాపట్ల జిల్లా జేసీగా ప్రఖర్ జైన్



బాపట్ల, ఆగస్టు25(ఆంధ్రజ్యోతి): బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్‌గా ప్రఖర్ జైన్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఆదివారం ఉత్తర్వు లు జారీ చేసింది. ప్రస్తుతం జేసీగా విధులు నిర్వహిస్తున్న బి.సుబ్బారావు ఈ నెల31న పదవీ విరమణ చేయనున్నారు. 2021 బ్యాచ్‌కు చెందిన జైన్ తెనాలి సబ్ కలెక్టర్‌గా 2023 డిసెంబరు నుంచి ఈ నెల 19 వరకు విధులు నిర్వహించారు. వారం రోజుల క్రితం జరిగిన బదిలీల్లో భాగంగా ఆయనను పాడేరు సబ్‌కలెక్టర్‌గా నియమించడంతో పాటు ఐటీడీఏ పీవోగా అదనపు బాధ్యతలను ప్రఖర్‌జైన్‌కు ప్రభుత్వం అప్పగించింది. తాజా ఉత్తర్వుల్లో భాగంగా ఆయనను బాపట్ల జేసీగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. జైన్‌కు జేసీగా ఇదే తొలి పోస్టింగ్ కానుంది.

# అప్పుల బాధతో చేనేత కార్మికుడి ఆత్మహత్య

రామకృష్ణాపురం (చీరాల టౌన్), ఆగస్టు 25 : అప్పుల బాధతో చేనేత కార్మికుడు బలవన్మరణానికి పాల్పడ్డారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు రామకృష్ణాపురం గ్రామానికి చెందిన గోలి నాగమల్లేశ్వరరావు (45) చేనేత కార్మికుడు. ఇతనికి భార్య శారద, ఇద్దరు కుమారులున్నారు. పెద్ద కుమారుడు హైదరాబాదులో ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. చిన్న కుమారుడు స్థానికంగా ఓ ప్రైవేటు కం పెనీలో పనిచేస్తున్నాడు. వీరి ఇల్లు చిన్నది కావడంతో చిన్న కుమారుడి తో కలిసి గ్రామంలోనే కొంత దూరం లో అద్దె ఇంట్లో ఉంటున్నారు. ఇటీవల ముడిసరుకు ధరలు పెరిగి చేనేత పని తగ్గింది. ఈ క్రమంలోనే నాగ మల్లేశ్వరరావు ప్రైవేటు ఫైనాన్స్‌లో అప్పు చేశారు. కొంతకాలం గడిచాక నెలవారీ వాయిదాలు బకాయి పడ్డాయి. మరో వైపు పని సాగడం లేదు. ఫైనాన్స్ వాళ్ల ఒత్తిడిని తాళలేక పోయారు. కుమారులకు భారం కా కూడదని, రోజూలాగే శనివారం సాయంత్రం సొంత ఇంట్లో మగ్గం పనికి అంటూ వెళ్లి అక్కడే ఉరి వేసుకుని బలవన్మరణం చెందారు. రాత్రి పది దాటినా ఇం టికి తండ్రి రాకపోవడంతో కుమారుడు వెళ్లి చూడగా విషయం బయటపడింది. వెంటనే చీరాల ఏరియా వైద్యశాలకు తరలించగా వైద్యుల పరీక్షించి మృతిచెందినట్లు నిర్ధారించారు. ఈమేరకు వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


స్వయం సహాయక సంఘాల సభ్యులకు చెక్కును అందజేస్తున్న కలెక్టర్

## మహిళల ఆర్థికాభివృద్ధికి సహకారం

● ప్రతి ఒక్కరినీ లక్షాధికారిగా చేయడమే లక్ష్యం

● కలెక్టర్ తమీమ్ అన్సారియా

ఒంగోలు (కలెక్టరేట్), ఆగస్టు 25 : స్వయం సహాయక సంఘాల్లోని మహిళలను లక్షాధికారులను చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని కలెక్టర్ తమీమ్ అన్సారియా తెలిపారు. అందుకోసం లఖ్‌పతీ దీదీ పథకం ద్వారా వారికి అవసరమైన సహాయ సహకరాలు అందిస్తుందని చెప్పారు. మహారాష్ట్రలోని జల్‌గావ్‌లో ఆదివారం లఖ్‌పతీ దీదీ పథకాన్ని ప్రధాని మోదీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన అక్కడ మహిళలతో ముఖాముఖి నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఒంగోలులోని ప్రకాశం భవన్‌లో కలెక్టర్, స్వయం సహాయక సంఘాల మహిళలతో కలిసి వీక్షించారు. అనంతరం లబ్ధిదారులతో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో అన్సారియా మాట్లాడారు. జిల్లాలో 45,421 స్వయం సహాయక సంఘాల్లో 4,57,453 మంది సభ్యులు ఉన్నారని తెలిపారు. వీరిలో 7,109 మందిని వంద రోజుల్లోనే లక్షాధికారులుగా మార్చేలా యూనిట్ల స్థాపనకు కేంద్రం ఆర్థిక సహాయం చేస్తున్నదని చెప్పారు. వచ్చే ఏడాది మార్చి చివరి నాటికి లక్షాధికారులుగా మారే అవకాశం ఉన్న మరో 1,19,058 మందికి కూడా రుణాలు ఇస్తామని తెలిపారు. ఈ సందర్భంగా తొలివిడత లబ్ధిదారులుగా ఎంపిక చేసిన వారికి రూ.88.80 కోట్ల మేర రుణాలకు సంబంధించిన చెక్కులతోపాటు ప్రశంసాపత్రాలను కలెక్టర్ అందజేశారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ వసుంధర, డీపీఎంలు డేవిడ్, సుబ్బారావు, కృపారావు పాల్గొన్నారు.

## ఆగి ఉన్న బైక్ నుంచి రూ.34 లక్షల చోరీ

● పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితుడు

మార్టూరు, ఆగస్టు 25 : మోటారు సైకిల్ పెట్రోలు ట్యాంకు కవర్లో ఉంచిన రూ.34లక్షల సొమ్మును ముగ్గురు ఆగంతుకులు అపహరించుకెళ్లారు. ఈ ఘటన ఆదివారం మధ్యాహ్నం మండల పరిధిలోని కోనంకి-ద్రోణాదుల మధ్య చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. జె.పంగులూరు మండలం రామకూరు గ్రామానికి చెందిన తలారి ధనచక్రవర్తి వ్యవసాయం చేస్తూ మేకలను, గొర్రెలను మేపుతుంటారు. ఇటీవల ఆయన మిరప కాయలు అమ్మగా రూ.26లక్షలు వచ్చాయి. గేదెలను విక్రయించగా రూ.2లక్షలు, ఇతరత్రా మరో రూ.6లక్షల నగదు, కొంత బంగారం ఆయన వద్ద ఉంది. భార్య పుట్టిల్లు అయిన ద్రోణాదులలో ఉండటం, ఇంట్లో ఎవ్వరూ లేకపోవడంతో నగదు, బంగారాన్ని అత్తవారింట్లో ఉంచాలని ధనచక్రవర్తి భావించారు. ఆదివారం రూ.34లక్షల నగదును బైక్ పెట్రోలు ట్యాంకుపైన కవర్లో పెట్టి, బంగారాన్ని జేబులో ఉంచుకొని ద్రోణాదులకు బయల్దేరారు. కోనంకి-ద్రోణాదుల మధ్య సాగర్ కాలువ వద్ద మోటార్ బైక్‌ను నిలిపి యూరినల్స్ కోసం కొద్ది దూరం వెళ్లారు. అంతలోనే బైక్‌పై అటుగా ముగ్గురు యువకులు వచ్చారు. అందులో ఒకరు దిగి ధనచక్రవర్తి బైక్‌కు ఉన్న తాళం చెవిని దూరంగా విసిరేశాడు. పెట్రోల్ ట్యాంకు కవర్‌లో ఉన్న రూ.34లక్షల డబ్బును తీసుకొని ముగ్గురూ పరారయ్యారు. ఈమేరకు బాధితుడు ధనచక్రవర్తి మార్టూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ శేషగిరిరావు తెలిపారు.

## మార్కాపురం సబ్‌కలెక్టర్‌గా వెంకట త్రివినాగ్

● ఆయనకు ఇదే తొలిపోస్టింగ్



మార్కాపురం, ఆగస్టు 25 : మార్కాపురం సబ్ కలెక్టర్‌గా షెహదిత్ వెంకట త్రివినాగ్ నియమితులయ్యారు. ఆమేరకు ప్రభుత్వం ఆదివారం ఉత్తర్వులు ఇచ్చింది. 2022 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన ఆయనకు ఇదే తొలిపోస్టింగ్. త్రివినాగ్ హైదరాబాద్ ఐఐటీలో 2020లో బీటెక్ పూర్తి చేశారు. అనంతరం సివిల్ సర్వీసెస్‌కు ఎంపికయ్యారు. విజయనగరంలో ట్రైనీ కలెక్టర్‌గా సేవలందించారు. ఉమ్మడి జిల్లాలోని కందుకూరు సబ్‌కలెక్టర్‌గా తిరుమణి శ్రీపూజ నియమితులయ్యారు. రాష్ట్రంలో మొత్తం ఎనిమిది మంది సబ్‌కలెక్టర్ల నియామకంలో భాగంగా వీరికి పోస్టింగ్‌లు ఇచ్చారు.


దేవస్థాన భూమిని చదునుచేసి ఏర్పాటుచేసిన ఫెన్సింగ్ రాళ్లు

## దేవస్థాన భూమిలో అక్రమంగా ఫెన్సింగ్ రాళ్లు

» పోలీసు స్టేషన్‌లో ఈవో ఫిర్యాదు

పామూరు, ఆగస్టు 25: పామూరు శ్రీమదనవేణుగోపాలస్వామి దేవస్థానానికి చెందిన భూమిలో ఆదివారం కొందరు అక్రమంగా ఫెన్సింగ్ వేశారు. పామూరుకు చెందినవీరు యంత్రాలతో హెచ్చరిక బోర్డును తొలగించి భూమిని చదునుచేసి చుట్టూ ఫెన్సింగ్ రాళ్లతో హద్దులు ఏర్పాటుచేశారు. ఈవిషయంపై దేవదాయ శాఖ ఈవో శ్రీగిరిరాజు నరసింహబాబు వరికుంటపాడు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదుచేశారు. పామూరు దేవస్థానానికి చెందిన సర్వే నెంబర్ 76/1లో గల 6.06 సెంట్ల భూమి నెల్లూరు జిల్లా వరికుంటపాడు మండలం వేంపాడు రెవెన్యూ పరిధిలో ఉంది. ఈభూమికి సంబంధించి ఆక్రమణదారులకు, దేవస్థానం మధ్య వివాదం ఉంది. ఇటీవల నెల్లూరు జిల్లా జేసీ రెవెన్యూ కోర్టులో ఇరువర్గాల వాదనలు అనంతరం ఈ భూమి దేవస్థానానికి సంబంధించినదిగా వెల్లడించారు. దాంతో ప్రయివేట్ వ్యక్తులు హైకోర్టును ఆశ్రయిచ్చి స్టే తీసుకొచ్చారు. తీర్పు వచ్చేవరకు ఇరువర్గాల వారు భూమిల్లోకి వెళ్లవద్దని స్టేలో పేర్కొన్నారు. కోర్టు ఆదేశాలను ధిక్కరిస్తూ ప్రయివేట్ వ్యక్తులు ఆదివారం భూమిలోకి ప్రవేశించి యంత్రాలతో భూమిలో ఉన్న చెట్లను తొలగించి చదును చేసి ఫెన్సింగ్ వేశారంటూ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఈవో తెలిపారు.

## కంది పైరును దున్నేశారు

పీసీపల్లి, ఆగస్టు 25: తమ పొలంలో సాగుచేసిన కందిపైరును ధ్వంసం చేశారంటూ గుదేవారిపాలెంకు చెందిన ఇద్దరు రైతులు పీసీపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గుదేవారిపాలెం పంచాయతీకి చెందిన గుదే సుబ్బారావు సర్వే నెంబరు 629, అదే గ్రామానికి చెందిన గుదే ఆదినారాయణ సర్వే నెంబరు 628/1లో గల తమ పొలాల్లో కంది పైరును సాగుచేశారు. అదే గ్రామానికి చెందిన గొర్లపాటి చినకోటేశ్వరరావు అనే వ్యక్తి తాము సాగుచేసిన పొలంలోకి అక్రమంగా ప్రవేశించి డోజర్‌తో కందిపైరును ధ్వంసం చేశాడంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పీసీపల్లి పోలీసులు ధ్వంసమైన పొలాన్ని ఆదివారం పరిశీలించారు. అనంతరం బాధిత రైతులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.


ధ్వంసం చేసిన పొలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

# ఇసుక దొంగలను వదిలేశారా..?



20వేల టన్నులు అమ్ముకున్న వైసీపీ నేతలు

సచివాలయాలు, ఆర్బీకేల భవనాల

నిర్మాణాలకు కేటాయించిన ప్రభుత్వం

పనుల ప్రారంభానికి ముందే దోపిడీ

రూ.2కోట్లకుపైగా

సొమ్ము చేసుకున్న వైనం

మధ్యలో పనులు నిలిపేసిన కాంట్రాక్టర్లు

రెండేళ్ల క్రితమే ఉన్నతాధికారులకు ఫిర్యాదు

నేటికీ పట్టించుకోని వైనం

ఎర్రగొండపాలెం మండలంలోని అమానిగుడిపాడులో సచివాలయం, రైతు భరోసా కేంద్రం నిర్మాణానికి ప్రభుత్వం 1,500 టన్నుల ఇసుకను కేటాయించింది. ఈ మొత్తాన్ని వైసీపీ నేతలు అమ్ముకున్నారు. దీంతో పనులు నిలిచిపోయాయి. త్రిపురాంతకం, దోర్నాల, పెద్దారవీడు మండలాల్లో సైతం ఇలాగే ఇసుకను మెక్కేశారు.

పుల్లలచెరువు మండలంలోని కొమరోలు పంచాయతీకి సచివాలయం, రైతు భరోసా కేంద్రం భవనాలు మంజూరయ్యాయి. వీటి కోసం ప్రభుత్వం 546 టన్నుల ఇసుకను కేటాయించగా 300 టన్నులను వైసీపీ నేతలు పనుల ప్రారంభానికి ముందే 2020లోనే రీచ్‌ల నుంచి తీసుకొని పక్కదారి పట్టించారు. మండలంలోని 20 సచివాలయాలు, ఆర్బీకేల నిర్మాణాల పరిస్థితి కూడా ఇలాగే ఉంది.

**వైసీపీ ఐదేళ్ల పాలనలో ఎర్రగొండ పాలెం నియోజకవర్గంలో ఆ పార్టీ నేతల దోపిడీ యథేచ్ఛగా కొనసాగింది. అందివచ్చిన ప్రతి అవకాశాన్నీ వారు ఆదాయమార్గంగా మార్చుకున్నారు. అందినకాడికి దండుకున్నారు. చివరికి సచివాలయాల నిర్మాణాలకు అవసరమైన ఇసుకకు సంబంధించి ప్రభుత్వం కాంట్రాక్టర్లకు ఇచ్చిన వెసులుబాటును వినియోగించుకొని కాసులు కూడబెట్టుకున్నారు. వారి ప్రమేయం లేకుండానే పనులు ప్రారంభానికి ముందే ఇసుకను రీచ్‌ల నుంచి తీసుకొచ్చి పక్కదారి పట్టించారు. 20 వేల టన్నుల మేర అమ్ముకొని రూ.2కోట్ల వరకూ లబ్ధిపొందారు. ఒప్పందానికి అనుగుణంగా ఆమొత్తం ఇసుకకు సంబంధించిన సొమ్మును ప్రభుత్వం బిల్లుల్లో తగ్గించుకోవడంతో కాంట్రాక్టర్లు చేతులెత్తేశారు. దీంతో అత్యధిక గ్రామాల్లో సచివాలయ కాంప్లెక్స్‌ల నిర్మాణాలు అర్ధంతరంగా నిలిచిపోయాయి. వైసీపీ నేతల ఇసుక మేతపై కొందరు కాంట్రాక్టర్లు రెండేళ్ల క్రితమే ఉన్నతాకారులకు ఫిర్యాదులు చేసినా చర్యలు కరువయ్యాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా అధికారులు వైసీపీ నాయకుల అడుగులకు మడుగులొత్తుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.**

పుల్లలచెరువు, ఆగస్టు 25 : ఎర్రగొండపాలెం నియోజవర్గంలో కోట్ల రూపాయల విలువైన ఇసుకను గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నాటి మంత్రి ఆదిమూలపు సురేష్ అనుచరుల దర్జాగా మెక్కేశారు. ఓ ప్రభుత్వ అధికారి, ఎర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం మండలాలకు చెందిన ముగ్గురు నేతలు కుమ్మక్కై ఈ బాగోతాన్ని నడిపారు. నాటి ప్రభుత్వ హయాంలో సచివాలయాల నిర్మాణానికి అవసరమైన ఇసుక ఇండెంట్‌ల ద్వారా అక్రమంగా అనుమతి పొంది కోట్ల రూపాయలు దోచేశారు. ఈ విషయం అధికారులకు తెలిసినప్పటికీ అప్పట్లో రాజకీయ ఒత్తిళ్లతో మిన్నకుండిపోయారు.

### కాంట్రాక్టర్లకు ఇచ్చిన వెసులుబాటు వైసీపీ నేతలకు వరం

గత వైసీపీ ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టింది. గ్రామాల్లో సచివాలయ కాంప్లెక్స్‌ల నిర్మాణాన్ని చేపట్టింది. అప్పట్లో ఇసుక కొరత ఉండటంతో దాన్ని అధిగమించేందుకు సచివాలయం, ఆర్బీకే, ఆరోగ్యకేంద్ర భవనాల నిర్మాణాలు పొందిన కాంట్రాక్టర్లు ఇండెంట్ ద్వారా రీచ్‌లను ఎటువంటి సొమ్ము చెల్లించకుండా తెచ్చుకునే వెసులుబాటు కల్పించింది. అయితే అందుకు ప్రభుత్వమే టన్నుకు రూ.375 చొప్పున చెల్లించి కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లించే సమయంలో ఇసుక వినియోగాన్ని బట్టి ఆ మొత్తాన్ని తగ్గించి ఇవ్వాలని నిర్ణయించింది. ఇక్కడే తిరకాసు వచ్చి పడింది. కాంట్రాక్టర్లకు సంబంధం లేకుండా వైసీపీ నేతలు ఇండెంట్లు తీసుకొని ఇసుకను అమ్ముకొన్నారు.

### పంచాయతీ రాజ్ సంపూర్ణ సహకారం

పంచాయతీ రాజ్‌లో పనిచేసే అధికారి కూడా వైసీపీ నేతలతో కుమ్మక్కవడంతో ఆ శాఖ నుంచి ఇండెంట్‌లు తీసుకొని వెళ్లి రీచ్‌లలో నుంచి ఇసుకను తెచ్చి అమ్ముకున్నారు. పంచాయతీరాజ్ విభాగంలో పనిచేసే ఓ అధికారి, ఎర్రగొండపాలెంనకు చెందిన మాజీ ప్రజాపతినిధి కుమారుడు, పుల్లలచెరువు మండల నాయకుడు, త్రిపురాంతకం మండలానికి చెందిన ఓ నాయకుడు ఈ ఇండెంట్లు పొందారు. వీటి ద్వారా ఇష్టానుసారం ఇసుక విక్రయాలు చేపట్టారు. దాదాపు రూ.80 లక్షల విలువైన 20 వేల టన్నుల ఇసుకను ఈ ఇండెంట్‌ల ద్వారా పొంది పక్కదారి పట్టించారు. ఈ మొత్తం ఇసుక మార్కెట్ విలువ రూ.2 కోట్లు ఉంటుందని అంచనా. రూపాయి కూడా ఖర్చు చేయకుండానే అప్పనంగా ఇసుకను అమ్ముకొని సొమ్ము చేసుకున్నారు. రికార్డులో సచివాలయ భవనాల కోసం ఇసుక వినియోగించినట్లు చూపారు.

### 45వేల టన్నుల కేటాయింపు.. 20వేల టన్నులు పక్కదారి

ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో ఐదు మండలాల్లో సచివాలయ కాంప్లెక్స్‌ల కోసం ప్రభుత్వం సుమారు 45 వేల టన్నులకు పైగా ఇసుకను కేటాయించింది. పుల్లలచెరువుకు 9,578 టన్నులు, త్రిపురాంతకం 13,010, ఎర్రగొండపాలెం 14,464, పెద్దారవీడు 7,203, దోర్నాల 8,906 టన్నుల చొప్పున ఇండెంట్‌ను పంచాయతీరాజ్ అధికారులు జనరేట్ చేశారు. ఆ మేరకు 2020లోనే ఇసుక ఇండెంట్‌లను ఇవ్వగా ఎక్కువ శాతం సచివాలయాల పనులు 2021లో ప్రారంభమయ్యాయి. అయితే ఇప్పటికే ఇసుక ఖర్చు చేసినట్లు ప్రభుత్వ లెక్కలో చూపడంతో ఆమేరకు సచివాలయాలు నిర్మిస్తున్న కాంట్రాక్టర్లకు ప్రభుత్వం బిల్లులో కోత విధించింది. మొత్తం మీద రూ.80 లక్షలు కోత పెట్టింది. ఆమేరకు బిల్లులు తగ్గడంతో ఈ సచివాలయ భవనాల నిర్మిస్తున్న కాంట్రాక్టర్లు కూడా కాడి కిందేశారు. మొత్తం 20వేల టన్నుల ఇసుకను వైసీపీ నేతలు మెక్కేశారు.

### పట్టించుకోని అధికారులు

ఇసుక అక్రమ తరలింపు, విక్రయాలపై 2022 నవంబరు 21న జరిగిన స్పందనలో ఐదు మండలాల్లోని 15 మందికిపైగా కాంట్రాక్టర్లు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు అప్పటి కలెక్టర్‌ను కలిసి అర్జీలు అందజేశారు. దీంతో ఆయన పీఆర్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పటి పీఆర్ జిల్లా ఎస్ఈ కొండయ్య మాట్లాడుతూ ఇప్పటికే ఎర్రగొండపాలెంలో జరిగిన ఇసుక అక్రమాలు విజిలెన్స్ అధికారుల దృష్టికి వెళ్లిందని తెలిపారు. కేసు పెట్టేందుకు అధికారులు సిఫార్సు చేసినా, క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదని తెలిపారు. పది రోజుల్లో అక్రమార్కులపై చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. అలా చెప్పి రెండేళ్లు గడిచినా నేటికీ కేసు నమోదు చేయకపోవడం విమర్శలకు తావిస్తోంది.

### కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన టీడీపీ ఇన్‌చార్జి

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. దీంతో తక్షణమే అక్రమార్కులపై కేసు నమోదు చేయాలని ఉన్నాతాధికారులకు ఆదేశాలు అందాయి. అయితే పంచాయతీరాజ్ అధికారులు మాత్రం ఇవేమీ తమకు పట్టవన్నట్లు మిన్నకుండిపోయారు. ఇప్పటికీ అధికారులు వైసీపీ నాయకుల అడుగులకు మడుగులొత్తుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయంపై ఎర్రగొండపాలెం పీఆర్ డీఈ సుబ్బారెడ్డిని వివరణ కోరగా ఈ ఘటనపై ప్రైవేటు వ్యక్తులపై కేసులు పెట్టమని తనకు ఎలాంటి ఆదేశాలు రాలేదన్నారు. ఉన్నతాధికారులే దీనిపై ఫిర్యాదు చేస్తారన్నారు.

## నిబద్ధతతో ఎదిగిన డేవిడ్‌రాజు

దళితనేతగా

టీడీపీలో మంచి గుర్తింపు

అనారోగ్యంతో కన్నుమూత

పలువురు ప్రముఖుల సంతాపం

నేడు మట్టిగుంటలో అంత్యక్రియలు



ఆంధ్రజ్యోతి, ఒంగోలు

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో దళితవర్గం నుంచి రాజకీయాల్లోకి వచ్చిన మాజీ ఎమ్మెల్యే డేవిడ్ రాజు నిబద్ధతతో అంచెలంచెలుగా ఎదిగారు. వివిధ పదవుల్లో పనిచేసిన ఆయన ప్రజానేతగా గుర్తింపు పొందారు. ఆయన మృతి రాజకీయవర్గాలతోపాటు వివిధ రంగాల వారిని కలచివేసింది. కొద్ది సంవత్సరాల నుంచి దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్న డేవిడ్‌రాజు హైదరాబాద్‌లోని ఒక వైద్యశాలలో చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందారు. ఉమ్మడి జిల్లాలో దళితవర్గం నుంచి వచ్చి మండలం నుంచి జిల్లాస్థాయి వరకూ పలు ముఖ్యపదవులు పోషించిన నేతగా డేవిడ్‌రాజు గుర్తింపు పొందారు. నాగులుప్పలపాడు మండలం మట్టిగుంటకు చెందిన ఆయన యూనివర్సిటీలో విద్యాభ్యాసం పూర్తయిన వెంటనే అప్పుడే ఏర్పడిన తెలుగుదేశం పార్టీలో చేరారు. టీడీపీలో ఉన్నంతకాలం పార్టీ పట్ల నిబద్ధత, ముఖ్య నాయకులతో సమన్వయంగా నడుస్తూ కార్యకర్తలతో బలమైన సంబంధాలు ఏర్పరచుకున్నారు. ఉన్నత విద్యనభ్యసించడం కూడా ఆయనకు కలిసొచ్చింది. మండల వ్యవస్థ ఏర్పడిన తొలి దశలోనే ఆయన టీడీపీ నుంచి నాగులుప్పలపాడు మండల అధ్యక్షుడు అయ్యారు. 1994లో ఎమ్మెల్యే టికెట్ ఆశించి అది దక్కక నిరాశపడిన డేవిడ్‌రాజు పార్టీని వీడకపోవడం కలిసొచ్చింది. ఆతర్వాత నాగులుప్పలపాడు మండలం నుంచి జడ్పీటీసీ సభ్యుడిగా గెలుపొంది జడ్పీచైర్మన్ అయ్యారు. జిల్లా పరిషత్ దళితులకు రిజర్వు కావడంతో టీడీపీ మరో ఆలోచన చేయకుండా డేవిడ్‌రాజుకు అవకాశం ఇచ్చింది. అప్పట్లో పార్టీ బాధ్యతలు మోస్తున్న డాక్టర్ దగ్గుబాటి నిర్ణయం ఆయనకు కలిసొచ్చింది. ఆతర్వాత సంతనూతలపాడు ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1984 నుంచి 2012 వరకూ టీడీపీలో ఉండి వివిధ పదవులతోపాటు పార్టీ జిల్లా అధ్యక్షుడిగా పనిచేసి నాయకుల మన్ననలు పొందారు. ఆ పార్టీ కార్యకర్తలకు బాగా చేరువయ్యారు. 2014 ఎన్నికలకు ముందు వైసీపీలో చేరి ఎర్రగొండపాలెం ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత ఆపార్టీలో ఇమడలేకపోయారు. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే టీడీపీలో చేరినా పూర్వకాలపు శ్రేణుల మద్దతు పొందలేకపోయారు. ఆతర్వాత ఆయన పెద్దగా పదవులను ఆశించకపోయినా తన కుమారుడిని వారసుడిగా నిలబెట్టేందుకు విశ్వప్రయత్నం చేశారు. టీడీపీలో అవకాశం రాకపోవడంతో కాంగ్రెస్‌లో చేరి కుమారుడిని గత ఎన్నికల్లో పోటీ చేయించి ప్రస్తుతం అదేపార్టీలో కొనసాగుతున్నారు. చివరిరోజుల్లో రాజకీయ మార్పులు ఎలా ఉన్నా జిల్లాలో దళితవర్గం నుంచి రాజకీయాల్లోకి వచ్చి మండలం నుంచి జిల్లాస్థాయికి ఎదిగి ఆయా స్థాయిల్లో పదవులు నిర్వహించిన ప్రజానేతగా డేవిడ్‌రాజుకు ప్రత్యేక గుర్తింపు లభించింది. ప్రజా సంబంధాలు అధికం కావడంతో ఆయన మృతికి రాజకీయాలకతీతంగా పలువురు నాయకులు, ఆయా ప్రాంతాల్లోని కిందిస్థాయి ప్రజలు నివాళులర్పించారు. డేవిడ్‌రాజు భౌతికకాయాన్ని సోమవారం ఉదయం ఒంగోలులోని క్లౌపేటలోని ఆయన నివాసానికి తీసుకురానున్నారు. అక్కడ వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అభిమానులు సందర్శనార్థం ఉంచుతారు. అనంతరం నాగులుప్పలపాడు మండలం మట్టిగుంటలో అంత్యక్రియలు నిర్వహిస్తామని కుటుంబ సభ్యులు తెలిపారు.

## ప్రశ్నపత్రం లీకైతే క్రిమినల్ చర్యలు

● రేపటి నుంచి ఎస్ఏ-1 పరీక్షలు ప్రారంభం

ఒంగోలు (విద్య), ఆగస్టు 25 : పాఠశాలల్లో 1నుంచి10వ తరగతి వరకూ చదువుతున్న విద్యార్థులకు మంగళవారం నుంచి సెల్ఫ్ అసెస్‌మెంట్ (ఎస్ఏ) మోడల్ పేపర్-1 పరీక్షలు ప్రారంభమవుతున్నాయి. ప్రశ్నపత్రాలు లీకైతే సంబంధిత అధికారులపై క్రిమినల్ చర్యలు తప్పవని ప్రభుత్వం హెచ్చరించింది. పరీక్షలు కట్టుదిట్టంగా నిర్వహించాలని ఆదేశించింది. ప్రశ్నపత్రాలను ప్రభుత్వ యాజమాన్యాల్లోని పాఠశాలలకు డీసీఈబీ ద్వారా సరఫరా చేస్తారు. ప్రైవేటు స్కూళ్లకు అక్కడి టీచర్లు తయారుచేసి పరీక్షలు నిర్వహించాల్సి ఉంటుంది. పరీక్షల పర్యవేక్షణ, ఎమ్మార్సీల నుంచి పాఠశాలలకు ప్రశ్నపత్రాల పంపిణీకి మండల స్థాయిలో త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేశారు. అందులో ఎంఈవో-1, ఎంఈవో-2, ఒక సీనియర్ హెచ్‌ఎం ఉన్నారు. ఉదయం, మధ్యాహ్నం పరీక్ష ప్రారంభానికి గంట ముందు మాత్రమే పాఠశాలలకు ప్రశ్నపత్రాలు ఇవ్వనున్నారు.

## హౌసింగ్ బోర్డు కాలనీలో దొంగలు హల్‌చల్

వరుసగా మూడు ఇళ్లలో చోరీలు

సుమారు రూ.10 లక్షల సొత్తు అపహరణ


ఆధారాలు సేకరిస్తున్న క్లూస్‌టీం, ఇళ్లలో వస్తువులను చిందరవందరగా పడేసిన దుండగులు

ఒంగోలు(క్రైం), ఆగస్టు 25: ఒంగోలు నగరం హౌసింగ్‌బోర్డు కాలనీలో దొంగలు శనివారం రాత్రి హల్‌చల్ చేశారు. స్థానిక పాలిటెక్నిక్ కళాశాల సమీపంలో ఏకంగా మూడిళ్లలో చొరబడి తాళాలు పగులగొట్టి సుమారు రూ.10 లక్షలు సొత్తును దోచుకెళ్లారు. వివరాల్లోకి వెళితే.. ఓ ప్రైవేటు కంపెనీలో వాచ్‌మెన్‌గా పనిచేసే ఆత్మకూరి శ్రీను ఇంట్లో తాళం పగుల కొట్టి సుమారు రూ.6లక్షల విలువైన సొత్తును దోచుకెళ్లారు. శ్రీను కుటుంబసభ్యులతో కలిసి శనివారం సాయంత్రం తన కుమారుడు ఉంటున్న విజయవాడకు వెళ్లారు. తిరిగి ఆదివారం సాయంత్రం వచ్చేసరికి ఇంటి తలుపులు పగులకొట్టి దుండగులు చోరీకి పాల్పడినట్లు గుర్తించారు. అదే విధంగా క్విస్ కళాశాలలో పనిచేస్తున్న సోమేపల్లి హర్షవర్ధన్ ఇంట్లో దొంగలు పడ్డారు. అయితే అక్కడ రోల్డుగోల్డు ఆభరణాలు అపహరించుకు వెళ్లారు. ఇక మహహమద్ షరీఫ్ ఇటీవల 20 రోజుల క్రితం మృతి చెందారు. దీంతో అక్కడ ఆ ఇంటికి తాళం వేసిన కుటుంబసభ్యులు వేరే చోట ఉంటున్నారు. అయితే ఆ ఇంటి తాళం పగలకొట్టి బంగారం బ్రాస్‌లెట్, చైన్, అర కిలో వెండి చోరీ చేశారు. దీంతో వరుసగా తమ ఇళ్లకు వచ్చిన వారు చూసి చోరీలు జరిగిన విషయం చూసి గుండెలు అదిరేలా బాదుకున్నారు. ఈ మేరకు తాలుకా పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో సీఐ అజయ్‌కుమార్ సంఘటనా స్థలాలను పరిశీలించి కేసులు నమోదు చేశారు. అలాగే సంఘటనా స్థలాల్లో కీలకమైన ఆధారాలను సేకరించే పనిలో వేలిముద్రల నిపుణులు ఉన్నారు.

## మరో ఇద్దరి మృతదేహాలు లభ్యం

దర్శి, ఆగస్టు 25: సాగర్ కాలువలో ఆదివారం మరో ఇద్దరు విద్యార్థుల మృతదేహాలు లభ్యమయ్యాయి. ముగ్గురు విద్యార్థులు శనివారం ఈతకు వెళ్లి కాలువలో గల్లంతైన విషయం తెలిసిందే. అందులో కొత్తపల్లికి చెందిన పోతిరెడ్డి లోకేష్‌రెడ్డి మృతదేహం శనివారమే లభ్యమైంది. మరో ఇద్దరు బత్తుల మణికంఠారెడ్డి, కిరణ్‌కుమార్ రెడ్డి మృతదేహాలు ఆదివారం లభ్యమయ్యాయి. గజ ఈతగాళ్లు, అధికారులు పడవల ద్వారా సాగర్ కాలువలో వెతుకుతుండగా మధ్యాహ్నం మణికంఠారెడ్డి మృతదేహం నీటిలో తేలుతూ కనిపించింది. సాయంత్రం కుందూరు కిరణ్‌కుమార్ రెడ్డి మృత దేహం లభ్యమైంది.


మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి


సాగర్ కాలువలో నీటిలో తేలుతున్న మణికంఠారెడ్డి మృతదేహం

సాగర్ కాలువలో ఈతకు వెళ్లి మృతిచెందిన విద్యార్థుల మృతదేహాలకు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆదివారం నివాళులర్పించారు. దురదృష్టకర సంఘటన పట్ల ఆమె దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు, కుటుంబసభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని కోరారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం నుంచి సహాయం అందించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. అలాగే, సీపీఎం నాయకులు టి.రంగారావు, ఎస్.వెంకటేశ్వర్లు తదితరులు మృతదేహాలను సందర్శించి నివాళులర్పించారు.

AJ ఆంధ్రజ్యోతి ప్రతిరోజు క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి వేగవంతమైన ఫలితం

WANTED
■ రాధాకృష్ణ మందిరం, పాపరాజుతోట, చీరాల గుడిలో అర్చకులు కావలయును. ఆచార్యులుగాని, బ్రాహ్మణులు గాని కావలయును, గృహవసతి కలదు. సంప్రదించవలసిన నెంబర్: 944126990, 8008434383.
AJO-190410

WANTED
■ RBL బ్యాంక్, ఒంగోలు నందు పని చేయుటకు (DRA సర్టిఫికేట్ గల) కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతము. సంప్రః సెల్: 9248592495
AJO-200059

WANTED
■ నెలవారి జీతము పద్ధతిలో ఉద్యోగ అవకాశములు కలవు. ఆసక్తిగలవారు పూర్తి వివరములకు మధురశ్రీ మార్ట్ ప్రైవేట్ లిమిటెడ్ ఒంగోలు. సెల్: 9490469703
AJO-200060

WANTED
■ 6 నుండి 9వ తరగతి వరకు బయాలజి బోధించుటకు ఆడ / మగ టీచర్ కావలెను. హాస్టల్ వసతి కలదు. హాస్టల్‌లో వంట మనిషి, హెల్పర్ కావలెను. సెల్: 9000845433.
AJO-190359

WANTED
■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను / పేషంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 18k.
Ph: 9160900024, 9640400073
AJH-16370

DISTANCE EDUCATION
■ గీతం డిగ్రీ కాలేజ్, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఆథరైజ్డ్ స్టడీ సెంటర్ నందు B.A, BBA, B.Com, B.Lisc, MA(ALL), M.Com, MHRM, MSW కోర్సులకు అడ్మిషన్లు జరుగుచున్నవి. ఒంగోలు. సెల్: 98491 24970.
AJO-200101

REAL ESTATE
■ ఒంగోలు ఈస్ట్ బైపాస్ ఆనుకొని మంచి సౌకర్యాలతో కూడిన మంచి వెంచర్‌లో ప్లాట్‌లు కలవు. సెల్: 8499816663
AJO-190360

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లైయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లైయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి దినపత్రిక ద్వారా ఇప్పుడు మీ ఆత్మీయులకు ప్రకటనలతో మరింత చేరువకండి.
జన్మదిన శుభాకాంక్షలు
వివాహ/షష్టిపూర్తి శుభాకాంక్షలు
విదేశీయాన / స్వదేశాగమన శుభాకాంక్షలు
లీగల్ నోటీసులు బ్యాంకు ప్రకటనలు
ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు
మొదలగు అన్ని రకముల పత్రికా ప్రకటనలకు మీ ఏరియాలోని మా ప్రతినిధిని సంప్రదించండి.
ప్రతి ప్రకటనపై GST 5% అదనం.
ఒంగోలు : 99854 11071 97036 18694 99854 11483
చీమకుర్తి : 96525 55752
చీరాల : 99859 21376
మార్కాపురం : 99859 21358
కందుకూరు : 97036 18697
కనిగిరి : 99854 11483
గిద్దలూరు : 99859 21358
ఆంధ్రజ్యోతి దినపత్రిక కొరకు సంప్రః 9985411484

# మంచంపట్టిన పల్లెలు!

- టైఫాయిడ్, వైరల్ ఫీవర్‌తో ప్రజల బెంబేలు
- జ్వరపీడితులతో కిక్కిరిస్తున్న ఆసుపత్రులు
- కలుషిత నీరు, అపరిశుభ్రతే కారణమంటున్న వైద్యులు



పర్చూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న రోగులు



ఇందిరా కాలనీలో పారిశుధ్య చర్యలు లేక ఇలా

పర్చూరు, ఆగస్టు 25 : పల్లెలు మంచం పట్టాయి. వైరల్, టైఫాయిడ్, విష జ్వరాలతో ప్రజలు అల్లాడుతున్నారు. ఏ గ్రామంలో చూసినా ఇంటికి ఒకరిద్దరు చొప్పున జ్వర బాధితులు ఉండడం తీవ్రతను తెలియజేస్తోంది. జ్వరాలు విజృంభిస్తుండడంతో ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు రోగులతో నిండిపోతున్నాయి. సీజనల్‌గా వస్తున్న జ్వరాల ప్రభావ తీవ్రత ఒకింత ప్రజలను కలవరానికి గురిచేస్తుంది. జ్వరపీడితుల్లో అధికభాగం వైరల్ ఫీవర్, టైఫాయిడ్ వారే ఉన్నారు. గతంలో ఆయా కాలనీల్లో డెంగ్యూ కేసులు కూడా నమోదు అయ్యాయి. ఆ సమయంలో పలువురు మృతి చెందిన సంఘటనలు ఉన్నాయి. దీంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. రోజుల తరబడి జ్వరాలు తగ్గకపోవడం అది సాధారణ జ్వరమా వైరల్ ఫీవర్ అని రోగులు భయపడుతున్నారు. వారపది రోజులుగా జ్వర పీడితుల సంఖ్య పెరుగుతున్నట్లు వైద్యులు చెప్తున్నారు. పర్చూరు ప్రభుత్వ ఆసుపత్రిలో (సీహెచ్‌సీ) రోజుకు వంద నుంచి 130 ఓపీలు నమోదు అవుతుండగా వారిలో సగం మంది జ్వరాలతో వచ్చిన వారే ఉంటున్నారు.

**పారిశుధ్యం అధ్వానం**

గ్రామాల్లో ఎక్కడ చూసినా పారిశుధ్యం అధ్వానంగా మారింది. అనేక చోట్ల మురుగునీరు ముందుకు కదలడం లేదు. దీంతో దోమలకు ఆవాస కేంద్రాలుగా మారి కంటిమీద కునుకు లేకుండా పోతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దోమ కాటు వల్ల జ్వరాల బారిన పడుతున్నామని ఆందోళన చెందుతున్నారు. కనీసం మురుగు కాలువల్లో ఎబేట్ ద్రావణం కానీ, బ్లీచింగ్ చల్లిన దాఖలాలు లేవని ప్రజలు అంటున్నారు. మరోపక్క గ్రామాల్లో జ్వరాలు విజృంభిస్తున్నా వైద్యాధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నేటికీ కాలనీల సందర్శనంకకు కూడా రాలేదని అంటున్నారు.

**కలుషిత నీరు**

కలుషిత తాగునీటి సమస్య ప్రజలను వేధిస్తోంది. ఏ గ్రామంలో చూసినా మంచినీటి చెరువులు కలుషిత నీటితో దర్శనమిస్తున్నాయి. దీనికి తోడు ఫిల్టర్ బెడ్‌లు పనిచేయక పోవడం కనీసం నీటిలో బ్లీచింగ్ కోసం వినియోగించకుండా అపరిశుభ్రంగా ఉన్న నీటిని నేరుగా పంచాయతీ కొళాయిల ద్వారా సరఫరా చేస్తున్నారు. చేసేది లేక ఆ నీటినే ఉపయోగిస్తున్నామని ప్రజలు చెప్తున్నారు. కలుషిత నీరు, అపారిశుధ్యంవల్లే రోగాలు ప్రబలుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ, ఆర్థిక సంఘ నిధులతో పారిశుధ్య పనులు, క్లోరినేషన్ చేసిన నీటిని సరఫరా చేయాలని కోరుతున్నారు.

**రోగులతో కిక్కిరిస్తున్న ప్రయివేట్ వైద్యశాలలు**

విష జ్వరాలు విస్తరిస్తుండడంతో ఎక్కడ చూసినా ప్రైవేటు ఆసుపత్రులు రోగులతో నిండిపోతున్నాయి. సాధారణ జ్వరమో, విష జ్వరమో అర్థంకాని పరిస్థితి నెలకుంది. రోజుల తరబడి ఆసుపత్రుల చుట్టూ తిరుగాల్సిన పరిస్థితి ఉంది. కొందరు టెస్టుల పేరుతో రోగులను పీల్చిపిప్పి చేస్తున్నారు.

**పారిశుధ్యం, కలుషిత నీరే కారణం**

పారిశుధ్యం లోపం, కలుషిత నీటిని తాగటం వల్లే ప్రజలు ఇలా రోగాలబారిన పడుతున్నారు. ప్రస్తుతం జ్వర బాధితులు అధికంగా ఉన్నారు. ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలి. ఇంటి చుట్టూ, పరిసరాల్లో మురుగు నీరు నిల్వ లేకుండా, చెత్తచెదారాలు లేకుండా శుభ్రం చేసుకోవాలి.

- డాక్టర్ సిద్ధార్థ



అవధానులను సన్మానిస్తున్న ట్రస్ట్ సభ్యులు

## తెలుగు సారస్వతానికి వైభవం అందించిన కొప్పరపు కవులు

అద్దంకిటౌన్, ఆగస్టు 25 : తెలుగువారికే చెందిన అవధాన కళకు, పద్య విద్యకు దిట్టమైన పట్టుకొమ్మలుగా నిలిచి, తెలుగు సారస్వతానికి వైభవం అందించారని కొప్పరపు కవుల ఘనతను ప్రముఖ కవి డీపీఎం సత్యనారాయణ కీర్తించారు. ఆదివారం అద్దంకిలోని చిన్ని శాంతయ్య, పిచ్చమ్మ సేవా సదన్‌లో సాహితీ మిత్రమండలి ఆధ్వర్యంలో పుట్టంరాజు బుల్లెయ్య, రామలక్ష్మమ్మ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో శతావధాని నారాయణం బాలసుబ్రహ్మణ్యంచే రెండవరోజు శతావధానం జరిగింది. పృచ్ఛకులు అడిగిన శతావధానానికి సంబంధించిన సమస్య, దత్తపది, వర్ణన, ఆశువులకు, చమత్కార భరితంగా, మంచి ధారణతో రసవత్తరంగా శతావధాని నారాయణం బాలసుబ్రహ్మణ్యం పూరించారు. అనంతరం పృచ్ఛకవులను ట్రస్టు తరుపున పుట్టంరాజు శ్రీరామ చంద్రమూర్తి, సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వివిధ సాహితి సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

## డేవిడ్‌రాజు మృతికి మంత్రి గొట్టిపాటి సంతాపం

అద్దంకి, ఆగస్టు 25 : మాజీ ఎమ్మెల్యే, మాజీ జడ్పీ చైర్మన్ పాలపర్తి డేవిడ్ రాజు మృతి పట్ల విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రగాఢ సంతాపం తెలిపారు. జిల్లా పరిషత్ చైర్మన్ గా, సంతనూతలపాడు, ఎర్రగొండపాలెం నియోజకవర్గాల ఎమ్మెల్యేగా అభివృద్ధి కోసం డేవిడ్‌రాజు కృషి చేశారని రవికుమార్ గుర్తు చేశారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## శాఖాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



శాఖాహారంపై ర్యాలీ నిర్వహిస్తున్న సభ్యులు

పర్చూరు, ఆగస్టు 25 : మాంసాహారాన్ని వీడి శాఖాహారాన్ని తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్య వంతులుగా జీవించవచ్చని పిరమిడ్ ధ్యాన మందిర నిర్వాహకుడు లగడపాటి అంకమ్మ గాంధీ అన్నారు. పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం పర్చూరులో శాఖాహారంపై ర్యాలీ నిర్వహించారు. మాంసాహారం వద్దని శాఖహారం తీసుకోవవాని పెద్ద ఎత్తున ప్లకార్డులు చేత పట్టి నినాదాలు చేశారు. కార్యక్రమంలో పెద్దనందిపాడు రాంబాబు, కృష్ణంశెట్టి రమాదేవి, కాకుమాను రాంబాబు, పాబోలు నారాయణ, బీఎల్ శర్మ, శేఖర్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్‌ఐ

పంగులూరు, ఆగస్టు 25 : మండలంలోని రేణంగివరం, అద్దంకి రహదారిలో కశ్యాపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో అలవలపాడు గ్రామానికి చెందిన యువకుడు షేక్ బడే సాహెబ్ (28) మృతి చెందాడు. ఈ ఘటన శనివారం రాత్రి 12 గంటల సమయంలో జరిగింది. అలవలపాడు గ్రామానికి చెందిన షేక్ బడే సాహెబ్ ఆదివారం తెల్లవారుజామున పత్తికొనుగోలుకు ఫోర్ వీలర్‌పై అద్దంకి నుంచి దర్శి ప్రాంతానికి వెళ్లేందుకు ద్విచక్ర వాహనంపై అలవలపాడు నుంచి బయలుదేరాడు. కశ్యాపురంలోని అన్నదాత కోల్డ్ స్టోరేజీ సమీపంలో కట్టెల లోడ్‌తో ముందు వెళుతున్న లారీని క్రాస్ చేసే ప్రయత్నంలో ఎదురుగా వచ్చిన ట్రాక్టర్‌ను ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. విషయం తెలుసుకున్న ఎస్‌ఐ బి. వినోద్‌బాబు పరిశీలించారు. బడే సాహెబ్ మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మద్యం అతిగా సేవించి వ్యక్తి మృతి



సుబ్బారావు మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్‌ఐ రమేష్

చినగంజాం, ఆగస్టు 25 : మద్యం సేవించి వ్యక్తి మృతి చెందిన సంఘటన చినగంజాం గ్రామ పంచాయతీ పరిధిలోని చుండిబజారులో ఆదివారం చోటు చేసుకుంది. ఎస్‌ఐ ఎస్.రమేష్ తెలిపిన వివరాలివి. చుండిబజారుకు చెందిన నిడుబ్రోలు సుబ్బారావు (43) 15 ఏళ్ల కిందట కుటుంబసభ్యులతో కలిసి నెల్లూరు జిల్లాలోని సూళ్లూరుపేటకు వెళ్లారు. అక్కడ టైలరింగ్ చేసుకుంటూ జీవిస్తున్నారు. అప్పులు కావడంతో మనస్థాపం చెంది 15 రోజుల కిందట సుబ్బారావు ఒక్కడే చినగంజాం గ్రామానికి వచ్చారు. రోజూ మద్యం సేవించి తిరుగుతూ ఆదివారం ఉదయం సుబ్బారావు మృతి చెందినట్లు సుబ్బారావు అన్న కూమారుడు గుర్తించారు. అతని భార్య లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు. అతనికి ఇద్దరు కుమారులున్నారు.

## సీసీ రోడ్లపై మురుగు నీరు



అద్దంకి మాన్యంలో రోడ్డుపై ఉన్న మురుగు

పర్చూరు, ఆగస్టు 24 : పర్చూరులో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. కాలువల్లో మురుగు ముందుకు కదులుతున్న దాఖలాలు లేవు. దీంతో డ్రైనేజీ కాలువల్లోని మురుగును తొలగించాలంటే పారిశుధ్య కార్మికులకు నరక ప్రాయంగా మారింది. దీంతో మురుగు ముందుకు కదలక కొద్దిపాటి వానకే రోడ్లపైకి చే రుతుంది. నెలలతరబడి రోడ్లపై నిలిచి ఉండడంతో రాకపోకలకు కాలనీల వాసులు, గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పర్చూరులోని అద్దంకి మాన్యంలో సమస్య తీవ్రంగా ఉందని స్థానికులు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత పంచాయతీ అధికారులు దృష్టి సారించి రోడ్లపై మురుగు నీరు నిల్వ ఉండకుండా దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.



పూజలు నిర్వహిస్తున్న ఆర్యవైశ్య మహిళలు

## బొడ్డురాయికి పూజలు

మార్టూరు, ఆగస్టు 25 : మార్టూరు గ్రామంలో బొడ్డురాయికి ఆర్య వైశ్య మహిళలు ఆదివారం ఉదయం ప్రత్యేక పూజలు చేశారు. చీరతో అలంకరించి పసుపు, కుంకుమతో పూజలు చేశారు. అనంతరం అందరూ కొబ్బరికాయలు కొట్టి ప్రదక్షిణాలు చేశారు. శ్రావణ మాసంలో గ్రామ దేవతలను పూజించడం,ఆరాదించడం ద్వారా ప్రజలు సుఖసంతోషాలతో ఉంటారని నమ్మకం. అందులోభాగంగా ఆర్యవైశ్య మహిళలు బొడ్డురాయికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. కొందరు మహిళలు ప్రత్యేక వస్త్రధారణతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## టీడీపీ కార్యాలయాన్ని సందర్శించిన సినీ నటుడు అశోక్‌బాబు



టీడీపీ కార్యాలయాన్ని సందర్శిస్తున్న సినీ నటుడు, నిర్మాత అశోక్‌బాబు

కారంచేడు(పర్చూరు), ఆగస్టు 25: కారంచేడులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ఆదివారం సినీ నటుడు, నిర్మాత కొల్లా అశోక్‌బాబు సందర్శించారు. కార్యాలయానికి చేరుకున్న అయన్ని పార్టీ నాయకులు, కార్యర్తలు ఘనంగా స్వాగతం పలికారు. నూతనంగా రూపుదిద్దుకున్న పార్టీ కార్యాలయాన్ని అయన పరిశీలించారు. అనంతరం స్థానికులతో సమావేశమై పలు విషయాలపై చర్చించారు. రాష్ట్ర భవిష్యత్ కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని, ఆయన స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా ఉండి అభివృద్ధిని సాధించాలని కోరారు.

## నేడు భరతనాట్య ప్రదర్శన

పర్చూరు, ఆగస్టు 25 : శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా పర్చూరులోని శ్రీ వేణుగోపాలస్వామి వారి దేవస్థాన ప్రాంగణంలో కూచిపూడి భరతనాట్య ప్రదర్శన పోటీలు నిర్వహిచనున్నట్లు ఆలయ కార్య నిర్వాహక కార్యదర్శి కోటిరెడ్డి, దేవస్థాన చైర్మన్ రావువారి వెంకట శివప్రసాద్ ఆదివారం ప్రకటలో తెలిపారు. పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు చెప్పారు. పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## అమ్మవారి చీరల వేలం పాట



అమ్మవారి చీరల వేలంపాటలో పాల్గొన్న మహిళలు

పర్చూరు, ఆగస్టు 25 : పర్చూరు గ్రామ దేవత శ్రీ అద్దంకి నాంచారమ్మ అమ్మవారి తిరునాళ్ల సందర్భంగా భక్తులు అమ్మవారికి సమర్పించిన చీరలకు దేవదాయ శాఖ అధ్వర్యంలో ఆదివారం బహిరంగ వేలం పాట నిర్వహించారు. పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని అమ్మవారి చీరలను దక్కించుకునేందుకు పోటీ పడ్డారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహక అధికారి కోటిరెడ్డి, పెద్ద కాపు, ఆలయ వంశ పారంపర్య అర్చకులు తులసి చంద్రయ్య, తులసి భిక్షాలు, మహిళలు పాల్గొన్నారు.

# నిరుపేదలను లక్షాధికారులను చేస్తాం



మహిళలను సన్మానిస్తున్న వెలుగు ఏపీఎం సురేంద్రబాబు

బల్లికురవ, ఆగస్టు 25 : లఖ్ పతి దీదీ కార్యక్రమంలో భాగంగా 100 రోజుల్లో పొదుపు సంఘాలలో ఉన్న నిరుపేద మహిళలను లక్షాధికారులను చేస్తామని వెలుగు ఏపీఎం సురేంద్రబాబు తెలిపారు. ఆదివారం వెలుగు కార్యాలయంలో అయిదుగురు మహిళను సత్కరించి వారికి సర్టిఫికెట్లను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రతి మహిళను లక్షాధికారులను చేసేందుకు ప్రత్యేక కార్యక్రమం అమలు చేస్తున్నారని బల్లికురవ మండలంలో 190 మంది మహిళలను గుర్తించి వారిని లక్షాదికార్లను చేసేందుకు ప్రణాళిక రుపోందించామని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పందిరి అంజిబాబు, సీసీలు విజయ రాణి, పేరయ్య, అధ్యక్షురాలు రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

అద్దంకిటౌన్ : మహిళలకు లక్షాధికారులు కావడానికి ఉన్న అవకాశాలను తెలియజేసి సుస్థిరమైన జీవనోపాధి కోసం అవసరమైన ఆర్థిక తోడ్పాటు రుణాల అందించాలని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ లైవ్ ప్రోగ్రాం ద్వారా తెలియజేయడం జరిగిందని వెలుగు ఏపీఎం కోటేశ్వరరావు తెలిపారు. ఆదివారం స్థానిక వెలుగు కార్యాలయంలో లఖ్ పతి దీదీ లైవ్ కార్యక్రమం ద్వారా ప్రధాని మాట్లాడారు. సంవత్సరానికి కుటుంబ ఆదాయం లక్ష లోపు ఉన్న వారిని గుర్తించి వారికి ఆర్థిక తోడ్పాటు, సాంకేతిక సహకారం, శిక్షణ అందించి వారికి లక్షకు పైగా ఆదాయం వచ్చేలా చేయడమే పథకం లక్ష్యమని తెలిపారు. అనంతరం పనిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వీవోఏలను, ప్రొటెన్షియల్ లఖ్ పతి దీదీలను ఏపీఎం కోటేశ్వరావు, సీసీలు సర్టిఫికెట్‌లను అందజేసి సన్మానించారు. సీఐఎఫ్, స్త్రీనిధి, బ్యాంక్ రుణాలకు సంబంధించి రూ.86.50లక్షల చెక్కును వీవోఏలకు పంపిణీ చేశారు.



ప్రతిభ చూపిన వీవోఏలను సన్మానిస్తున్న ఏపీఎం కోటేశ్వరరావు

మేదరమెట్ల : మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలన్నదే ప్రభుత్వాల లక్ష్యమని ఎంపీపీ సాధినేని ప్రసన్నకుమారి అన్నారు. ఆదివారం వెలుగు కార్యాలయంలో లఖ్ పతి దీదీ లైవ్ ప్రోగ్రాం చూడడానికి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 3 కోట్ల మంది మహిళలను లక్షాధికారులుగా మార్చడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. యూనిట్లను ఏర్పాటు చేయించి వారికి సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ సందర్భంగా రుణాలు పొంది యూనిట్‌లు నడుపుతున్న 5గురిని సన్మానించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు తుళ్లూరి వెంకట రమణ, ఏపీఎం అనూరాధ, సీసీలు, వీవోఏల సంఘం కార్యదర్శి మారుతి, కోశాధికారి సుబ్బాయమ్మ, చాట్లా జాన్సీ సిబ్బంది పాల్గొన్నారు.



ప్రత్యేక అలంకరణలో వీర్ల గంగమ్మ

## వీర్ల గంగమ్మకు ప్రత్యేక పూజలు

బల్లికురవ, ఆగస్టు 25 : శ్రావణ మాసం ఆదివారం సందర్భంగా వీర్ల గంగమ్మ దేవాలయం వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంతో ప్రసిద్ధి చెందిన గంగమ్మ దేవాలయానికి పలు గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి పూజలు చేశారు. ఈసందర్భంగా అమ్మవారి మూల విరాట్‌ను ప్రత్యేకంగా అలంకరించారు. గంగమ్మ దేవాలయం నలువైపులా ఉన్న గ్రానైట్ క్వారీల యజమానులు, కార్మికులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ట్రాలీ ఆటో బోల్తా

అద్దంకి, ఆగస్టు 25 : టైరు పేలడంతో ఆటో బోల్తా పడింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని తిమ్మాయపాలెం సమీపంలో దర్శి నుంచి గుంటూరుకు చిక్కుడుకాయల బస్తాలతో వెళ్తున్న ఆటో ఆదివారం సా యంత్రం టైరు పగిలిపోవడంతో రోడ్డు మార్జిన్‌లోకి దూసుకుపోయి బోల్తా ప డింది. దీంతో బస్తాలు చిందబందరగా పడ్డాయి. ఎవరికీ ఎలాంటి గాయాలు కాకపోవడంతో ఊపిరిపీల్చుకున్నారు.



బోల్తా పడిన ఆటో



రామకోటేశ్వరరావును అభినందిస్తున్న ఆర్యవైశ్య నేత గార్లపాటి

## కన్యకాపరమేశ్వరి దేవస్థాన అధ్యక్షునిగా ఊటుకూరి ఏకగ్రీవం

అద్దంకి, ఆగస్టు 25 : అద్దంకి పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం, కల్యాణ మండపం అధ్యక్షునిగా ఊటుకూరి రామకోటేశ్వరరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సభ్యుల సర్వసభ్య సమావేశం ఆదివారం వాసవీ కల్యాణ మండపంలో జరిగింది. ఈ సమావేశంలో రామకోటేశ్వరరావును ఎన్నుకున్నారు. ఆయన 5 సంవత్సరాల పాటు పదవీకాలంలో కొనసాగనున్నారు. ఇప్పటి వరకు రెండు విడతలు కోట శ్రీనివాసకుమార్ 10 సంవత్సరాల పాటు అధ్యక్షునిగా ఉన్నారు. ఈ సందర్భంగా రామకోటేశ్వరరావును ఆర్యవైశ్య నేతలు కోట శ్రీనివాసకుమార్, చిన్ని శ్రీనివాసరావు, గార్లపాటి శ్రీనివాసరావు, భోజన పల్లి సత్యనారాయణ, చుండూరి మురళీసుధాకర్, చిన్ని శ్రీమన్నారాయణ, మురళీకృష్ణ, వీరయ్య, పీఎస్ కోటేశ్వరరావు, గోపు శ్రీనివాసరావు అభినందించారు.

## మణికేశ్వరంలో సిమెంట్ బల్లల ఏర్పాటు



సిమెంట్ బల్లలు

అద్దంకి, ఆగస్టు 25 : మండలంలోని మణికేశ్వరంలో ఐటీడీపీ నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ కరిముల్లా ఆదివారం రెండు సిమెంట్ బల్లలను ఏర్పాటు చేశారు. ప్రధాన కూడలిలో గ్రామస్థులు కూర్చునేందుకు బల్లలు ఏర్పాటు చేసినట్లు కరిముల్లా తెలిపారు.

# వైట్‌బర్లీ పొగాకు నారుమడుల పెంపకంపై ఆసక్తి

**పలు గ్రామాలలో సాగు చేస్తున్న రైతులు**

బల్లికురవ, ఆగస్టు 25 : గత ఏడాది వైట్ బర్లీ పొగాకు నారుకు మంచి డిమాండ్ వచ్చి అధిక ధరలు పలికి లాభాలు వచ్చాయి. దీంతో ఈ ఏడాది మరింత మంది రైతులు పొగాకు నారు పెంపకంపై ఆసక్తి చూపుతున్నారు. పలు గ్రామాల్లో రైతులు నాలుగు నెలల వ్యవధిలోనే పలు విడతలుగా పొగాకు నారు మడులు పెంపకాన్ని చేపట్టేందుకు ప్రణాళికతో ముందుకెళ్తున్నారు. కొందరు రైతులు అయితే నీటి వసతి ఉన్న భూములను కౌలుకు తీసుకొని వైట్ బర్లీ నారు పెంపకం చేపడుతున్నారు. పొగాకు సాగు కూడా ఈ ఏడాది అధికం అవుతుందని పలువురు రైతులు అంటున్నారు.


మండలంలోని వేమవరం, గంగపాలెం, కొనిదెన, మల్లాయపాలెం, కొప్పెరపాలెం, నక్కబొక్కలపాడు, బల్లికురవ గ్రామాలలో రైతులు గత పది హేను రోజుల నుంచి సుమారు 20 ఎకరాల్లో పొగ నారుమడులు పెంపకం చేపట్టారు. ఎకరం పొగాకు మొక్కలు మూడు వందల ఎకరాలకు సరిపడతాయని రైతులు చెప్తున్నారు. ఎకరాకు 9 వేల మొక్కలు వరకు నాటుతారని గత ఏడాది కూడా ఆరు వేల పొగాకు మొక్కల మూట 12 వేల వరకు అమ్మకాలు జరిగాయని, పెట్టుబడి పోను ఎకరాకు రూ.లక్ష వరకు ఆదాయం వచ్చిందని రైతులు తెలిపారు. ఈ ఏడాది కూడా అలానే అమ్మకాలు ఉంటాయనే ఆశతో పొగ నారు మడులు సాగు చేస్తున్నామని రైతులు తెలిపారు. కొందరు రైతులు నీటి వసతి తక్కువగా ఉన్న డ్రిప్ పద్ధతిన పొగ నారు మడుల పెంపకం చేస్తున్నారు. వైట్ బర్లీ పొగాకు మొక్కలను పలు ప్రాంతాల నుంచి రైతులు వచ్చి కొనుగోలు చేశారని అందుకే ఎక్కువ మంది రైతులు ఇప్పుడు నారు మడులు సాగు చేస్తున్నారని రైతులు తెలిపారు. జనవరి వరకు పలు విడతలుగా నారు అందుబాటులో ఉండేలా పెంపకం చేస్తున్నట్లు చెప్పారు. వైట్ బర్లీ పంట సాగు కూడా ఈడాది పెరుగుతుందని గత ఏడాది క్వింటా పొగాకు రూ.15వేల దర పలికిందన్నారు. వరి సాగు అయ్యే భూములలో కూడా రైతులు పొగాకు సాగు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారని పలువురు తెలిపారు. మొత్తంమీద ఈ ఏడాది వైట్ బర్లీ పొగాకుపైనే రైతులు ఎంతో ఆశలతో ఉన్నారు.



మల్లాయపాలెంలో పొగాకు మడులలో కలుపు తీస్తున్న కూలీలు



వైట్‌బర్లీ నారు మడులు



## నేడు కృష్ణాష్టమి

పలు ఆలయాల్లో ఉత్సవాలు

నేడు (సోమవారం) శ్రావణ బహుళ అష్టమి. శ్రీకృష్ణుడు పుట్టినరోజు కృష్ణాష్టమిని జరుపుకోనున్నారు. జిల్లాలోని పలు కృష్ణమందిరాలను విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. పలుచోట్ల ఉత్సవాలు నిర్వహించడంతోపాటు ఉట్టి మహోత్సవాన్ని చేపట్టనున్నారు. చిన్నారులను చిన్నికృష్ణుడి వేషధారణలో తీర్చిదిద్ది, ఇంట్లోకి ప్రవేశిస్తున్నట్లు పాదముద్రలు చిత్రీకరిస్తారు. నెల్లూరులోని ఇస్కాన్ సిటీతోపాటు అన్నీ వైష్ణవాలయాల్లో వేడుకల నిర్వహణకు ఏర్పాట్లు చేశారు.

- జిల్లాలోని పలు ప్రాంతాల్లో చోరీలు
- సీసీ ఫుటేజీకి దొరక్కుండా ముఖానికి మాస్కులు
- నిందితులు కొత్తవారు కావడంలో కష్టంగా రికవరీలు
- అప్రమత్తత ఒక్కటే మార్గం

ఈనెల 8న దర్గామిట్టలో చోరీకి యత్నిస్తుండగా సీసీ ఫుటేజీలో నమోదైన నిందితుడి చిత్రం



# బిహార్ దొంగల బీభత్సం

నెల్లూరు, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో బిహార్, ఉత్తరప్రదేశ్(యూపీ) రాష్ట్రాల దొంగల దండు పడింది. ఇంటికి తాళం వేస్తే చాలు సంపద మొత్తం చోరీకి గురవుతోంది. నిందితులు కొత్తవారు, అందులోనూ పక్కరాష్ట్రాలకు చెందిన వారు కావడంతో వారిని గుర్తించడం, చోరీ సొత్తు రికవరీ చేయడం పోలీసులకు కష్టమవుతోంది. వివిధ కారణాలతో పోలీసులు నిస్సహాయులుగా మారుతున్న నేపథ్యంలో ప్రజలే అప్రమత్తంగా ఉండటం మంచిదనే భావన సర్వత్రా వ్యక్తమవుతోంది.

- ఈనెల 8న దర్గామిట్ట సీసీఎస్ నగర్‌లో చోరీ జరిగింది. యజమానులు ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో ప్రధాన ద్వారం పగులగొట్టి కబోర్డ్‌లోని రూ. 2.50 లక్షలు పట్టుకుపోయారు.
- అదేరోజు వెంకటేశ్వరపురం లక్ష్మీవీధిలో తాళం వేసిన ఇంట్లోకి చొరబడి రూ. 10లక్షల విలువైన బంగారు,వెండి ఆభరణాలు, వస్తువులను దొంగలించారు
- ఈనెల 11న ఎఫ్‌సీఐ కాలనీలో తాళం వేసిన ఇంట్లోకి చొరబడి రూ. 23లక్షల విలువైన బంగారు ఆభరణాలు, మోటారు సైకిల్‌ను ఎత్తుకెళ్లారు.

ఇవి ఉదాహరణలు మాత్రమే. ఇటీవల జిల్లాలో ఈ తరహా దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయి.

**చేయితిరిగిన దొంగల ముఠా**

జిల్లాలో సంచరిస్తున్న దొంగల ముఠా చోరవృత్తిలో ఆరితేరినట్లుగా పోలీసులు భావిస్తున్నారు. ఇంట్లో మనుషులు నిద్రిస్తున్నా, శబ్దం రాకుండా తలుపులు పగులగొట్టి చోరీ చేయడం వీరి నైపుణ్యానికి నిదర్శనం. కాగా దొంగతనానికి సంబంధించిన ఎలాంటి ఆధారాలు లభించకుండా జాగ్రత్త పడటం కూడా విశేషం. ఈనెల 8న నెల్లూరు దర్గామిట్టలో జరిగిన చోరీ ఘటనలో ఇంట్లో మనుషులు నిద్రిస్తుండగానే శబ్దం రాకుండా ప్రధాన ద్వారం పగులగొట్టి హాల్‌లో ఉన్న విలువైన వస్తువులు,నగదు దోచుకెళ్లారు. ఈ దొంగతనానికి సంబంధించిన సీసీ ఫుటేజీలో దొంగలు గడ్డపార చేతపట్టుకొని ఇంట్లోకి ప్రవేశించిన దృశ్యాలు నమోదయ్యాయి. బెడ్‌రూంలో నిద్రిస్తున్న వారికి ప్రధాన ద్వారం బద్దలు కొట్టిన శబ్దం వినబడకుండా జాగ్రత్తలు తీసుకున్నారంటే చోరవృత్తిలో వీరి నైపుణ్యం ఏ పాటిదో అర్థం అవుతుంది. అలాగే పైమూడు దొంగతనాల్లో ఒక్క ఆధారం కూడా లభించకుండా జాగ్రత్త పడటం మరో విశేషం. ముఖాలను ఏమాత్రం గుర్తుపట్టడానికి వీలు లేకుండా తల వెంట్రుకలతో సహా మొత్తం కవర్ చేస్తూ గుడ్డకానీ, మాస్కులు కానీ ధరిస్తారు. హేర్‌స్టైల్ కనిపించినా గుర్తుపడతారనే ఉద్దేశంతో మరిన్ని జాగ్రత్తలు పడుతున్నారు. చేతులకు గ్లౌజులు వేసుకోవడం ద్వారా వేలిముద్రలు లభించకుండా చూసుకుంటున్నారు. ఈ జాగ్రత్తల కారణంగా సీసీ ఫుటేజీలో రికార్డు అయినా దొంగలను గుర్తించడానికి ఏ మాత్రం ఆస్కారం ఉండదు.



నెల్లూరు నవాబుపేటలో చోరీకి పాల్పడుతుండగా సీసీ ఫుటేజీలో నమోదైన చిత్రం(ఫైల్)

**బిహార్, యూపీ ముఠాగా అనుమానం**

దొంగల హావభావాలు, నేరవిధానం, వినియోగించే వస్తువుల ఆధారంగా వీరు బిహార్, యూపీ రాష్ట్రాలకు చెందిన దొంగల ముఠాగా పోలీసులు అనుమానిస్తున్నారు. వీరు వాడే చెప్పులు, దుస్తులు ధరించే తీరుపై అనుమానాలకు మరింత బలం చేకూర్చుతున్నాయి. పైగా చోరీ చేసిన మోటారు సైకిళ్లు కూడా ఆనవాళ్లు లేకుండా పోవడంతో ఖాకీ సినిమా తరహాలో ఈ ముఠా ఏదైనా లారీ లాంటి భారీ వాహనాన్ని వెంట తెచ్చుకొని అందులో ఎప్పటికప్పుడు చోరీ సొత్తును రాష్ట్ర సరిహద్దులను దాటిస్తున్నారేమో అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ అనుమానాలే నిజమైతే చోరీలకు ఒకరిద్దరు రాలేదని, పెద్ద ముఠానే జిల్లాలో ప్రవేశించిందని భావించవచ్చు.

**స్థానికులు కానేకాదు**

ప్రస్తుతం ఇళ్లను కొల్లగొడుతున్న దొంగలముఠా సభ్యులు స్థానికులు కాదని పోలీసులు భావిస్తున్నారు. ఇందుకు బలమైన కారణాలు ఉన్నాయి. స్థానికంగా ఉండే ఇరుగు,పొరుగు దొంగలైతే రోజుకు ఒక ఇంటిని లక్ష్యంగా చేసుకొని కాపుకాచి, అదను దొరికినప్పుడు దొంగతనాలకు పాల్పడుతారు. కానీ నెల్లూరు నగరంలో చోరీకి పాల్పడిన ముఠా ఏదో ఒక ఇంటినే టార్గెట్ చేసుకోలేదు. ఒక్కొక్క రోజు నాలుగైదు ఇళ్లలో చోరీలకు పాల్పడుతున్నారు. కిటికీలు, ఇతర మార్గాల నుంచి ఇంట్లోని మనుషులను, స్థోమతను గమనించి చోరీలు చేస్తున్నారు. ఈ కోణంలో చూస్తే వీరు స్థానికులు కాదని, పక్క రాష్ట్రాల నుంచి వచ్చిన దొంగల ముఠాగా పోలీసులు అనుమానిస్తున్నారు.

**అప్రమత్తతే శ్రీరామరక్ష**

దొంగతనాల విషయంలో పోలీసులనే పూర్తి స్థాయిలో బాధ్యులను చేయడం సరైన పద్ధతి కాదు. ఎవరికి వారు జాగ్రత్తగా ఉంటే చాలా వరకు నష్టాలను నివారించుకునే అవకాశం ఉంది. సాధ్యమైనంత వరకు విలువైన బంగారం ఆభరణాలను ఇంట్లో ఉంచుకోవడం కంటే బ్యాంకులు లేదా ఇతర సురక్షితమైన ప్రదేశాల్లో దాచుకోవడం ఉత్తమం. అత్యవసరానికి కొంత సొమ్ము తప్ప మిగిలిన నగదును బ్యాంకుల్లో డిపాజిట్ చేసుకోవడం అన్నింటికన్నా ఉత్తమం. ఇంటికి తాళం వేసుకొని బయటి ప్రాంతాలకు వెళ్లే సమయంలో విలువైన ఆభరణాలు, నగదును వెంట తీసుకెళ్లడం, లేదా నమ్మకస్తులకు అప్పగించి వెళ్లడం మరో మార్గం. ఎక్కువ రోజులు డోర్ లాక్ చేయాల్సి వస్తే సమీపంలోని పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వడం, ఇరుగుపొరుగుకు చెప్పి వెళ్లడం, వీలైతే ఇంటికి సీసీ కెమరాలు అమర్చుకోవడం లాంటి జాగ్రత్తలు తీసుకుంటే చాలావరకు దొంగల బారినుంచి తప్పించుకునే వీలుంటుంది. ఆ దిశగా ప్రజలు ప్రయత్నించాలి.

## కందుకూరు సబ్ కలెక్టరుగా శ్రీపూజ



శ్రీపూజ

**కందుకూరు, ఆగస్టు 25:** కందుకూరు సబ్ కలెక్టరుగా తిరుమాని శ్రీపూజ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీచేశారు. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం మండలం దొంగపిండి గ్రామానికి చెందిన శ్రీపూజ తండ్రి ప్రభుత్వ ఉద్యోగి. ఆమె సూరత్ ఎన్ఐటీలో బీటెక్ పూర్తిచేసి సివిల్స్‌కు ప్రిపేర్ అయ్యారు. రెండో ప్రయత్నంలోనే సివిల్స్‌లో 62వ ర్యాంకు సాధించిన ఆమె ఆంధ్రా క్యాడర్‌కి నియమితులయ్యారు. ప్రొబేషనరీ పీరియడ్ పూర్తయిన వెంటనే తొలి పోస్టింగ్‌గా ఆమెను కందుకూరు సబ్‌కలెక్టరుగా నియమించారు. కాగా ఇప్పటివరకు కందుకూరు సబ్‌కలెక్టరుగా పనిచేసి నాలుగురోజులక్రితం కర్నూలు కార్పొరేషన్ కమిషనర్‌గా బదిలీ అయిన జీ విద్యాధరిని అక్కడి నుంచి మార్పుచేసి చిత్తూరు జేసీగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదివారం ఉత్తర్వులు జారీచేశారు.

## ప్లీజ్.. హెల్ప్ !

- ఆక్రమణల తొలగింపునకు సహకరించండి
- రెవెన్యూ, పోలీసులకు లేఖ రాసిన ఇరిగేషన్ అధికారులు
- ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

**నెల్లూరు, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి) :** నెల్లూరు రూరల్ మండలం అల్లీపురంలోని అక్రమ లేఅవుట్‌లో కాలువను ఆక్రమించి నిర్మించిన రోడ్లను తొలగించేందుకు సహకరించాలని రెవెన్యూ, పోలీసు అధికారులను ఇరిగేషన్ ఇంజనీర్లు కోరారు. ఈ మేరకు ఇరిగేషన్ అధికారులు శనివారం లేఖ రాశారు. ఈనెల 24వ తేదీన 'ఈ సారి కోడూరు కబ్జా' శీర్షికన ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి ఇరిగేషన్ అధికారులు స్పందించారు. కోడూరు, లేబూరు, బురద కాలువల ఆక్రమణలపై నెల్లూరు రూరల్ తహసీల్దార్, నెల్లూరు రూరల్ సీఐలకు లేఖ రాశారు. తమ కాలువలను సర్వే చేసి హద్దులు నిర్ణయిస్తే ఆక్రమణలు తొలగిస్తామని పేర్కొన్నారు. ఈ ఆక్రమణల తొలగింపునకు పోలీసు బందోబస్తు ఇవ్వాలంటూ కోరారు. అయితే ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందిస్తారా..? అన్నది ఆసక్తిగా మారింది. ఆక్రమణలు తొలగించాలని ఏడాది క్రితం హైకోర్టు ఆదేశించినా నెల్లూరు ఆర్డీవో నోటీసులు ఇచ్చి వెనక్కు తీసుకున్నారు. ఆ ధైర్యంతో ఆక్రమణదారులు తాజాగా మరో కాలువను ఆక్రమించి రోడ్డు వేశారు. అక్రమార్కులు బరితెగించి రైతుల ఆస్తులు ఆక్రమిస్తుంటే అధికార యంత్రాంగం కాసుల మత్తులో తూలుతూ ఉంది.

## ఆర్టీసీ బస్సులు పెంచాలి

- ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అయ్యప్పరెడ్డి



నాయకత్వ క్లాసుల్లో మాట్లాడుతున్న ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర నాయకులు

**నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట),ఆగస్టు 25:** ఏపీఎస్ ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రెండు రోజులుగా జెట్టి శేషారెడ్డి భవన్‌లో జరుగుతున్న తరగతులు ఆదివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అయ్యప్పరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల సంఖ్య పెంచి ప్రయాణికులకు తగిన సౌకర్యాలు కల్పించాలని కోరారు. సీఐటీయూ నాయకుడు ఎం మోహన్‌రావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు న్యాయ పరంగా రావాల్సిన రాయితీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ఎస్‌కే జిలానీబాషా, డిప్యూటీ జనరల్ సెక్రటరీ కట్టా సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.



పొదుపు సంఘాల మహిళలకు రుణాల చెక్కును అందచేస్తున్న డీఆర్‌డీఏ పీడీ కేవీ సాంబశివారెడ్డి

## మహిళలను లక్షాధికారులను చేయటమే లక్‌పతి దీదీ ప్రధాన లక్ష్యం

- డీఆర్‌డీఏ పీడీ సాంబశివారెడ్డి

**నెల్లూరు(హరనాథపురం), ఆగస్టు 25:** స్వయం సహాయక సంఘాల మహిళలను లక్షాధికారులను చేయడమే లక్‌పతి దీదీ లక్ష్యమని డీఆర్‌డీఏ పీడీ కేవీ సాంబశివారెడ్డి తెలిపారు. లక్‌పతి దీదీ కార్యక్ర మంలో భాగంగా మహారాష్ట్రలోని జలగాన్ నుంచి ఆదివారం లైవ్ ద్వారా దేశంలోని మహిళా సంఘా లను ఉద్దేశించి ప్రధాని మోదీ మాట్లాడారు. ఆ లైవ్ కార్యక్రమాన్ని కలెక్టరేట్‌లోని తిక్కన భవన్ నుంచి పొదుపు మహిళలు, డీఆర్‌డీఏ పీడీ తదితరులు తిలకించారు. అనంతరం సాంబశివారెడ్డి మాట్లాడుతూ ఈ ఏడాది జిల్లాలోని పొదుపు సంఘాల్లో ఉన్న 1.20 లక్షలమంది మహిళలను లక్షాధికారులను చేయటమే లక్ష్యంగా లక్‌పతి దీదీ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే కమ్యూనిటీ రిసోర్సు పర్సన్స్ ద్వారా మహిళల ఎంపికను పూర్తి చేసినట్లు చెప్పారు. ప్రధాని మోదీ సంకల్పం మేరకు జిల్లాలోని స్వయం సహాయక సంఘాల మహిళలకు వివిధ వ్యాపారాలకు అవసరమైన శిక్షణ, మార్కెటింగ్ సౌకర్యాలు, రుణం సౌకర్యం కల్పించి వారి జీవనప్రమాణాలను మెరుగు పరిచేందుకు కృషిచేస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం పొదుపు సంఘాల మహిళలకు ప్రశంసా పత్రాలు అందచేశారు. 869 స్వయం సహాయక సంఘాలకు రూ.105.75 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కును, ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల ద్వారా రూ. 7కోట్ల ఉన్నతి రుణాలు, స్త్రీనిధి ద్వారా రూ.50కోట్ల బ్యాంకు చెక్కులను అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు శారమ్మ, ఏపీడీ రాజు, ఏపీఎంలు, డీపీఎంలు, పొదుపు సంఘాల మహిళలు, డీఆర్‌డీఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు స్టేషన్‌లో దొంగలు పడ్డారు !?

- సేఫ్‌లాకర్‌లో కనిపించని రూ.50 లక్షల విలువైన బంగారం
- వెంకటాచలం ఠాణా పరిధిలో ఘటన
- వివిధ కేసుల్లో పట్టుబడ్డ వాహనాలూ గల్లంతు
- వివాదాస్పద ఎస్సై సమయంలో జరిగినట్లు అనుమానం
- గత ప్రభుత్వంలో తొక్కిపెట్టిన ఉన్నతాధికారులు
- తాజాగా కొత్త అధికారుల రాకతో బట్టబయలు

**నెల్లూరు, ఆగస్టు 25 (ఆంధ్రజ్యోతి):** పోలీసు స్టేషన్‌ల్లో దొంగలు పడ్డారా... వెంకటాచలం పోలీసుఠాణాలోని సేఫ్ లాకర్‌లో ఉంచిన బంగారం మాయమైందా... సుమారు రూ.50 లక్షల విలువైన బంగారాన్ని రక్షించాల్సిన పోలీసులే భక్షించారా..? అంటే విశ్వసనీయవర్గాల నుంచి అవుననే సమాధానం వినిపిస్తోంది. ఓ కేసులో పట్టుబడిన బంగారం పోలీసు స్టేషన్‌లో సేఫ్‌గా ఉండాల్సి ఉండగా, ప్రస్తుతం అది కనిపించడం లేదని సమాచారం. అక్కడ పనిచేసిన ఓ వివాదాస్పద ఎస్సై హయాంలో ఈ బంగారంపై కేసు నమోదు చేశారని, ఆ బంగారాన్ని హ్యాండ్‌ఓవర్ చేసుకున్నట్లు సంతకాలు పెట్టి ఉన్నది కూడా సదరు వివాదాస్పద ఎస్సైనేనని తెలుస్తోంది. ఆ ఎస్సై పని చేసిన సమయంలోనే సుమారు 800 గ్రాముల వరకు ఉన్న ఆ బంగారం మాయమైనట్లు పోలీసువర్గాలు అంటున్నాయి. అయితే ఆ ఎస్సై వెంకటాచలం నుంచి బదిలీ అయ్యి ఏడాదన్నర దాటింది. ఈ వ్యవహారం ఇప్పుడు బయటపడడం పలు అనుమానాలకు తావిస్తోంది. కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక పోలీసుల బదిలీలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే వెంకటాచలం స్టేషన్‌కు కూడా కొత్త అధికారులు వచ్చారు. సాధారణంగా పాత అధికారి చార్జి అప్పగించేటప్పుడు అప్పటి వరకూ సేఫ్ కస్టడీలో ఉన్న వస్తువులను కూడా అప్పగించి వెళతారు. అయితే ఇప్పుడు కొత్త సీఐ వచ్చాక పాత కేసుకు సంబంధించిన బంగారం సేఫ్ లాకర్‌లో లేదని గుర్తించినట్లు తెలిసింది. బంగారం మాయం గురించి స్టేషన్‌లో ఆరా తీయగా, గతంలో జరిగిన వ్యవహారాలు వెలుగులోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుత సీఐ బంగారం మాయంపై ఉన్నతాధికారులకు నివేదించారు. ఈ అంశం ఇప్పుడు పోలీసు శాఖలో తీవ్ర చర్చనీయాంశమైంది.

**ఏడాది క్రితమే తెలిసినా..**

వెంకటాచలం స్టేషన్‌లో బంగారం కనిపించని విషయం ఏడాది క్రితమే వెలుగులోకి వచ్చినట్లు తెలుస్తోంది. వివాదాస్పద ఎస్సై బదిలీ అయ్యాక కొత్తగా వచ్చిన సీఐ, ఎస్సైలు కొన్ని రోజులకు ఈ విషయాన్ని కనుక్కున్నారు. దీనిపై అప్పట్లోనే ఓ ప్రజాప్రతినిధి, జిల్లా పోలీసు ఉన్నతాధికారి వద్ద పంచాయితీ జరిగినట్లు చెప్పుకుంటున్నారు. బంగారాన్ని సీజ్ చేశాక తాను ఆ బంగారాన్ని స్టేషన్‌లో పనిచేస్తున్న రైటర్‌కు అప్పగించానని, తనకు సంబంధం లేదని సదరు ఎస్సై అప్పట్లో వివరణ ఇచ్చినట్లు తెలిసింది. దీంతో మాయమైన బంగారం మొత్తాన్ని తిరిగి తీసుకురావాలని రైటర్‌కు సూచించినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఆ బంగారంతో తనకు సంబంధం లేదని, విచారణ చేయాలని ఆ రైటర్ వివరణ ఇచ్చినట్లు పోలీసు వర్గాలు చర్చించుకుంటున్నారు. ఆ తర్వాత మరోసారి జరిగిన చర్చల్లో.. మాయమైన బంగారాన్ని ఎస్సై, రైటర్ చెరి సగం తీసుకురావాలంటూ ఉన్నతాధికారులు, ఓ ప్రజాప్రతినిధి ఆదేశించినట్లు సమాచారం. అయినా ఎవరూ బంగారాన్ని అప్పగించలేదు. అయితే సదరు ఎస్సై వైసీపీ నాయకులకు కావాల్సిన వారు కావడంతో తర్వాత ఎవరూ కూడా మాయమైన బంగారం గురించి మాట్లాడలేదు. నాడు ఉన్నతాధికారుల దృష్టికి ఈ విషయం వెళ్లినా వారు తొక్కిపెట్టే ప్రయత్నాలు చేశారు తప్ప విచారణ చేయడం గానీ, రికవరీ చేయడం గానీ చర్యలు తీసుకోవడం గానీ చేయలేదు. అయితే ఇప్పుడు కొత్తగా వచ్చిన అధికారులు భయపడి ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు నివేదించారు. అయితే ఇప్పుడు కూడా ఇదంతా అత్యంత గోప్యంగా జరుగుతుండం గమనార్హం.





వెంకటాచలం పోలీసుస్టేషన్

**వాహనాలూ కనిపించడం లేదట**

బంగారమే కాదు.. పలు కేసుల్లో పట్టుబడ్డ వాహనాలు, వస్తువులు కూడా మాయమైనట్లు విశ్వసనీయవర్గాల సమాచారం. బంగారం పట్టుబడ్డ కేసులో అత్యంత ఖరీదైన ఓవాచ్, మొబైల్‌ను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇప్పుడు అవి కూడా కనిపించడం లేదని తెలుస్తోంది. ఇక కొన్ని కేసులకు సంబంధించి వాహనాలను సీజ్ చేశారు. అయితే కోర్టు ఆదేశాలు లేకుండానే ఆ వాహనాలను ఎలా వదిలేశారన్నది ప్రశ్నార్థకంగా మారింది. వాటిని వదిలేశారా..? లేక మాయం చేశారా..? అన్న అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఇన్ని అవకతవకలు జరిగినా గడిచిన ఏడాది కాలంగా వెంకటాచలంలో పనిచేసిన పోలీసు అధికారులు ఎందుకు పట్టించుకోలేదన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. దీనిపై స్పందించేందుకు వెంకటాచలంలో పనిచేస్తున్న పోలీసు సిబ్బంది భయపడుతుండడం అనుమానాలకు మరింత బలం చేకూరుస్తోంది. కాగా ఈ వ్యవహారాలన్నింటిపై ప్రస్తుత వెంకటాచలం పోలీసు అధికారులు ఉన్నతాధికారులు నివేదించిన నేపథ్యంలో తదుపరి ఎటువంటి చర్యలు తీసుకుంటారన్నది చర్చనీయాంశంగా మారింది.

## విద్యుత్ శాఖలో ఏఈఈల కొరత


- 114 మందికిగానూ 77 మందే విధుల్లో..
- ఖాళీగా 37 పోస్టులు
- భర్తీపై గత ప్రభుత్వం అశ్రద్ధ
- కొత్త ప్రభుత్వంలోనూ మారని స్థితి
- నియామకాలు చేపట్టాలంటూ ప్రజల వినతి



**జలదంకి, ఆగస్టు 25 :** గంట పాటు విద్యుత్ సరఫరా నిలిచిపోతే గిలగిలా కొట్టుకునేలా ఉంది ప్రజల పరిస్థితి. జిల్లాలో అలాంటి ప్రజావసరమైన విద్యుత్ సరఫరా చేసే శాఖలో ప్రధానమైనవి ఏఈఈ పోస్టులే. అయితే వాటి భర్తీ విషయాన్ని పరిశీలిస్తే ఎవరైనా ముక్కున వేలేసుకోవాల్సిందే. జిల్లాలో మొత్తం 114 ఏఈఈ పోస్టులు ఉండగా, 77 మంది పని చేస్తున్నారు. మిగిలిన 37 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దీన్ని బట్టి చూస్తే సిబ్బంది కొరత విద్యుత్‌శాఖలో తీవ్రంగా ఉందని చెప్పుకోవచ్చు. ఉదాహరణకు ఉదయగిరి నియోజకవర్గ పరిధిలోని 8మండలాలకుగానూ 8 ఏఈ ఈ పోస్టులు ఉన్నాయి. ఒక్క వరికుంటపాడు మినహా మిగిలిన ఏడుచోట్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీరిస్థానంలో సబ్‌ఇంజనీర్లను కొన్ని చోట్ల, పక్క ప్రాంతాల్లో పనిచేస్తున్న వారికి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఐదేళ్లుగా వారే విధులు నిర్వహిస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఖాళీల భర్తీపై శ్రద్ధ చూపలేదు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలోనూ తీరు మార లేదు. ఏఈఈ పోస్టులు భర్తీ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

**మెట్టకు వచ్చేందుకు విముఖత**

డెల్టాప్రాంతంలో రొయ్యల చెరువులు, పరిశ్రమలు ఉన్న చోట్ల, ఇతర పట్టణాలు, నెల్లూరు నగరం తదితర ప్రాంతాల్లోనే ట్రాన్స్‌కో ఏఈఈలు పనిచేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఉదయగిరి లాంటి మెట్ట ప్రాంతంలో ఉద్యోగం చేసేందుకు వారు ఇష్టపడడం లేదు. దీంతో ఈ నియోజకవర్గంలో పూర్తి స్థాయిలో ఏఈఈ పోస్టులు గత ఐదేళ్లుగా లేవు. ఆదాయమార్గాలు మెట్ట ప్రాంతంలో తక్కువగా ఉంటాయని, కేవలం గృహ, వ్యవసాయ విద్యుత్ వినియోగదారులే ఈ ప్రాంతంలో ఉండడంతో ఆదాయమార్గాలు ఉండవనే ఉద్దేశంతో అత్యధికులు ఈ ప్రాంతంలో పోస్టింగులకు ఇష్టపడడంలేదు. దీంతో ఈ ప్రాంత ప్రజలకు నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరా అందడంలేదు. దీంతో కరెంటుపోతే ఎప్పుడు వస్తుందో తెలియని దుస్థితి నెలకొంది. ఇకనైనా కొత్త ప్రభుత్వంలో తమకు మంచిరోజులు వచ్చేలా ట్రాన్స్‌కో ఏఈఈ పోస్టులు పూర్తిస్థాయిలో భర్తీ చేయాలని మెట్ట ప్రాంతవాసులు కోరుతున్నారు.

**శ్రీరాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానము**

దర్గామిట్ట, నెల్లూరు సిటీ, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా. Ph:9491000735, 0861-232016
E-Mail:endow-eodmitta@gov.in, srirajrajeswariammavaru@yahoo.com

**ధర్మకర్తల మండలి నియామక ప్రకటన**

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా, నెల్లూరు నగరము, దర్గామిట్టలో వేంచేసియున్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానమునకు దేవదాయ- ధర్మదాయ శాఖ చట్టము 1987 మరియు సవరణ చట్టము 31/2019 ప్రకారము నందు గల 15 పరిచ్ఛేదము ప్రకారము నోటిఫికేషన్ తేది.28-08-2024 నుండి 20 రోజుల అనంతరం ప్రభుత్వము వారు ధర్మకర్తల మండలి నియామకము చేసెదరు.

కావున ఆసక్తి గల వ్యక్తులు ధర్మకర్తగా నియామకము కొరకు నోటిఫికేషన్ ప్రచురించిన తేది.23-08-2024 నుండి 20 రోజుల లోపు (తేది.11-09-2024 లోపు) దేవదాయ-ధర్మదాయశాఖ చట్టం 30/87 నందు గల 17(3) పరిచ్ఛేదము నందు గల నిబంధన 4(1)లో పేర్కొనబడిన నమూనా ఫారం-II ద్వారా ఉప కమీషనరు, దేవదాయ-ధర్మదాయశాఖ, గుంటూరు వారికి తమ దరఖాస్తులు పంపవలయును.

సం/- బి.మహేశ్వరరెడ్డి
ఉప కమీషనరు, దేవదాయశాఖ, గుంటూరు

## వివాహ ఖర్చులకు ఆర్థికసాయం

**ఉదయగిరి రూరల్, ఆగస్టు 25:** పట్టణంలోని దళితవాడకు చెందిన ఈర్ల చిన్నమ్మి కుమార్తె నాగమణి వివాహం సందర్భంగా ఖర్చుల నిమిత్తం మన ఫౌండేషన్ అధినేత, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి ఆదివారం రూ. 5వేలు ఆర్థికసాయం చేశారు. ఈ కార్యక్రమంలో మన ఫౌండేషన్ సభ్యులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా, రైతు సమస్యలను విస్మరించారు : సీపీఎం



శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న గుజ్జుల మల్లికార్జున

**ఉదయగిరి రూరల్, ఆగస్టు 25:** ప్రస్తుత ప్రభుత్వాలు ప్రజా, రైతు సమస్యలను పూర్తిగా విస్మరించాయని సీపీఎం నాయకులు షేక్ ఫరుద్దీన్‌బాషా, గుజ్జుల మల్లికార్జున్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో నియోజకవర్గస్థాయి రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయాలకు భిన్నంగా ప్రజలు, రైతులు, కార్మికుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రత్యామ్నాయ రాజకీయ వ్యవస్థను నిర్మించేందుకు సీపీఎం పని చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కాకు విజయమ్మ, రైతు సంఘం జిల్లా నాయకుడు కాకు వెంకటయ్య, సీపీఎం, సీఐటీయూ నాయకులు కోడె రమణయ్య, బయ్యన్న, గడ్డం నాగేశ్వరరావు, తిరుపతయ్య, నాయబ్ రసూల్, చిన్నఫరుద్దీన్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో నాగారపమ్మకు పూజలు

**సంగం, ఆగస్టు 25:** మండలంలోని కోలగట్లలో వెలసి ఉన్న పురాతన నాగారపమ్మదేవికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి అభిషేకాలు నిర్వహించి పూలతో అలంకరించారు. అనంతరం వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు పొంగళ్లు పొంగించి నైవేద్యం సమర్పించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## జీవించడం అంటే ఒక కళ

**ఆత్మకూరు, ఆగస్టు 25 :** జీవించడం మంటే ఒక కళ అని వెలిశెట్టి నారాయణరావు తెలిపారు. ఆదివారం పట్టణంలోని గ్రంథాలయ ప్రాంగణంలోని సమావేశ మందిరంలో తెలుగు భారతి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన మంచిమాట కార్యక్రమంలో ఆయన ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా తెలుగు భారతి సేవా సమితి కార్యవర్గ సభ్యులు కటారి సుధాకర్ రాధాకృష్ణుల విగ్రహాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కంచి పరమేశ్వరరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ కుడుముల సుధాకర్‌రెడ్డి, తెలుగు భారతి సేవా సమితి అధ్యక్షుడు సోమవరపు సుబ్బరాయుడు, ప్రధాన కార్యదర్శి అన్నపురెడ్డి పెదవెంకటరెడ్డి, ప్రచార కార్యదర్శి కలిశెట్టి రవీంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి కృష్ణాష్టమి వేడుకలు

**దుత్తలూరు(ఉదయగిరి రూరల్), ఆగస్టు 25:** స్థానిక దుత్తలూరు సెంటర్‌లో త్రైత సిద్ధాంతం వారి ఆధ్వర్యంలో సోమవారం నుంచి శనివారం వరకు శ్రీకృష్ణాష్టమి వేడుకలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సోమవారం మండపం వద్ద స్వామివారికి భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమం, భగవద్గీత పఠనంతో వేడుకలు ప్రారంభమవుతాయన్నారు. మంగళవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు స్వామివారి ఊరేగింపు, భగవద్గీత శ్లోకాల పఠనం, సాంస్కృతిక కార్యక్రమాలు, 30న భగవద్గీత శ్లోకాల రాత పోటీలు ఉంటాయన్నారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## ఆలయ అభివృద్ధికి విరాళం

**వింజమూరు, ఆగస్టు 25 :** మండలంలోని చాకలకొండ గ్రామంలో ఉన్న పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ అభివృద్ధికి అంజనాద్రి పీఠం చైర్మన్ జక్కం శ్రీనివాసులురెడ్డి, శ్రీకృష్ణ జనార్ధన అనంతస్వామి రూ.లక్ష విరాళం ప్రకటించారు. ఆలయ కమిటీని త్వరలో నియామకం చేస్తామన్నారు. ఈ కమిటీలో అన్ని వర్గాల వారికి అవకాశం కల్పిస్తామని, సేవాభావం కలిగిన వారు కమిటీలో చేరవచ్చని తెలియజేశారు. భక్తులు, గ్రామస్థులు ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## గంగమ్మకు కుంకుమార్చన



కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

**సంగం, ఆగస్టు 25:** స్థానిక పెన్నానది ఒడ్డున వెలసి ఉన్న గంగమ్మకు శ్రావణ మాసం ఆదివారం సందర్భంగా కుంకుమార్చన నిర్వహించారు. అమ్మవారికి అభిషేకాలు నిర్వహించి పూలతో అలంకరించారు. అనంతరం వేదపండితుల ఆధ్వర్యంలో కుంకుమార్చన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళలు అధికసంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## మహిళలను లక్షాధికారులు చేయడమే ప్రభుత్వ ధ్యేయం

**లింగసముద్రం, ఆగస్టు 25 :** పొదుపు మహిళలను లక్షాధికారులు చేయడమే ప్రభుత్వ ధ్యేయమని వెలుగు ఏపీఎం కె సింహాద్రిరావు చెప్పారు. ఆదివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో లఖ్‌పతి దీదీ అవగాహన లైవ్ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ మహిళలను ఉద్దేశించి ప్రసంగించిన వీడియోను ప్రదర్శించారు. అనంతరం సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెలుగు సీసీలు నారాయణమ్మ, మాధవ, మాధవరావు టీడీపీ నాయకులు వీ బాలకోటయ్య, కిలారి కొండయ్య, మద్దెల రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## రేపు కావలి మండల సమావేశం

**కావలి రూరల్, ఆగస్టు 25:** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఉదయం సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎమ్పీడీవో శ్రీధర్ బాబు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎంపీపీ అలూరు కొండమ్మ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి జడ్పీటీసీ, ఎమ్పీటీసీలు, కోఆప్షన్ సభ్యుడితో పాటు సర్పంచులు, మండల స్థాయి అధికారులు పాల్గొనాలని పేర్కొన్నారు.

## జీతాలు అందక ఆయాల ఆకలి కేకలు



ఎస్ఆర్‌పురం హైస్కూల్‌లో మరుగుదొడ్లు శుభ్రపరుస్తున్న ఆయా

**సీతారామపురం, ఆగస్టు 25:** ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఆయాలు, వాచ్‌మెన్‌లకు ఈ ఏడాది ఏప్రిల్ నుంచి జీతాలు అందకపోవడంతో పూట గడవక అవస్థలు పడుతున్నారు. మండలంలో 46 ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, కస్తూర్బా, ఏపీ మోడల్ స్కూల్, ఉన్నత పాఠశాలలు ఉండగా వీటిలో 47 మంది ఆయాలు, ఆరుగురు వాచ్‌మెన్‌లు పని చేస్తున్నారు. జీతాలపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్న తమకు నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వకపోతే ఎలా బతకాలని, అప్పులు చేసి కుటుంబాలను పోషించుకుంటున్నామని వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి జీతాలు మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయంపై ఎంఈఓ మస్తాన్‌వలిని వివరణ కోరగా ఆయాలు, వాచ్‌మెన్‌ల పెండింగ్ జీతాలు ఆన్లైన్ చేయడం జరిగిందని, త్వరలోనే వారి ఖాతాలో జమవుతాయని తెలిపారు.

## గుండాల హనుమాన్‌రెడ్డి మృతికి మంత్రి ఆనం సంతాపం



నివాళులర్పిస్తున్న రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

**ఆత్మకూరు, ఆగస్టు 25 :** ఆత్మకూరు మాజీ సర్పంచు, సొసైటీ మాజీ అధ్యక్షుడు గుండాల హనుమాన్‌రెడ్డి మృతికి రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సంతాపం తెలిపారు. ఆదివారం ఆయన ఆత్మకూరు పట్టణంలోని హనుమాన్‌రెడ్డి స్వగృహానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. హనుమాన్‌రెడ్డి కుమారుడు, మెడికవర్ ఆసుపత్రి ఎండీ గుండాల అనిల్‌కృష్ణారెడ్డిని, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కంచి పరమేశ్వరరెడ్డి, ఊరిమిండి వెంకటేశ్వర్లురెడ్డి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ జి.వెంకటరమణమ్మ, కౌన్సిలర్ సూరా భాస్కర్‌రెడ్డి, సూరా శ్రీనివాసులరెడ్డి, సూరా శ్రీధర్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ కుడుముల సుధాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను లక్షాధికారులను చేయడమే లక్ష్యం



సీఆర్పీలకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న ఏపీఎం ఖాజారంతుల్లా

**ఉదయగిరి రూరల్, ఆగస్టు 25:** పొదుపు సంఘాల్లో మహిళలను లక్షాధికారులను చేయడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం లక్‌పత్ దీదీ పథకాన్ని ప్రవేశపెట్టిందని వెలుగు ఏపీఎం సయ్యద్ ఖాజారంతుల్లా పేర్కొన్నారు. ఆదివారం ప్రధాని నరేంద్రమోదీ మహారాష్ట్రలో లక్‌పత్ దీదీ పథకాన్ని ప్రారంభించడంతో స్థానిక స్త్రీశక్తి భవనంలో మండల సమైఖ్య ఆధ్వర్యంలో పొదుపు సంఘాల మహిళలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 8,800 మంది పొదుపు మహిళలు ఉండగా లక్‌పత్ దీదీ పథకం కింద తొలి విడతగా 1,750 మందిని ఎంపిక చేశామన్నారు. వీరికి బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి ద్వారా రుణాలు మంజూరుచేయడం జరుగుతుందన్నారు. అనంతరం సీఆర్పీలు, మహిళలకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్ర అధ్యక్షురాలు సువర్ణమ్మ, కోశాధికారి చంద్రకళ, సీసీలు, ఈవోఏలు తదితరులు పాల్గొన్నారు.

## లక్‌పతి దీదీలకు సర్టిఫికెట్ల పంపిణీ

**సంగం, ఆగస్టు 25:** స్థానిక వెలుగు కార్యాలయంలో ఆదివారం 217 మంది పొదుపు మహిళలకు లక్‌పతి దీదీ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన పొదుపు మహిళలు లఖ్‌పతి దీదీలపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ సందేశాన్ని టీవీలో వీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పద్మావతమ్మ, సర్పంచు రమణమ్మ, టీడీపీ నాయకులు గుండ్లపల్లి, శ్రీనివాసులు యాదవ్, బాణా శ్రీనివాసులురెడ్డి, షేక్ బాబు, ఏపీఎం విజయలక్ష్మీ పాల్గొన్నారు.

### చెక్కుల పంపిణీ



అనంతసాగరం: చెక్కు అందజేస్తున్న అధికారులు

**అనంతసాగరం :** స్థానిక వెలుగు కార్యాలయంలో ఆదివారం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన లఖ్‌పత్ దీదీ యోజన కార్యక్రమంలో భాగంగా పలువురు పొదుపు సభ్యులకు వడ్డీలేని రుణాలకు సంబంధించిన చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షురాలు మునగపాటి సునీత, ఎంపీటీసీ రాపూరు సుజాతమ్మ, ఏపీఎం రమణారావు, మండల నాయకులు చల్లా శివారెడ్డి పాల్గొన్నారు.

### వడ్డీలేని రుణాలు

**మర్రిపాడు :** స్థానిక వెలుగు కార్యాలయంలో లఖ్ పతి దీదీ యోజన పథకంకు సంబంధించి జరిగిన సమావేశంలో పొదుపు సంఘాల్లోని 175 మంది సభ్యులకు వడ్డీలేని రుణంగా రూ.5.50 కోట్ల చెక్కు అందించారు. కార్యక్రమంలో ఏపీఎం బుజ్జమ్మ, టీడీపీ మండలధ్యక్షుడు ఆరికట్ల జనార్దన్‌నాయుడు, నాయకులు శాఖమూరి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ధ్యానంతో రోగాలు దూరం

● సీనియర్ పిరమిడ్ మాస్టర్ ఉయ్యూరు శోభ



ఆత్మకూరు : మాట్లాడుతున్న సీనియర్ పిరమిడ్ మాస్టర్ శోభ

**ఆత్మకూరు, ఆగస్టు 25 :** ధ్యాన సాధనతో రోగాలు దూరమవుతాయని, మనిషిలో ప్రశాంతత పెరిగేకొద్ది అతని విజయాలు, శక్తిసామర్థ్యాలు పెరుగుతాయని సీనియర్ పిరమిడ్ మాస్టర్, ఐటి అధికారి ఉయ్యూరు శోభ తెలిపారు. ఆత్మకూరు పట్టణంలో ఆర్టీసీ బస్టాండుకు ఎదురుగా ఉన్న శ్రీషిర్డీసాయి పిరమిడ్ కేంద్రంలో ఆదివారం ధ్యాన-జ్ఞాన శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతు జీవిత లక్ష్యాలు, నమ్మకాలు, ఆలోచనలు, సంకల్పాలు తదితర అంశాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పిరమిడ్ మాస్టర్ డాక్టర్ చంద్రా సుబ్రమణ్యం, చంద్రా విజయ, మూరం వెంకటేశ్వర్లురెడ్డి, పలువురు ధ్యాన సాధకులు పాల్గొన్నారు.

### శాకాహారంపై పిరమిడ్ సద్భావనా యాత్ర




సంగం : ర్యాలీ నిర్వహిస్తున్న పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ సభ్యులు

**సంగం :** పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ ఆధ్వర్యంలో సంగంలో శాకాహారంపై సద్భావనా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని స్థానిక వెంకయ్యస్వామి ఆలయం నుంచి రాజరాజేశ్వరాలయం పీఠధిపతి రాజేశ్వరానందస్వామి ప్రారంభించారు. జాతీయరహదారి కూడలి వరకు ర్యాలీ సాగింది. ఈ కార్యక్రమంలో పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రకృతితో సహజీవనం ఆరోగ్యానికి రక్ష

**వింజమూరు, ఆగస్టు 25 :** ప్రకృతితో సహజీవనం ఆరోగ్యానికి రక్ష అని విజయవాడ సీనియర్ పిరమిడ్ మాస్టర్ బి సాంబశివరావు అన్నారు. ఆదివారం వింజమూరులో వేదవ్యాసా వశిష్ట పిరమిడ్ ధ్యాన మహాశక్తి క్షేత్రంలో ఆత్మజ్ఞానం కార్యక్రమంలో ఆయన పాల్గొని ధ్యాన సాధన అందించారు. శాకాహారం ప్రాముఖ్యతను వివరిస్తూ కరపత్రాలు పంచుతూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుల్లత, హేమలత, రాజేశ్వరి, సుప్రజా, స్వరాజ్యం, పార్వతి, కృష్ణవేణి, ధ్యానులు పాల్గొన్నారు.



అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

# కావలి

## కందుకూరు, ఆత్మకూరు, ఉదయగిరి

● స్థలంలో భారీగా పెరిగిన చిల్లచెట్లు

● ఆచరణకు నోచని కలెక్టర్, ఎమ్మెల్యే ఆదేశాలు

● రాళ్లపాడు ప్రాజెక్టు వద్ద కరువైన ఆహ్లాదం



రాళ్లపాడు ప్రాజెక్టు వద్ద గుడి, పార్కు స్థలంలో పెరిగిన చిల్లచెట్లు

## కలగా మిగిలిన గుడి, పార్కు నిర్మాణం!

**లింగసముద్రం, ఆగస్టు 25 :** రాళ్లపాడు ప్రాజెక్టు సందర్శకులకు మరింత ఆహ్లాదం కలిగించేందుకు ఆ ప్రాంతంలో దేవస్థానంతోపాటు, పార్కు నిర్మించాలన్న కల నెరవేరలేదు. దీంతో అందుకు కేటాయించిన స్థలంలో చిల్లచెట్లు భారీగా పెరిగి అడవిని తలపిస్తోంది. వివరాల మేరకు.. మండలంలోని రాళ్లపాడు ప్రాజెక్టును 2009లో అప్పటి ప్రకాశం జిల్లా కలెక్టర్ దేవానంద్ సందర్శించారు. ప్రాజెక్టు పాత, కొత్త గైడ్ బ్యాంకుల మధ్య ఖాళీగా ఉన్న స్థలాన్ని గుర్తించి గుడి, పార్కు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు అధికారులు ప్రభుత్వాని ప్రతిపాదనలు పంపారా లేదో తెలియదు కానీ అది కార్యరూపం దాల్చలేదు. అలాగే గతంలో అప్పటి కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి సైతం ఇక్కడ భారీ ఆంజనేయ స్వామి విగ్రహం ఏర్పాటుతో పాటు పార్కు నిర్మాణానికి చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అది కూడా నేటికీ ఆచరణకు నోచుకోలేదు. కాగా రాళ్లపాడు ప్రాజెక్టుకు వరద నీరు వచ్చేటప్పుడు, ప్రాజెక్టు పూర్తిగా నిండిన సమయంలో ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రాజెక్టును సందర్శించి ఇక్కడ సందడి చేస్తుంటారు. ఇక్కడి చల్లటి వాతావరణానికి సేద తీరుతుంటారు. అలాగే అన్ని వేళలా అడపాదడపా వచ్చే సందర్శకులతోపాటు వలేటివారిపాళెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన మాలకొండకు వెళ్లే భక్తులు ఈ మార్గంలోనే ప్రయాణిస్తూ ప్రాజెక్టును సందర్శిస్తుంటారు. ఈ నేపథ్యంలో ఇక్కడ గుడి, పార్కు నిర్మాణం జరిగితే ఈ ప్రాజెక్టు పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందే అవకాశం ఉందని, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రాజెక్టు ఆయకట్టు రైతులు, ప్రజలు కోరుతున్నారు.

## వ్యాపారులకు అండగా ఉంటాం

● ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి

**కావలి, ఆగస్టు 25:** ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో వ్యాపారులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు ఇచ్చారని, ఈ ప్రాంత వ్యాపారులకు తాను అండగా ఉంటానని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక ఓ కల్యాణ మండపంలో జరిగిన ది కావలి కిరాణామర్చంట్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా అసోసియేషన్ అధ్యక్షుడు బలసా ప్రసాద్‌తో పాటు నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం కార్యవర్గాన్ని ఎమ్మెల్యే సత్కరించి అభినందించారు. అలాగే ఎమ్మెల్యేను వ్యాపారులు సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కావలిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని, రానున్న ఐదేళ్లలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది రూపురేఖలు మారబోతున్నాయన్నారు. కావలిని గొప్పనగరంగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గుత్తికొండ క్రిషోర్ బాబు, బీద గిరిధర్, పలగాటి శ్రీనివాసులు రెడ్డి, పోతుగంటి అలేఖ్య, పోతుగంటి శ్రీకాంత్, ఆర్యవైశ్యసంఘం కావలి మండల అధ్యక్షుడు తటవర్తి రమేష్, తిరువీధి ప్రసాద్, జనసేన కావలి ఇన్‌చార్జి అళహరి సుధాకర్, పలువురు కిరాణామర్చంట్స్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

## టీడీపీ హయాంలోనే బీసీల అభివృద్ధి

● ఎమ్మెల్యే ఇంటూరిని సన్మానించిన శాలివాహన సంఘం నేతలు



ఎమ్మెల్యే ఇంటూరిని సన్మానిస్తున్న నాయకులు

**కందుకూరు, ఆగస్టు 25:** రాష్ట్రంలో బీసీలు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు పాటుపడింది తెలుగుదేశం పార్టీ అని, బీసీలు సైతం పార్టీకి వెన్నుదన్నుగా నిలిచారని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. పట్టణంలోని జనార్ధన స్వామి కళ్యాణ మండపంలో ఏపీ కుమ్మర శాలివాహన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. శాలివాహనసంఘం రాష్ట్రనాయకులు, నియోజకవర్గంలోని వివిధప్రాంతాలలో ఉన్న కుమ్మరులు అధికసంఖ్యలో హాజరై నాగేశ్వరరావును ఘనంగా సన్మానించారు. అనంతరం నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావానికి ముందు బీసీలకు రాజకీయాల్లో ప్రవేశం నామమాత్రంగా ఉండేదని, వారిని పెద్దసంఖ్యలో చట్టసభలకు ఎన్నికయ్యేలా చూడటంతో పాటు స్థానికసంస్థల్లో రిజర్వేషన్లు కల్పించి ఎన్టీఆర్ ఎంతో ప్రోత్సహించారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో బీసీల కోసం కార్పొరేషన్లు ఏర్పాటు చేసిన జగన్ ఒక్కరూపాయి కూడా ఖర్చుచేయలేదన్నారు. కార్యక్రమంలో ఏపీ శాలివాహనసంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఐలాపురం భాస్కరశ్రీనివాస్, స్థానిక నాయకులు అద్దంకి సుబ్బారావు, కరేటి రామరాఘవులు, కలికివాయి మాల్యాద్రి, కలికివాయి కృష్ణ, ఆముదాలపల్లి మాల్యాద్రి, అద్దంకి మాల్యాద్రి, చీర్లదిన్నె మాల్యాద్రి, ముసిలిమడుగు కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



గురువులను సత్కరిస్తున్న పూర్వవిద్యార్థులు

**కావలిటౌన్, ఆగస్టు 25:** అందరూ 60 ఏళ్ల పైబడి షష్టిపూర్తి చేసుకున్నవారే. వయసును మరిచి ఆటపాటలతో ఉల్లాసంగా జరిగిన పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక పాతరోజుల స్నేహ బంధాన్ని గుర్తు చేసింది. ఆదివారం పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో 1978-79 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. సరస్వతీ పూజతో కార్యక్రమం ప్రారంభించిన అనంతరం పూర్వ విద్యార్థులైన డాక్టర్ శ్రీరామ్ మనోహర్, కిషోర్, ఖదీర్‌లు తదితరులు చదువు చెప్పిన గురువులు సూర్యప్రకాష్‌రావు, బాలసుబ్రమణ్యం, పుల్లయ్యలను ఘనంగా సత్కరించి పాదాభివందనం చేశారు. పూర్వ విద్యార్థులైన ఏపీ జీఎస్టీ బోర్డ్ కమిటీ సభ్యుడు అమరా సుబ్బారావు, మాజీ ఎమ్మెల్యే బొల్లినేని రామారావు సందేశాన్ని చరవాణి ద్వారా వినిపించారు. పసుపులేటి బాబురావు, నారాయణల సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది.


## భూ బాధితులకు అండగా ఉంటాం

● 28న విజయవాడలో జరిగే సదస్సుకు తరలిరావాలి

● సీపీఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య

**కావలి, ఆగస్టు 25:** గత ప్రభుత్వంలో పేదల భూములను వైసీపీ నాయకులు బలవంతంగా లాక్కొన్నారని, ఆ బాధితులకు అండగా ఉంటామని సీపీఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య తెలిపారు. కావలి జర్నలిస్ట్ క్లబ్‌లో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ నాయకులు లాక్కొన్న పేదల భూములను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తిరిగి వారికి ఇప్పించేందుకు ఈ నెల 28న విజయవాడలోని దాసరి నాగభూషణం భవనంలో రాష్ట్రస్థాయి సదస్సు జరుగుతోందని, ఆ సదస్సుకు భూ బాదితులు అంతా హాజరు కావాలని పిలుపు నిచ్చారు. కావలిలో రియల్‌ఎస్టేట్ వ్యాపారులు పేదల భూములను తీసుకుని లేఅవుట్లలో కలుపుకుని విక్రయించి వారికి డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారన్నారు. మద్దూరుపాడు వద్ద మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్ రెడ్డి బంధువులు కూడా పేదల స్థలాలు ఆక్రమించి ఇబ్బందులు పెడుతున్నారన్నారు. అలాంటి బాధితులంతా విజయవాడ సదస్సుకు వచ్చి తమ సమస్యలను తెలుపుకుంటే వాటిని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి సీపీఐ తీసుకెళ్లి న్యాయం చేసేందుకు కృషి చేస్తుందన్నారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి బలిజేపల్లి వెంకటేశ్వర్లు, వ్యవసాయకార్మికసంఘం జిల్లా అధ్యక్షుడు దమ్ము దర్గా బాబు, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బోసు, నేతలు చేవూరు కొండయ్య , నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## పోలేరమ్మకు పొంగళ్లు



పొంగళ్లతో ప్రదక్షిణలు చేస్తున్న భక్తులు

**కొండాపురం, ఆగస్టు 24:** మండలంలోని సాయిపేట పంచాయతీ మక్కెనవారిపాలెం, వెల్లటూరివారిపాలెం, ఇస్కపాలెం గ్రామాల ప్రజలు సంయుక్తంగా వెల్లటూరివారిపాలెంలో నిర్మించుకున్న పోలేరమ్మ గుడి వద్ద ఆదివారం పొంగళ్ల కార్యక్రమం నిర్వహించారు. గత నాలుగు ఆదివారాలుగా అమ్మవారికి చద్ది నైవేద్యాన్ని సమర్పించారు. ఐదవ వారం మూడు గ్రామాల మహిళలు అమ్మవారికి చద్దితోపాటు పొంగళ్లుపెట్టి నైవేద్యం సమర్పించారు.

## 'సోలార్ ఘర్'కు బడేవారిపాలెం ఎంపిక

**వలేటివారిపాలెం, ఆగస్టు 25 :** కోటి గృహాలకు సోలార్ విద్యుత్ కనెక్షన్ ఇచ్చేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన సోలార్ ఘర్ స్కీం కింద కందుకూరు నియోజకవర్గంలో మండలంలోని బడేవారిపాలెం గ్రామం ఎంపికైంది. దీంతో ఈ గ్రామంలో నివాసాలకు సోలార్ విద్యుత్ కనెక్షన్ ఇచ్చేందుకు లబ్ధిదారుల ఎంపికకు విద్యుత్ శాఖ అధికారులు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా ఆదివారం వలేటివారిపాలెం విద్యుత్ ఏఈ తాటికొండ మధుబాబు నేరుగా గృహస్తుల వద్దకు వెళ్లి ఈ పథకంపై అవగాహన కల్పిస్తూ ఆన్‌లైన్ దరఖాస్తు చేయించారు. ఈ గ్రామం కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు స్వగ్రామం కావడంతో ముందుగా విద్యుత్ అధికారులు ఆయన నివాసానికి వెళ్లి ఎమ్మెల్యేకి పథకం విధివిధానాలు వివరించి ఆయతోనే ఆన్‌లైన్ దరఖాస్తు రిజిస్ట్రేషన్ చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ తన స్వగ్రామం సోలార్ ఘర్ స్కీం కింద ఎంపిక కావడం ఆనందంగా ఉందన్నారు. గ్రామంలో విద్యుత్ వినియోగదారులు సోలార్ గర్ స్కీం కింద తమ గృహాలను రిజిస్ట్రేషన్ చయించుకొని విద్యుత్ అధికారులకు సహకరించాలని సూచించారు.

## ఎస్ఐ లతీఫున్నీసా బాధ్యతల స్వీకరణ



ఎస్ఐ లతీఫున్నీసా

**జలదంకి, ఆగస్టు 25:** జలదంకి ఎస్ఐ ఆదిలక్ష్మి వీఆర్‌కు బదిలీ కావడంతో ఆమె స్థానంలో నియమితులైన సయ్యద్ లతీఫున్నీసా ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. నెల్లూరు నగరం చిన్నబజారు పీఎస్‌లో ఎస్ఐగా పనిచేస్తూ ఇక్కడికి బదిలీ అయ్యి బాధ్యతలు చేపట్టిన ఎస్ఐకు స్టేషన్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

## తెలుగు యువత నేత దాతృత్వంతో ఎల్ఈడీ లైట్ల ఏర్పాటు

**కావలి రూరల్, ఆగస్టు 25:** కావలి మండలం కొత్తపల్లికి చెందిన తెలుగు యువత నాయకుడు పొన్నగంటి రవీంద్రనాథ్ స్వగ్రామంలో బస్‌షెల్టర్ నుంచి హైస్కూల్ వరకు రూ.25,000 సొంత నిధులను వెచ్చించి ఆదివారం ఎల్ఈడీ లైట్లు వేయించారు.

## అధికారులను నిలదీయండి

**కావలిటౌన్, ఆగస్టు 25:** ప్రజాపక్షం వహించి సమస్యల పరిష్కారం కోసం అధికారులను నిలదీయాలని మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆర్ఎస్ఆర్ కల్యాణమండపంలో నియోజకవర్గ పరిధిలోని వైసీపీకి చెందిన సర్పంచులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎమ్పీటీసీల సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీ అధికారం కోల్పోయిందని అధైర్యపడవద్దని ప్రజల పక్షాన నిలబడి సమస్యల పరిష్కారం కోసం పోరాడాలన్నారు. చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో చెప్పిన అబద్దాలు నమ్మి ప్రజలు మోసపోయారన్నారు.

## అనివేటి మండపం నిర్మాణానికి విరాళం

**కందుకూరు, ఆగస్టు 25:** కందుకూరు గ్రామదేవత అంకమ్మ ఆలయ అనివేటి మండపం నిర్మాణంకు ఒంగోలుకు చెందిన ముక్తినూతలపాటి వెంకటేశ్వరరావు, లావణ్యలక్ష్మి దంపతులు ఆదివారం రూ.69,120 విరాళం అందజేశారు. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అమ్మవారికి మొక్కుకున్నాక నా కుమారుడికి మంచి ఉద్యోగం వచ్చిందని, అందుకే మొదటి నెల జీతం అమ్మవారి మండప నిర్మాణానికి విరాళంగా ఇవ్వాలని నిర్ణయించుకుని వచ్చామని తెలిపారు. కార్యక్రమంలో వారి కుమారులు అరుణ్‌వశిష్ట, అనుదీప్, ఆలయ కమిటీసభ్యులు ఆవుల మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## సైనిక్ స్కూల్‌కు శెట్టిపల్లి అక్షిత ఎంపిక



శెట్టిపల్లి అక్షిత

**కావలిటౌన్, ఆగస్టు 25:** ప్రభుత్వ పాఠశాలలో చదివి పేద కుటుంబానికి చెందిన శెట్టిపల్లి అక్షిత ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సైనిక్ స్కూల్‌కు ఎంపికైంది. ఆదివారం పట్టణ జనతాపేటలోని ప్రజ్ఞా కోచింగ్ సెంటర్‌లో కరస్పాండెంట్ దొడ్డవరపు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అక్షితను పలువురు అభినందించారు. అక్షిత జనతాపేటలోని ఆంధ్రకేసరి మున్సిపల్ పాఠశాలలో 5వ తరగతి చదివి ఒట్టూరు మోడల్ పాఠశాలలో 6వ తరగతిలో సీటు సాధించింది. ఇటీవల జరిగిన ఏఐఎస్ఎ ఎతఈఈ (2024) ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబరచి ఉత్తర్‌ప్రదేశ్‌లోని సంవిద్ బాలికా సైనిక్ స్కూల్‌లో 6వ తరగతిలో సీటు సాధించించింది.

## 6 విద్యుత్ సబ్‌స్టేషన్లకు ప్రతిపాదనలు

**కందుకూరు, ఆగస్టు 25:** కందుకూరు నియోజకవర్గంలో లో ఓల్టేజీ సమస్య నివారణకు 6 విద్యుత్ సబ్‌స్టేషన్ల నిర్మాణానికి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు విద్యుత్‌శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు ప్రతిపాదనలు పంపించగా తొలివిడతగా రెండు సబ్ స్టేషన్లు మంజూరయ్యాయని అధికారులు తెలిపారు. వీటిని కందుకూరు మండలం పలుకూరు, ఉలవపాడు మండలం మన్నేటికోటలలో ఏర్పాటు చేయనున్నారు. అలాగే వలేటివారిపాలెం మండలం మాలకొండలో ఒక విద్యుత్ సబ్ స్టేషన్ త్వరలోనే అనుమతులు వస్తాయని ఏఈ మధుబాబు తెలిపారు. అలాగే విద్యుత్ కొరత నివారణ చర్యలలో భాగంగా రాష్ట్రప్రభుత్వం సోలార్‌పవర్ సోలరైజేషన్ ప్లాంట్స్ ఏర్పాటుకు ప్రాధాన్యతనిస్తున్నద న్నారు. ఒక మెగావాట్ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం కలిగిన సోలార్‌పవర్ ప్లాంట్ ఏర్పాటుకు 4 ఎకరాల భూమి అవసరం అవుతుందని, సబ్‌స్టేషన్లకు దగ్గరలో ఎవరైనా భూమి లీజుకు ఇచ్చేందుకు ముందుకొస్తే ఎకరానికి ఏడాదికి రూ.30వేలు లీజు ఇస్తారని తెలిపారు.